17వ వసంతంలోకి
సూర్య
అనంతపురం | శ్రీ సత్యసాయి
మంగళవారం | 20 ఫిబ్రవరి 2024 | పేజీలు 15

అర్జీల పరిష్కారంలో

# నిర్లక్ష్యం ఉండరాదు

జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ :** అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో సోమవారం నిర్వహించిన జగనన్నకు చెబుదాం, స్పందన గ్రీవెన్స్ కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి అర్జీలను స్వీకరించారు.ప్రజల నుంచి అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో నగర పాలక సంస్థ కమిషనర్ మేఘస్వరూప్, జిల్లా పరిషత్ సీఈవో వైఖోమ్ నిదియా దేవి, డిఆర్ఓ జి.రామకృష్ణారెడ్డి, డిప్యూటీ కలెక్టర్ ఆనంద్, సమగ్ర శిక్ష ఏపిసి వరప్రసాద్, డీఆర్డీఏ పిడి నరసింహా రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ



సందర్భంగా ప్రజల నుంచి 254 అర్జీలను జిల్లా కలెక్టర్ స్వీకరించడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం, స్పందన అర్జీల పరిష్కారంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండరాదని అధికారులను ఆదేశించారు. అర్జీలను సకాలంలో నాణ్యతగా పరిష్కరించాలన్నారు.

మిగతా 2లో

దివ్యాలంకరణలో భోగేశ్వరుడు 04
మార్చి 3వ తేదీ పల్స్ పోలియో కార్యక్రమం 05
గ్రామ, వార్డు వాలంటీర్లకు సేవాపురస్కారాలు 08
రాప్తాడు నుంచి తిరుగు ప్రయాణంలో వినతులు స్వీకరించిన ముఖ్యమంత్రి 08

మా కార్యకర్తల జోలికొస్తే

# ఖబడ్దార్!

టిడిపి ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్

- ధర్మవరంలో వైసీపీకి భారీ షాక్....
- మాజీ మున్సిపల్ చైర్మన్‌తో పాటు 100 కుటుంబాలు టిడిపిలో చేరిక



**ధర్మవరం మేజర్ న్యూస్**

ధర్మవరంలో తెలుగుదేశం పార్టీ ఒక నివురుగప్పిన నిప్పులా ఉందని. అది బద్దలయ్యే రోజు త్వరలోనే ఉందని.. ఆరోజు వైసిపి బూడిదవుతుందని ధర్మవరం నియోజకవర్గ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. ధర్మవరం పట్టణంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. పార్టీలో కీలకంగా ఉన్న కొందరు చేనేత సామాజిక వర్గానికి చెందిన నాయకులు పరిటాల శ్రీరామ్ సమక్షంలో పార్టీలో చేరారు. ధర్మవరం రాఘవేంద్ర స్వామి కల్యాణమండపంలో జరిగిన కార్యక్రమంలో ధర్మవరం మాజీ మున్సిపల్ చైర్మన్ బీరే గోపాలకృష్ణ, బీరే ప్రసాద్, బీరే చంద్రశేఖర్, దాసరి మురళి, దాసరి సంజీవులు దాసరి నారాయణస్వామి దాసరి మారుతి, పల్లెం కృష్ణ, గిర్రాజు బొజీ, మాజీ ఎంపిటిసి బాలాజీ నాయక్, సుబహాన్, సిద్ధిక్ తో పాటు మొత్తం 100 కుటుంబాల వారు తెలుగుదేశం పార్టీలో చేరారు. పరిటాల శ్రీరామ్ వారికి కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలోకి చేరిన నాయకులు మాట్లాడుతూ

మిగతా 3లో

సార్వత్రిక సమరానికి

# 11వేల మంది సిబ్బంది

కలెక్టర్ అరుణ్ బాబు

ఓటరు మోడల్ పోలింగ్ కేంద్రాన్ని కచ్చితంగా సందర్శించాలి : ఎస్పీ మాధవ రెడ్డి



**పుట్టపర్తి మేజర్ న్యూస్:** సార్వత్రిక సమరానికి 11 వేల మంది సిబ్బందిని నియమించడానికి చర్యలు చేపట్టడం జరిగిందని కలెక్టర్ అరుణ్ బాబు పేర్కొన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయ సమీపంలో స్వీప్ ఆధ్వర్యంలో మోడల్ పోలింగ్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ అరుణ బాబుతో కలిసి ఎస్పీ మాధవరెడ్డి ప్రారంభించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికలు సమీపిస్తుండడంతో చాలామంది మా ఓట్లు పోయాయని,మేము కొత్తగా ఓటు అప్లై చేసుకున్నాము వస్తాయా రావా అని, ఎవరికి ఓటు వేసిన ఈవీఎం లోపాలతో వేరొకరికి ఓటు పడుతుందని అన్న అపోహ వద్దు అని కలెక్టర్ అరుణ్ బాబు తెలిపారు. ప్రతి ఒక్క ఓటరు కలెక్టర్ కార్యాలయం సమీపంలోని మోడల్ పోలింగ్ కేంద్రాన్ని ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు ప్రజల సందర్శనార్థం ఉంటుందన్నారు. ప్రజలు వారికి వీలు అయిన సమయంలో వస్తే వారికి ఈవీఎంల మీద ఉన్న అపోహలు తొలగిపోతాయన్నారు. ఇక్కడ వాడుతున్న ఈవీఎంలు కేవలం ప్రజల అవగాహన నిమిత్తం మాత్రమే ఉంచామన్నారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పూర్తి అవగాహనతో పోలింగ్ లో పెద్ద ఎత్తున పాల్గొనాలని తెలియజేశారు. సత్య సాయి జిల్లాలోని ఆరు నియోజక వర్గాలలో, రాప్తాడు లోని మూడు మండలాలలో ఎన్నికల నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో 1561 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, సుమారు 11 వేల మంది సిబ్బంది అవసరమని గుర్తించడం

మిగతా 03

జిల్లా పోలీసు కార్యాలయం

# స్పందనకు 119 పిటీషన్లు

జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ సోమవారం నిర్వహించిన " స్పందన " కార్యక్రమానికి మరియు గ్రామ సచివాలయాల



ద్వారా( జూమ్ ద్వారా) కలిపి మొత్తం 119 పిటీషన్లు స్వీకరించారు. స్పందన కార్యక్రమానికి విచ్చేసిన ప్రతీ పిటీషనర్ తో జిల్లా ఎస్పీ మాట్లాడారు. జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత పోలీసు అధికారులతో మాట్లాడి స్పందన పిటీషన్లకు పరిష్కారం చూపాలని ఎస్పీ గారు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో దిశ డీఎస్పీ ఎం.ఆంథోనప్ప, ఎస్పీ సి.ఐ ఇందిర, తదితరులు పాల్గొన్నారు.

తెలుగుదేశం అధికారంలోకి

# వస్తేనే సమస్యలన్నీ పరిష్కారం

జేసీ అస్మిత్ రెడ్డి



**యాడికి, మేజర్ న్యూస్ :** యాడికి మండల పరిధిలోని నిట్టూరు గ్రామంలో బాబు షూరిటీ కార్యక్రమంలో సోమవారం తాడిపత్రి టిడిపి ఇన్చార్జ్ అస్మిత్ రెడ్డి నిర్వహించారు. గ్రామంలోని త్రాగునీరు ధోబి ఘాటు వంటి సమస్యలను అస్మిత రెడ్డి దృష్టికి గ్రామస్తులు తీసుకొచ్చారు. అస్మిత్ రెడ్డి మాట్లాడుతూ మీ గ్రామం లో ఏ సమస్య ఉన్న అధికారంలోకి రాగా నే తీరు స్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో మండల కన్వీనర్ రుద్రమ నాయుడు, రాజారెడ్డి, ఈశ్వరమ్మ, ఆదినారాయణ, శోభన్, శివన్న, రఘు, రాజా, శ్రీనివాసులు, వడ్డెర్ల సంఘం రాష్ట్ర నాయకుడు బొట్టు శేఖరు, జిల్లా అధ్యక్షుడు మధురాజు, ఫైబర్ టెక్నీషియన్ అలవకుండా చందుతో పాటు పాల్గొన్నారు.

## పార్టీ కార్యకర్తలకు నివాళులర్పించిన... ఆలూరు సాంబశివారెడ్డి.



గార్లదిన్నె మేజర్ న్యూస్ : మండల పరిధిలోని మర్తాడు గ్రామానికి చెందిన వైఎస్సార్సీపీ కార్యకర్త పి. వెంకటరెడ్డి(84) అనారోగ్యంతో అనంతపురంలోని ప్రైవేట్ ఆస్పత్రిలో మృతి చెందారు. మండల పరిధిలోని కేశవాపురం గ్రామంలో వైఎస్ఆర్సీపీ కార్యకర్త కె. ప్రతాప్ రెడ్డి (67) అనారోగ్యంతో మృతి చెందారు.ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి వీరి స్వగృహాలను సందర్శించి మృతులకు నివాళులర్పించారు. వారి కుటుంబాలకి భరోసా కల్పించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కణంపల్లి నరేంద్ర రెడ్డి ఎంపీపీ వెంకట్ నారాయణ , వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ట్యాలీ కోర్సులో ఉచిత శిక్షణ, ఉద్యోగ అవకాశాలు

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉన్నతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో బెంగళూరులో ఉచితంగా ట్యాలీ లో శిక్షణ ఉద్యోగ అవకాశాలను కలిపిస్తున్నట్లు ఉన్నతి ఫౌండేషన్ అడ్మిషన్స్ కోఆర్డినేటర్ హరిప్రసాద్ తెలిపారు. ట్యాలీ కోర్సులో నిరుద్యోగ యువతకు నైపుణ్య శిక్షణ తో పాటు 100% ఉద్యోగ అవకాశాలను కల్పించడం జరుగుతుందన్నారు. పదవ తరగతి పాస్, ఇంటర్మీడియట్, డిప్లొమా, డిగ్రీ పాస్/ఫెయిల్ అయినవారు అర్హులన్నారు. అభ్యర్థులు 18 నుంచి 26 సంవత్సరాల లోపు ఉండాలన్నారు. వారికి 35 రోజులపాటు బెంగళూరులో భోజన, వసతితో కూడిన శిక్షణ అందించడం జరుగుతుందన్నారు. శిక్షణలో భాగంగా ట్యాలి జిఎస్టి, కంప్యూటర్ స్కిల్స్, స్పోకెన్ ఇంగ్లీష్, కమ్యూనికేషన్ స్కిల్స్, లైఫ్ స్కిల్స్, ఇంటర్వ్యూ స్కిల్స్, వర్క్ ప్లేస్ ఎథిక్స్ లలో అత్యుత్తమ శిక్షణను అందించడం జరుగుతుందన్నారు. శిక్షణ తరువాత వారికి వివిధ సంస్థలలో 15 వేల పైబడి జీతంతో ఉద్యోగ అవకాశాలను కల్పించడం జరుగుతుందని తెలిపారు. మరిన్ని వివరాలకు హరిప్రసాద్ నైన్ 90004 87423 నంబర్కు సంప్రదించాలన్నారు. జిల్లాలోని నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## బెలుగుప్పలో ఉత్తమ వాలంటీర్లకు అవార్డులు

### -మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** స్థానిక బెలుగుప్ప గ్రామంలో మంగళవారం మధ్యాహ్నం ఉత్తమ వాలంటీర్లకు వందనం కార్యక్రమం నిర్వహిస్తామని మండల ఎంపీపీ పెద్దన్న, జెడ్పిటిసి మమత త్రిలోక్ రెడ్డి, మండల కన్వీనర్ మచ్చన్న, అగ్రిబోర్డు చైర్మన్ శ్రీనివాసులు, సింగల్ విండో అధ్యక్షులు శివలింగప్ప, రాష్ట్ర వాల్మీకి డైరెక్టర్ రామాంజనేయులు, మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ నాగిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉరవకొండ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర రెడ్డి పాల్గొంటారన్నారు. అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు నేరుగా అందించడంలో వాలంటరీ వ్యవస్థ కీలకంగా వ్యవహరిస్తుందని వారు అందిస్తున్న సేవలకు గుర్తింపు గాను ఉత్తమ వాలంటీర్లకు సేవ వజ్రా, సేవారత్న, సేవ మిత్ర అవార్డులను ఇచ్చి వాళ్ళందరికీ పురస్కారాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. కావున మండల ఎంపీటీసీలు, సర్పంచులు, సచివాలయ కన్వీనర్లు గృహ సారథులు, వార్డ్ మెంబర్లు మండల వ్యాప్తంగా ఉన్న వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయాలని నాయకులు తెలిపారు.

### ఆంధ్రజ్యోతి ఫోటో గ్రాఫర్ కృష్ణ పై

## దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

### బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.

### బండారు కుళ్ళాయప్ప ఎస్సీ ఎస్టి పరిరక్షణ సమితి



**గార్లదిన్నె మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ నందు విలేకరి పై దాడిని ఖండిస్తూ దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని ప్లే కార్డ్స్ పట్టుకొని నినాదాలు చేయడం జరిగింది, విలేకర్ల సమావేశంలో బండారు కుళ్ళాయప్ప మాట్లాడుతూ రాప్తాడు వద్ద నిర్వహించిన సిద్ధం భహిరంగ సభలో కవరేజ్ కి వెళ్లిన ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ కృష్ణపై వైకాపా మూకలు దాడి చేయడం అత్యంత దుర్మార్గపు చర్య అని పేర్కొన్నారు. దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నాము విది నిర్వహణలో ఉన్న పోటో గ్రాఫర్ పై దాడి చేయడం అత్యంత బాధాకరం.ప్రజాస్వామ్య వాదులు ఇలాంటి వాటిని తీవ్రంగా ఖండించాలి, జర్నలిస్టుగా తమ వృత్తి లో భాగంగా రాజకీయ సభలలో పాల్గొంటూ ఉంటారు, దానిని రాజకీయ కోణంలో చూడడం సరికాదు,భవిష్యత్ లో ఇలాంటివి పునరావృతం కాకుండా ప్రభుత్వాలు తక్షణం చర్యలు తీసుకోవాలి. పోలీసులు కేసు నమోదు చేసి నిష్పక్షపాతంగా విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్నీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బండారు కుళ్ళాయప్ప రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్సీ ఎస్టీ పరిరక్షణ సమితి, ముకుందాపురం నాగరాజు డప్పు కళాకారుల సంఘం వ్యవస్థాపకులు, కణంపల్లి రాజా బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర సభ్యులు, జమ్మలదిన్నె కొట్టాల ఈశ్వరయ్య ఎస్సీ ఎస్టీ పరిరక్షణ సభ్యులు, కణంపల్లి చంద్ర, యుగంధర్, రవి పాల్గొన్నారు.

## రేపు ఉద్యోగుల ధర్నాను జయప్రదం చేయండి



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** రాష్ట్ర జేఏసీ ఆధ్వర్యంలో ఈనెల 20వ తేదీన జిల్లా కలెక్టరేట్ ఎదుట నిర్వహించనున్న ఉద్యోగుల ఉపాధ్యాయుల కార్మికుల పెన్షనర్ల ధర్నాను జయప్రదం చేయాలని ఏపీ జేఏసీ జిల్లా చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి, కన్వీనర్ చంద్రమోహన్ లు పిలుపునిచ్చారు. సోమవారం జిల్లాలోని పాఠశాలలు కార్యాలయాలలో వారు ధర్నాకు సంబంధించి ఉద్యోగులకు అవగాహన కల్పించారు. రాష్ట్ర జెఏసి పిలుపు మేరకు ఈరోజు అనంతపురము జిల్లా జెఏసి ఆధ్వర్యంలో రేపు అనగా 20.2.24 వ తేదీ ఉదయం 10 గంటలనుండి సాయంత్రం 5 గంటలవరకు జరగబోయే ధర్నా కార్యక్రమానికి అనంతపురము నగరంలోని వివిధ స్కూళ్ళు, వివిధ కార్యాలయాలలో పనిచేస్తున్న ఉద్యోగులను, ఉపాధ్యాయులను రేపటి రోజున జరగబోయే ధర్నా కార్యక్రమం విజయవంత చేయటానికి పెద్దఎత్తున సమాయత్తం చేయడం జరిగినది. మరి ముక్యంగా పెద్దఎత్తున మహిళా ఉద్యోగులను కూడా సమాయత్తం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో జెఏసి జిల్లా కన్వీనర్ డి.చంద్రమోహన్, ఏపీటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.నరసింహులు , ఎపిటిఎఫ్ (1938) జిల్లా అధ్యక్షులు రవీంద్ర ,యూటిఎఫ్ జిల్లా కార్యదర్శి లింగమయ్య , జిల్లా ఎన్జీవో వుమన్ వింగ్ చైర్మన్ జమీలా బేగం, జిల్లా ఎన్జీవో ఆర్గనైజింగ్ కార్యదర్శి ప్రవీణ్ కుమార్,జిల్లా ఎన్జీవో జాయింట్ సెక్రటరీ శోభారాణి ,సిటీ ఎన్జీవో అధ్యక్షులు మనోహర్ రెడ్డి, కమర్షియల్ టాక్స్ ఎన్జీవో అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు శాంతముని గార్లు పాల్గొన్నారు.

## ఏఎన్ఎంల సమస్యలు పరిష్కరించాలి



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** ఏఎన్ఎంల సమస్యలను పరిష్కరించాలని సోమవారం సాయంత్రం ఏఐటీయూసీ నాయకులు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని వారి కార్యాలయంలో కలిశారు. ఏ ఐ టీయూసీ అనుబంధ గ్రామ,వార్డు సచివాలయ హెల్త్ సెక్రెటరీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏఎన్ఎం లు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర వ్యప్త పిలుపులో భాగంగా ఈ రోజు అనంతపురము డి ఎం హెచ్ ఓ కార్యాలయం ముందు నిరసన తెలిపి ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు రాజేష్ గౌడ్,ఉప ప్రధాన కార్యదర్శి మల్లికార్జున,నగర ప్రధాన కార్యదర్శి కృష్ణుడు,యూనియన్ కార్యదర్శి రజిని డి ఎం హెచ్ ఓ వినతిపత్రం ఇవ్వడం జరిగింది,ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా సస్పెండ్ చేసిన 14 ముంది ఏఎన్ఎం లను వెంటనే విధుల్లోకి తీసుకోవాలన్నారు, ఏఎన్ఎం లకు మునుపు ఇస్తున్న ,వ్యాక్సిన్ కిట్,యూనిఫాం అలవెన్సులు పునరుద్ధరించి ఏఎన్ఎం లకు వెంటనే అలవెన్సులు ఇవ్వాలన్నారు, ఏఎన్ఎం ల సీనియారిటీ లిస్టు ప్రకటించి గ్రేడ్ 2 గా ప్రమోషన్ ఇవ్వాలన్నారు.

## అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం ఉండరాదు

మొదటి పేజీ తరువాయి

పెండింగ్ ఉంచకుండా, రీఓపెన్ కాకుండా అర్జీదారున్ని సంప్రదించి వారు సంతృప్తి చెందేలా అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపించాలన్నారు. గడువులోపు అర్జీలను నిత్యం మానిటర్ చేస్తూ పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఆయా శాఖల జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి సారించి అర్జీలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సిపిఓ అశోక్ కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ జెడి ఉమామహేశ్వరమ్మ, డ్వామా పిడి వేణుగోపాల్ రెడ్డి, ఎల్డిఎం సత్యరాజ్, డీపీఓ ప్రభాకర్ రావు, డిసిహెచ్ఎస్ డా. పాల్ రవికుమార్, జిల్లా ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ డా.కిరణ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వరరావు, సోషల్ వెల్ఫేర్ జెడి మధుసూదన్ రావు, వికలాంగుల సంక్షేమ శాఖ ఏడి రసూల్, హార్టికల్చర్ డిడి రఘునాథ రెడ్డి, ఏపీఎంఐపి పిడి ఫిరోజ్ ఖాన్, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ సురేంద్ర, డిఎస్ఓ శోభారాణి, వెప్మా పీడీ విజయలక్ష్మి, బీసీ వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి, ఆర్డబ్ల్యుఎస్ ఎస్ఈ ఇహషాన్ బాషా, సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏడి రూప్లనాయక్, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, హెచ్ఎల్సి ఎస్ఈ రాజశేఖర్, కలెక్టరేట్ సూపరింటెండెంట్ లు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు

### -భారీ ర్యాలీ నిర్వహించిన ఉత్సవ కమిటీ సభ్యులు





**తాడిపత్రి మేజర్ న్యూస్:** ఛత్రపతి శివాజీ మహరాజ్ జయంతిని పురస్కరించుకోని తాడిపత్రి పట్టణంలో చత్రపతి శివాజీ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం హిందూ ఏక్తా బైక్ర్యాలీ, శోభాయాత్ర నంద్యాల రోడ్డు శ్రీ రాముని గుడి వద్ద నుంచి ర్యాలీని ప్రారంభించి అంబేద్కర్ సర్కిల్, వాల్మీకి సర్కిల్ , పట్టణ పోలీస్ స్టేషన్ సర్కిల్, మీదుగా శ్రీ అభయాంజనేయ విగ్రహం వరకు ర్యాలీ వరకు విజయవంతంగా జరిగింది .ఈ సందర్భగా కమిటీ సభ్యులు మట్లాడుతూ.. ముస్లిం రాజ పరిపాలనలో హిందువుల పట్ల నిరంకుశంగా మత మార్పిడి కొనసాగుతున్న సందర్భంగా హిందూ సామ్రాజ్య విస్తరణపై ఛత్రపతి శివాజీ చూపిన చోరువతో నేటి దేశం హిందూ దేశంగా కొనసాగుతుందన్నారు. తన తల్లి జీజీయ బాయి స్ఫూర్తితో హిందువుల ఐక్యత, విస్తరణ కోసం బీకరమైన యుద్ధాలు చేసి ముస్లింల రాజుల నుంచి హిందు వులను కాపాడిన ఘనత శివాజీదే అన్నారు. ప్రస్తుతం దేశంలో ఉగ్రవాదం పెరిగిపోవడానికి దేశంలోని రాజకీయ పార్టీలలో ఐక్యత లేకపోవడమేనన్నారు. హిందూ వులు శాంతి కాముకులని, శాంతి, సహనంతో ఉండటంతోనే పరా యి దేశస్థులు పెట్రేగిపోతున్నారని అన్నారు. పాకిస్థాన్ లాంటి దేశాలను ఉపేక్షిస్తే మన దేశానికే ప్రమాదమన్నారు. భారతదేశాన్ని ప్రపంచంలోనే అగ్రగామిగా ఉంచలనే లక్ష్యంతో ప్రభుత్వం చేస్తున్న కృషికి దేశ పౌరు లందరూ మద్దతు ఇవ్వాలని అన్నారు. ప్రతి పౌరుడు ముం దుగా దేశ భద్రతకు పాటు పడుతూ దేశ హితం కోసం ముందు కెళ్లాలన్నారు. యువత చెడు మార్గంలో కాకుండా హిందూ సమాజం ఉద్దరణ కోసం పాటుపడుతూ,సంస్కృతి సాంప్రదాయాలను గౌరవించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పోతుల గంగాధర్ యాదవ్,హనుమంత్ రెడ్డి, సింగరి లక్ష్మీనారాయణ, రాధాకృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

## బూదగవి సూర్యనారాయణ స్వామి హుండీల లెక్కింపు వాయిదా

### 22న హుండీల లెక్కింపు

**ఉరవకొండ మేజర్ న్యూస్:** మండలంలోని బూదగవి సూర్యనారాయణ స్వామి హుండీల లెక్కింపు వాయిదా వేస్తున్నట్లు సమూహ దేవాలయ కార్యనిర్వాహణాధికారి అంగదాల కృష్ణయ్య తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. 2024 ఫిబ్రవరి 22న ( సోమవారం ) ఆలయ హుండీలను లెక్కించనున్నట్లు దేవదాయ శాఖ ప్రకటించినట్లు గుర్తు చేశారు. దేవదాయ శాఖ కమిషనర్ ఆధ్వర్యంలో నంద్యాలలో జరిగే సమావేశానికి దేవదాయ శాఖ అధికారులు హాజరు కావాల్సి ఉందని చెప్పారు. దీంతో సూర్యనారాయణ స్వామి వారికి భక్తాదులు సమర్పించిన కానుకలను లెక్కింపు చర్యలను వాయిదా వేస్తున్నట్లు తెలిపారు. తిరిగి హుండీల లెక్కింపులు 2024 ఫిబ్రవరి 22 ( బుధవారం ) న చేపట్టనున్నట్లు గుర్తు చేశారు. హుండీల లెక్కింపుకు భక్తాదులు, గ్రామస్తులు పాల్గొనాలని సమూహ దేవాలయాల కార్య నిర్వహణ అధికారి అంగదాల కృష్ణయ్య పిలుపునిచ్చారు.

## నేడే దుద్దేకుంట గ్రామంలో 'బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ' కార్యక్రమం

### పాల్గొనున్న టిడిపి ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని దుద్దేకుంట గ్రామంలో మంగళవారం మధ్యాహ్నం బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించబడునని మండల కన్వీనర్ ప్రసాద్ జిల్లా నాయకులు మల్లికార్జున పెద్ద తిప్పయ్య తెలిపారు. నాయకులు మాట్లాడుతూ టిడిపి ఎమ్మెల్యే పిఏసి చైర్మన్ పయ్యావుల కేశవ్ ప్రతి ఇంటింటికి వెళ్లి భవిష్యత్ గ్యారెంటీ పథకాల గురించి తెలుపుట కార్యక్రమంలో పాల్గొంటారనీ కావున మండల తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయాలని మండల టిడిపి నాయకులు తెలిపారు.

## సార్వత్రిక సమరానికి 11 వేల మంది సిబ్బంది

మొదటి పేజీ తరువాయి

జరిగిందన్నారు. ఆయా నియోజకవర్గంలో ప్రధాన కేంద్రాలలో రిసెప్షన్ సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గోరంట్లలోని మూడు నియోజకవర్గాలకు సంబంధించిన కౌంటింగ్ కేంద్రాలను మాంటిస్సోరి హై స్కూల్ నందు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ ఉన్నత పాఠశాల నందు పుట్టపర్తి, ధర్మవరం, కదిరి నియోజకవర్గాలకు సంబంధించిన కౌంటింగ్ నిర్వహించడం జరుగుతుందని, అలాగే లేపాక్షి లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల నందు కౌంటింగ్ కేంద్రానికి స్థలాన్ని పరిశీలించడం జరిగిందని, అక్కడ పెనుగొండ, హిందూపురం, మడకశిర నియోజకవర్గాలకు సంబంధించిన కౌంటింగ్ నిర్వహణకు చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ధర్మవరం మార్కెట్ యార్డ్ నందు ఈవీఎంలు భద్రపరచడం జరిగిందని, ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలుకు సిబ్బంది నియమించడానికి కార్యాచరణ ప్రణాళికలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఒక్కొక్క పోలింగ్ కేంద్రంలో పిఓ, ఏపీవో, ముగ్గురు ఓపివోలు ఉంటారన్నారు., ఇప్పటికే ఆర్వోలు, ఏఆర్ఓ లు, నోడల్ అధికారులు, మాస్టర్ ట్రైనర్లను సిద్ధం చేయడం జరిగిందని తెలిపారు. విధులకు కేంద్ర ప్రభుత్వం ఉద్యోగాలను నియమించడానికి చర్యలు చేపడుతున్నామని తెలిపారు. బ్యాంకులు, బీమా, తపాలా, వంటి ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగుల వివరాలను సేకరించుచున్నామన్నారు. 20 శాతం పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ విధానం అమలు చేయుచున్నామన్నారు. ప్రతి క్లైములు క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించడానికి చర్యలు చేపడుతున్నామన్నారు.ఎస్పీ మాధవ రెడ్డి మాట్లాడుతూ నూతన ఓటర్లందరూ పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి, రాబోయే ఎన్నికలలో మీ ఓటు ఎలా వేసుకోవాలి తెలుసుకోవచ్చని తెలిపారు.ప్రతి ఒక్కరు ఓటును సద్వినియోగం చేసుకోవాలని ఓటర్లకు పిలుపునిచ్చారు. బ్యాలెట్ యూనిట్ ఎలా ఉంటుంది, క్యాబిన్ ఎలా ఉంటుంది, సీక్రెట్ గా ఓటు ఎలా వేయాలి ఈ మోడల్ పోలింగ్ కేంద్రం ద్వారా తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ కొండయ్య, ఆర్డీవో భాగ్యరేఖ, స్వీప్ అధికారి శివరంగ ప్రసాద్ పాల్గొన్నారు.

# మా కార్యకర్తల జోలికొస్తే ఖబడ్దార్

మొదటి పేజీ తరువాయి

ధర్మవరంలో వైసీపీ అరాచకాలకు హద్దే లేకుండా పోయిందని.. చేనేత సామాజిక వర్గానికి రక్షణ లేకుండా పోయిందన్నారు. తెలుగుదేశం పార్టీతోనే ఇక్కడ అభివృద్ధి సాధ్యమని అలాగే చేనేతలకు రక్షణ ఉంటుందని అభిప్రాయపడ్డారు.. అందుకే తాము పార్టీలో చేరినట్లు వివరించారు. పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత చేనేతల్ని రాజకీయంగా ఇబ్బందులు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ధర్మవరంలో సామాజిక న్యాయం అంటే ఎమ్మెల్యే కేతిరెడ్డి చుట్టూ ఉన్నవారికి న్యాయం చేయడమేనన్నారు. అందుకే వంట చేసుకునే వారికి, కుందేళ్లు వేటాడే వారికి, రేషన్ బియ్యాన్ని పక్కదారి పట్టించే వారికి, ఇతర ప్రాంతాల్లో ఉన్నవారికి పదవులు ఇచ్చారని విమర్శించారు. తెలుగుదేశం పార్టీ సత్తా ఏంటో ఇప్పటికే ధర్మవరం నియోజకవర్గ వ్యాప్తంగా కార్యకర్తలు చాటి చెబుతున్నారని శ్రీరామ్ అన్నారు. వైసీపీనీ ఎదిరించి మాట్లాడితే జెసిబి లు పెట్టి కూల్చివేస్తామంటూ బెదిరింపులకు గురిచేస్తున్నారని.. మీరు జెసిబి లు పెడితే మేము బుల్డోజర్లతో వస్తామని వార్నింగ్ ఇచ్చారు. ప్రస్తుతం వచ్చిన సీనియర్ నాయకుల సహకారంతో చేనేత వర్గానికి ఏం చేయాలన్న దానిపై ఒక ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్తామన్నారు. హ్యాండ్ లూమ్ పరిశ్రమలు కాపాడటమే ముందున్న ప్రధాన లక్ష్యమని.. ఇప్పటికే నారా లోకేష్ కూడా దీనిపై సానుకూలంగా ఉన్నారని చెప్పారు. ఆత్మహత్యలు లేని ధర్మవరాన్ని చూపిస్తామన్నారు. మరో రెండు రోజుల్లో జరగబోయే జిల్లా స్థాయి సమావేశానికి టిడిపి శ్రేణులంతా సమాయత్తం కావాలని శ్రీరామ్ పిలుపునిచ్చారు. సీఎం జగన్ రాప్తాడు సిద్ధం సభకు రాయలసీమను మొత్తం స్తంభింపజేశారని పరిటాల శ్రీరామ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సాధారణ జనాన్ని తరలించేందుకు ఆర్టీసీ బస్సులు ఉపయోగించడం వల్ల వేలాది మంది ప్రజలు ఇబ్బందులు పడ్డారన్నారు. ఎక్కడ చూసినా ఆర్టీసీ బస్సులు దొరక్క ప్రయాణికులు నరకయాతన చూశారని శ్రీరామ్ అన్నారు. సిద్ధం సభలో మద్యం ఏరులై పారిందని విమర్శించారు. మరోవైపు ఇదే సభలో ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ కృష్ణ పై దాడి చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కమతం కాటమయ్య, మాజీ ఎంపీపీ మద్దిలేటి, పని కుమార్, పురుషోత్తం గౌడ్, గొట్లూరు శ్రీనివాసులు,భీమనేనిప్రసాద్ నాయుడు, పరిచే సుధాకర్, కొత్తపేటఆది రాఘవరెడ్డి, కత్తుల సునీత, కత్తుల బాబ్జి, పోతుకుంట రవి, పోతుకుంట లక్ష్మన్న, తదితరులు పాల్గొన్నారు.

## విలేకరిపై దాడిని వ్యతిరేకిస్తూ నిరసన
## దాడికి పాల్పడిన వారిని శిక్షించాలి



గుత్తి, మేజర్ న్యూస్ : ఆంధ్రజ్యోతి పోటో గ్రాఫర్ పై జరిగిన దాడిని ఖండిస్తూ గుత్తి పాత్రికేయులు సోమవారం నిరశన తెలుపుతు తహశీల్దార్ భారతికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పాత్రికేయులు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మెహన్ రెడ్డి చేపట్టిన "సిద్ధం" బహిరంగ సభలు ప్రతిపక్షాల కోసమా, పాత్రికేయులపై దాడులు చేయాడానికా, ప్రజలకు, ప్రభుత్వానికి వారధులుగా నిత్యం ప్రజల సమస్యలను పత్రికల ద్వారా వేలుగులోకి తెస్తున్న విలేకర్ల పై వైకాపా కార్యకర్తలు దాడులు చేయడం సిగ్గచేటు అని మండిపడ్డారు. రాప్తాడు లో జరిగిన సిద్దం బహిరంగ సభకు కవరేజ్ కోసం వేళ్ళిన ఆంధ్రజ్యోతి పోటోగ్రాఫర్ శ్రీ కృష్ణ పై వైకాపా గుండాలు అతి కీరతకంగా దాడి చేసి గాయపరచడం చాలా అమానుషం. గాయపడిన విలేకరిని ప్రధమ చికిత్స కోసం అసుపత్రికి తీసుకేళ్లాకుండా పోలీసు స్టేషన్ కు తీసుకెళ్లడం మరి దారుణం. ప్రజా సామ్యంలో పాత్రీకేయులకే రక్షణ ఇవ్వలేని ప్రభుత్వం ప్రజలకు ఏవిధంగా కాపాడుతుందని వారు విమర్శించారు. వైకాపా అరాచకం రోజు రోజు కు మితిమీరి పోతుందన్నారు. విలేకరి పై దాడి చేసిన వారిపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోని వారిని శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు తన్నీరు శ్రీనివాసులు, అబ్దుల్ సుభాన్, సురేంద్ర, అయూబ్ బాషా, యల్లప్ప, రామకృష్ణ, సులేమాన్, సుధీంద్రనాధ్, శేఖర్ గౌడ్, రంగాస్వామి(రంగా), ప్రసాద్ రెడ్డి, నాగరాజు, పెద్దయ్య, శివ, వసంత్ కుమార్, ఓబులేసు, బాషాతో పాటు తదితర పాత్రికేయులు పాల్గొన్నారు.

**అరాక ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయి - టిడిపి రాష్ట్ర కార్యదర్శి**

వైకాపా ప్రభుత్వం లో ఆరాచకలు రోజు రోజుకు మితిమీరిన పోతున్నాయని టిడిపి రాష్ట్ర కార్యదర్శి వెంకటశివుడు యాధవ్ మండిపడ్డారు. ఆంధ్రజ్యోతి పోటో గ్రాఫర్ పై వైకాపా నాయకులు చేసిన దాడులు ఖండిస్తూ సోమవారం గాంధీ సర్కిల్ వద్ద నిరశనలు చేశారు. రప్తాడులో జరిగే సిద్దం సభ కవరేజ్ కి వేళ్లిన ఆంధ్రజ్యోతి పోటో గ్రాఫర్ పై వైకాపా నేతలు దాడి చేసి గాయపరచడం దుర్మార్గపు పాలన అని విమర్శించారు. దాడి చేసిన వారిని వెంటనే శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రమేశ్, టిడిపి నాయకులు సుధాకర్ నాయుడు, పవన్, రాము తో పాటు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### డిగ్రీ ఫెయిలైన విద్యార్థులకు
## వెంటనే పరీక్షలు నిర్వహించాలి
### ఎస్కేయూ వీసికి ఎమ్మార్పీఎస్ నాయకుల వినతి



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** ఎస్కేయూ అనుబంధ డిగ్రీ కళాశాలలో వేలాదిమంది డిగ్రీ ఫెయిల్ అయిన విద్యార్థులు ఉన్నారని, వారికి సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించక పోవడంతో కోర్సులు పూర్తి చేయకుండా ఉన్నత చదువులకు దూరం అవుతున్నారని, వెంటనే సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించాలని ఎస్కేయూ వీసి హుస్సేన్ రెడ్డికి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కోకన్వీనర్ సి తిరుపాల్ ఆధ్వర్యంలో సోమవారం వినతి పత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ జిల్లాలో దాదాపుగా 3600 మంది విద్యార్థిని, విద్యార్థులు ఉన్నారనీ, వారు డిగ్రీ పూర్తి చేయక అనేక ఉద్యోగ అవకాశాలు కోల్పోతున్నారన్నారు. వెంటనే పరీక్షల నిర్వహణకు నోటిఫికేషన్ ఇవ్వాలని కోరారు. వీ సీ స్పందిస్తూ విద్యార్థుల కోసం న్యాయం చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ అనంతపురం జిల్లా కో కన్వీనర్ సాకే గురుమూర్తి, శెట్టూరు మండల అధ్యక్షుడు వెట్టి తిప్పేస్వామి , కళ్యాణ్ దుర్గం తాలూకా కోకన్వీనర్ ఎం రామమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలి
### కళ్యాణదుర్గం ప్రజాసంఘాల నాయకుల డిమాండ్



**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** ప్రజాస్వామ్యంలో ప్రజా శ్రేయస్సు కోసం నిరంతర పోరాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు సారదులుగా ఉండే జర్నలిస్టులపై నిత్యం ఏదో ఒకచోట ఏదో ఒక రూపంలో జర్నలిస్టుపై దాడులు జరుగుతున్నాయని ఇటువంటి ఆకృత్యాలకు పాల్పడుతున్న నిందితులను కఠినంగా శిక్షించాలని ప్రజాసంఘాల నాయకులు ప్రభుత్వంపై మండిపడ్డారు. జగన్ సిద్ధం సభలో ఆంధ్రజ్యోతి జర్నలిస్ట్ ఫోటోగ్రాఫర్ శ్రీకృష్ణపై దాడి చేయడం పట్ల కళ్యాణదుర్గంలోని దళిత సంఘాల నాయకులు సోమవారం విలేకరుల సమావేశంలో దాడిని ఖండించారు. జగన్ సిద్ధం నిండు సభ ప్రాంగణంలోనే ఆంధ్రజ్యోతి జర్నలిస్ట్ శ్రీకృష్ణను విచక్షణారహితంగా వైఎస్ఆర్సిపి గుండాలు దాడి చేసి తీవ్రంగా గాయపరచడం అత్యంత అరాచకం అన్నారు జగన్ సభ సమక్షంలోనే జర్నలిస్టుపై ఈ దారుణం జరగడంపై సమాజం సిగ్గుతో తలదించుకుంటుందని దళిత సంఘాల నాయకులు తీవ్రంగా మండిపడ్డారు జర్నలిస్టులపై దాడికి పాల్పడిన నిందితులను వెంటనే అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. జర్నలిస్టులపై ఎటువంటి దాడులు పునరావృతం కాకుండా గట్టి చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దళిత గిరిజన ప్రజాసంఘాల నాయకులు తిప్పేస్వామి నాయక్, ధనుంజయ నాయక్ ఆర్కే రాజు, అలెక్స్ తిప్పేస్వామి నాయక్, ధనుంజయ నాయక్, విలియమ్స్ సాకే గురుమూర్తి, న్యాయవాది అలెగ్జాండర్ ఎమ్మార్పీఎస్ నాయకులు కుల్లాయప్ప, ఎఆర్ఎఫ్ ఎర్ర స్వామి తదితర దళిత గిరిజన నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి



**అనంతపురం, మేజర్ న్యూస్ :** గుంతకల్లు నియోజకవర్గం పామిడి పట్టణంలో ఉన్నటువంటి శ్రీ పామిడి భవసార క్షత్రియ సమాజ్ సోదరుల ఆధ్వర్యంలో శివాజీ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి రంగరాజుల కులదైవమైనటువంటి చత్రపతి శివాజీ జెండాలు కట్టుకొని బైక్ ర్యాలీ నిర్వహించి చత్రపతి శివాజీ విగ్రహానికి పూలమాలవేసి శివాజీ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో రఘునాథ్, శ్రీనివాసరావు, జోజోడే కుమార్, టిటి నాగభూషణ, టి టి రమణ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### కన్వీనర్ చిక్కన్నను పరామర్శించిన వైసిపి సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి



**కనేకల్, మేజర్ న్యూస్ :** కణేకల్ మండలం కణేకల్ క్రాస్ ఆర్.డి.టి హాస్పిటల్ లో అనారోగ్యం తో చికిత్స పొందుతున్న కణేకల్ వై.యస్.ఆర్ సీపీ మండల కన్వీనర్ ఆలూరు చిక్కన్నను వైఎస్సార్‌సీపీ రాయదుర్గం నియోజకవర్గం సమన్వయకర్త మెట్టు గోవింద రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా డాక్టర్‌తో ఆలూరు చిక్కన్న ఆరోగ్య పరిస్థితి ఎలా ఉందని ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. ఏమి అధైర్య పడవద్దని నీకు మేమంతా వైయస్ఆర్ కుటుంబం అంతా తోడుగా ఉంటామని భరోసా ఇచ్చారు. అనునిత్యం ప్రజల మధ్యలో ఉంటూ తిరుగుతున్న చిక్కన్నకు ఇలా అవడం దురదృష్టకరమన్నారు. త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నామన్నారు.



# ఫోటో జర్నలిస్ట్ శ్రీకృష్ణ పై దాడిని ఖండిస్తూ ధర్నా

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** రాప్తాడు సిద్ధం సభలో ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ పై వైసీపీ అల్లరిమూకల దాడిని ఖండిస్తూ సోమవారం గుంతకల్లు మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం నందు ఎమ్మార్వోను కలిసి గుంతకల్లు పత్రిక విలేకరులు, ఎలక్ట్రానిక్ మీడియా చేసిన ధర్నాకు గుంతకల్లు నియోజకవర్గం ఇంచార్జ్, మాజీ శాసనసభ్యులు ఆర్. జితేంద్ర గౌడ్ ఆదేశాలు మేరకు రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి పవన్ కుమార్ గౌడ్, టీడీపీ శ్రేణులతో కలిసి వారికి మద్దతు తెలిపి సంఘీభావం తెలపడం జరిగింది. పవన్ గౌడ్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం ఓటమి భయం జీర్ణించుకోలేక వైసీపీ అల్లరిమూకలు విలేకరులపై చేసిన దాడిని ఖండిస్తున్నామని, పోలీస్ శాఖ వారు చంద్రబాబు సభలో జరిగిన అల్లర్లను టీడీపీ కార్యకర్తలపై కేసులు బనాయించారో, అదేవిధంగా వెంటనే వైసీపీ అల్లరి మూకలను గుర్తించి పలు సెక్షన్ల కింద కేసులు బనాయించి శిక్షించాలని కోరుకుంటు ఎమ్మార్వో కి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు పట్టణం, మండలం టీడీపీ, జనసేన, సిపిఐ, ఇతర ప్రతిపక్ష పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాలంకరణలో భోగేశ్వరుడు



**అనంతపురం, మేజర్ న్యూస్ :** మాఘమాసం వచ్చిందంటే గుంతకల్లు నియోజకవర్గం పామిడి పట్టణంలో ఉన్నటువంటి భోగేశ్వర స్వామి దేవాలయంలో ప్రతి రోజు పండగ వాతావరణం ఉంటుందని భక్తాదులు తెలియజేశారు. అందులో భాగంగానే మాఘమాసం రెండవ సోమవారం కావడంతో మూలవిరాట్‌ను దివ్య అలంకరణలో అలంకరించారు. స్వామివారిని దర్శించుకునేందుకు వేకువ జాములు నాలుగు గంటల నుండి భక్తాదులు పెద్ద ఎత్తున వందలాదిమంది బారులు తీరి స్వామివారిని దర్శించుకున్నారు. ప్రధాన అర్చకుడు రామేశ్వర స్వామి మాట్లాడుతూ ఈ భోగేశ్వర స్వామి దేవాలయంలో ప్రతి దినము మాఘమాసంలో ఏదో ఒక అలంకరణలతో అలంకరిస్తూ ఉండటం ఆనవాయితీగా వస్తుంది. వీటితోపాటు మాగ మాసంలో ఎవరైనా భక్తాదులు ప్రతిరోజు స్వామివారి దర్శించుకున్న వారు వేలాది మంది భక్తాదులు మా దగ్గరికి వచ్చి స్వామివారి దర్శించుకుంటే మా కుటుంబాలు భోగభాగ్యాలు కలగా ఈ భోగేశ్వరుని దర్శించుకున్నందులు అని హర్షం వ్యక్తం చేశారని ప్రధాన అర్చకులు రాము స్వామి తెలియజేశారు.

# జనం మెచ్చిన నాయకుడు మనచంద్రన్న

### బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ



**తాడిపత్రి మేజర్ న్యూస్:** జనం మెచ్చిన నాయకుడు చంద్రన్న అంటూ తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ జేసీ అస్మిత్ రెడ్డి తాడపత్రి పట్టణంలోని శ్రీనివాసపురం 32 35 వార్డులో సోమవారం పర్యటించారు. బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ లో భాగంగా తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్ల మరియు జనసేన పార్టీ కార్యకర్తలు తో కలసి వార్డ్ నందు పర్యటిస్తూ చంద్రన్న ప్రవేశపెట్టిన సూపర్ ఫిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. అలాగే వార్డులో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రాబోయే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి తెలుగుదేశం పార్టీని గెలిపించాలని కోరారు. ప్రజా సమస్య పరిష్కారం కావాలంటే ఒక చంద్రన్న తోనే సాధ్యమని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్లు,తెలుగుదేశం పార్టీ నాయకులు, జనసేన నాయకులు, జెసి అభిమానులు పాల్గొన్నారు.

### నూతన భవనం నాలుగేళ్లుగా

# నిరుపయోగం

### సెల్ఫీ చాలెంజ్‌లో మాజీ మంత్రి కాల్వ శ్రీనివాసులు




**రాయదుర్గం టౌన్ మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో జగన్ సర్కార్ తన వికృత విన్యాసాలతో విద్యారంగాన్ని సర్వనాశనం చేసిందని, సంస్కరణల పేరుతో పాఠశాలల సంఖ్యను కుదించి నిరుపేద విద్యార్థులకు విద్యను దూరం చేస్తోందని మాజీ మంత్రి, టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు ఆరోపించారు. తన 50వారాల సెల్ఫీ చాలెంజి లో భాగంగా రాయదుర్గం పట్టణంలోని పాలిటెక్నిక్ కళాశాల దుస్థితిపై సోమవారం ఆయన 45వ సెల్ఫీ వీడియోను విడుదల చేశారు. వైసిపి ప్రభుత్వం సాంకేతిక విద్యను కూడా భ్రష్టు పట్టించిందన్నారు. స్థానిక పాలిటెక్నిక్ కళాశాలకు వసతుల పెంపులో భాగంగా గతంలో తెలుగుదేశం ప్రభుత్వం రూ.4 కోట్లతో అదనపు భవనాన్ని నిర్మించిందన్నారు. నాలుగేళ్లు గడుస్తున్నా, ఇప్పటివరకు ఈ భవనాన్ని ఎందుకు ప్రారంభించడం లేదని కాలవ ప్రశ్నించారు. కోట్ల రూపాయల ఖర్చుతో నిర్మించిన భవనాన్ని పాలకుల నిర్లక్ష్యం కారణంగా మూలన పడేయడం అన్యాయమన్నారు. కొత్త భవనంలో విద్యార్థులకు ఉపయోగపడే అదనపు తరగతులు, హాస్టలుతో పాటు లైబ్రరీగా ఎందుకు వినియోగించడం లేదని సూటిగా ప్రశ్నించారు. విద్యార్థులకు మెరుగైన విద్యాబుద్ధులు నేర్పించాలన్న సంకల్పంతో చేసిన ప్రయత్నాన్ని వైసిపి ప్రభుత్వం పూర్తిగా నీరు గార్చిందన్నారు. గ్రామీణ ప్రాంత నిరుపేద విద్యార్థులు ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవడానికి పాలిటెక్నిక్ కోర్సులను ఎంపిక చేసుకుంటారన్నారు. అలాంటి వారికోసం నిర్మించిన భవనం పూర్తయి నాలుగేళ్ల గడిచినా కనీసం ప్రారంభానికి కూడా నోచుకోకపోవడం అత్యంత బాధాకరమన్నారు. పాలకుల నిర్లక్ష్యానికి నిరుపయోగంగా ఉన్న ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల భవనమే సజీవ సాక్ష్యమని కాలవ శ్రీనివాసులు స్పష్టం చేశారు.

### జర్నలిస్టుపై దాడి చేయడం

# హేయమైన చర్య

### ముఖ్యమంత్రి సిద్ధం సభలోనే ఈ దాడి జరగడం దారుణం

### కళ్యాణదుర్గం టిడిపి ఇన్చార్జ్ ఉమామహేశ్వర్ నాయుడు



**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి జగన్ రెడ్డి సిద్ధం సభలోనే ఆంధ్రజ్యోతి జర్నలిస్ట్ ఫోటోగ్రాఫర్ శ్రీకృష్ణ పై దాడి జరగడం జగన్ నిరంకుశ ప్రభుత్వానికి అద్దం పడుతోందని స్వేచ్ఛను అనగదొక్కడానికి ఇదొక నిదర్శనమని కళ్యాణదుర్గం తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి మా మహేశ్వర్ నాయుడు తీవ్రంగా మండిపడ్డారు. జర్నలిస్టుపై దాడికి నిరసనగా సోమవారం కళ్యాణదుర్గం పట్టణంలోని ఎన్టీఆర్ భవన్ నుంచి పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి కళ్ళకు గంతలు కట్టుకుని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీగా వచ్చి విగ్రహం ముందు బైఠాయించి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఉమామహేశ్వర నాయుడు మాట్లాడుతూ సమాజంలో మూల స్తంభాలైన జర్నలిస్టులు నీతి నిజాయితీ నిబద్ధతతో విధులు నిర్వహిస్తున్న జర్నలిస్టు శ్రీకృష్ణపై జగన్ సిద్ధం సభా సమావేశంలో వైయస్సార్ పార్టీ గూండాలు దాడి చేస్తుంటే జగన్ కళ్ళకు గంతలు కట్టుకున్నాడా తన ఇంటెలిజెన్స్ ద్వారా సమాచారం అని అంటే తన వైయస్సార్ గుండాలను ప్రోత్సహించేందుకు ఈ చర్యకు ఉపక్రమించారని ఉమామహేశ్వర నాయుడు ఈ సందర్భంగా మండిపడ్డారు. జర్నలిస్టులపై అంతలా వైఎస్ఆర్సిపి గుండాలు విరుచుకుపడుతుంటే బందోబస్తు పోలీసులు ఏం చేస్తున్నారని చివరిదాకా చూస్తూ ఉండి చివర్లో గుండాలను తప్పించి గాయపడిన జర్నలిస్ట్ శ్రీకృష్ణను ఆసుపత్రికి తీసుకువెళ్లకపోగా రాప్తాడు పోలీస్ స్టేషన్కు తరలించడం ఏమిటని పోలీసులు తక్షణం స్పందించి ఉంటే అంత దారుణం జరిగేది కాదని ఇది జగన్ ప్రభుత్వం నిరంకుశ ధోరణికి అద్దం పడుతోందని ఇటువంటి జర్నలిస్టులపై దాడులకు పాల్పడిన వైసిపి గుండాలను తక్షణమే అరెస్టు చేయాలని పోలీసులను డిమాండ్ చేశారుజ. జగన్ రెడ్డి ప్రభుత్వం ఓడిపోతుందన్న భయంతోనే ఇటువంటి భయంకర భయభ్రాంతులకు గురి చేసే విధంగా దాడులకు పాల్పడుతున్నారన్నారు. ఇప్పటికైనా పోలీసు ఉన్నతాధికారులు స్పందించి దాడులకు పాల్పడిన వారిని తక్షణమే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉమామహేశ్వర నాయుడు, నాయకులు తలారి సత్తి, రామరాజు, శ్రీరాములు, ప్రకాష్, సూరి, బాబావాలి, రామాంజనేయులు, రోషన్, వలి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## రూ.3.8కోట్ల వ్యయంతో వేసిన సిసి బిటి రోడ్డును ప్రారంభించిన ఎమ్మెల్యే వైవిఆర్

**గుంతకల్లు రూరల్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు పట్టణం వాల్మీకి సర్కిల్ రోడ్డు ధోనిముక్కల గ్రామం వరకు రూ.3.8కోట్లు వ్యయంతో వేసినటువంటి డబల్ లైన్ సీసీ బిటి రోడ్లకు శాసనసభ్యులు వై వెంకటరామిరెడ్డి పూజ కార్యక్రమం నిర్వహించి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే వైవిఆర్ మరియు కాంట్రాక్టర్ రామాంజనేయులు రెడ్డి లను ధోనిముక్కల గ్రామస్తులు చుక్క బోగేస్, చుక్క శ్రీనివాసులు గజమాలతో సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే వైవిఆర్ మాట్లాడుతూ అనేక సందర్భాలలో ఈ రోడ్డు మీదుగా మేము వెళ్తున్నప్పుడు స్వయంగా గుంతలను మరియు ట్రాఫిక్ సమస్యతో ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గమనించి అదేవిధంగా మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జగనన్న కాలనీలకు సంబంధించి దాదాపుగా నాలుగు వేల మందికి ఇల్లు నిర్మించడంతో ఈ రోడ్డు మరింత రద్దీ అవ్వడం జరిగిందని దీన్ని దృష్టిలో ఉంచుకొని ఈ యొక్క కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని తెలియజేశారు.

అదేవిధంగా వీలైనంత త్వరలో రోడ్డుకు ఫోల్స్ ద్వారా లైటింగ్ ఏర్పాటు చేస్తామని తెలియజేశారు. పని ప్రారంభించిన రెండు నెలలకే రోడ్డును పూర్తి చేసినందుకు కాంట్రాక్టర్ రామంజినేయులురెడ్డిని, ఆర్ అండ్ బి అధికారులను ఎమ్మెల్యే వైవిఆర్ శాలువా కప్పి పూలమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో గుంతకల్ మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి ఎన్ భవాని, అర్అండ్‌బి అధికారులు, మున్సిపల్ కౌన్సిలర్ లు చెన్నమ్మ, భాస్కర్, మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎస్వీఆర్ మోహన్, మాజీ మున్సిపల్ చైర్మన్ జింకల రామాంజనేయులు, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు ఫ్లయింగ్ మాబు, నూర్ నిజామీగారు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ దేవేంద్రప్ప, సచివాలయం మండల కన్వీనర్ గోవింద నాయక్, గుంతకల్ నియోజకవర్గం సోషల్ మీడియా కన్వీనర్ పాటిల్ జయరామిరెడ్డి, చింతలాంపల్లి గ్రామ సర్పంచ్ భోజ్జన్న, వివిధ గ్రామాల ప్రజలు హాజరైయ్యారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసినటువంటి కార్యక్రమానికి హాజరైనటువంటి వారందరికీ భోజన సౌకర్యం ఏర్పాటు చేయడంతో ఎమ్మెల్యే వైవిఆర్ ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రతి ఒకరికి భోజనం వడ్డించడం జరిగింది.



# పట్టణంలో పర్యటించిన

### ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

**తాడిపత్రి మేజర్ న్యూస్:** తాడిపత్రి పట్టణంలో ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి సోమవారం ఎల్లనూరు రోడ్డు సర్కిల్ ప్రాంతంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వం పథకాలు ప్రజలకు లబ్ధి పొందుతున్న విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రజలు ఎన్నడూ చూడని సంక్షేమాన్ని, అభివృద్ధిని జగనన్న ప్రభుత్వంలో చూస్తున్నారని, రానున్న రోజుల్లో ప్రజలందరూ మరొక్కసారి జగనన్నను గెలిపించాలని పిలుపునిచ్చారు.ప్రజలు వాస్తవాన్ని గ్రహించి రాబోవు సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటు వేసి మరొక్కసారి వైఎస్ఆర్సిపి కి అండగా నిలచాలని ప్రజలను కోరారు.ప్రజా సమస్యలు ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## "ఫోటోగ్రాఫర్ పై దాడి చేసిన వారిని వెంటనే శిక్షించాలి

### - మండల టిడిపి నాయకులు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** ఆదివారం అనంతపురం జిల్లా రాప్తాడులో జరిగిన సిద్ధం సమావేశాన్ని కవర్ చేయడానికి వెళ్లిన ఏబీఎన్ ఫోటోగ్రాఫర్ కృష్ణపై అమానుషంగా భౌతిక దాడులకు పాల్పడిన వైఎస్ఆర్ అల్లరి మూకలను వెంటనే అరెస్ట్ చేయాలని తెలుగుదేశం మండల నాయకులు ఏఎస్ఐ దేవదాసు కు వినతి పత్రం అందిస్తూ డిమాండ్ చేశారు. అనంతరం టిడిపి నాయకులు మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి పునాది జర్నలిజమని, వార్తలు కవర్ చేయడానికి వెళితే దాడులు చేయడం అమానుషమన్నారు. ఈ సంఘటన ఖండిస్తున్నామన్నారు. మునుముందు ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ వినతి పత్రం ఇవ్వడం జరిగిందని తెలిపారు. దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని లేదంటే మండల వ్యాప్తంగా తీవ్ర ఆందోళనలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మల్లికార్జున, పెద్ద తిప్పయ్య, సర్పంచ్ రామ్మోహన్, త్రివేది నాయుడు, వెంకటరామిరెడ్డి, శివ, తిప్పేస్వామి, రామలింగ, లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.

# పల్స్ పోలియోపై అవగాహన

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండల కేంద్రం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం పోలియో వాక్సినే టర్స్ కార్యక్రమాన్ని వైద్యాధికారి డాక్టర్ భానుప్రకాష్ ఆధ్వ ర్యంలో శిక్షణ కార్య క్రమం నందు ఇచ్చారు. ఉపాధ్యాయులు, అంగన్వాడీ కార్య కర్తలు, వైద్య ఆరోగ్య సిబ్బంది, ఆర్డిటి, ఐకెపి, స్వచ్ఛంద సంస్థ సభ్యులు పాల్గొన్నారు. అందరినీ ఉద్దేశించి డాక్టర్ భానుప్రకాష్, డాక్టర్ కమల్ రోహిత్ ప్రశాంగించారు. పోలి యో వ్యాధి వ్యాప్తి, లక్షణాలు, నివారణ చర్యలు మొదలగు ముఖ్య విషయాలు తెలియచేస్తూ వాక్సి నేషన్ సంధర్భముగా తీసుకోవలసిన జాగ్ర త్తలు, సూచనలు తెలియచేశారు. 4854 మంది %ా%-5 వయసు పిల్లలు లక్ష్యం కాగా నూరు శాతం వాక్సి నేషన్ అందేలా చర్య లు తీసుకోవాలని సూచించారు. ఈ కార్య క్రమం నందు ఆరోగ్య సిబ్బంది శుభాషిణి, విజయకుమారి, దిల్ షాద్, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్, ఆరోగ్య, ఆశ, అంగ న్వాడీ కార్యకర్తలు, ఉపాధ్యాయులు, స్వచ్ఛంద సంస్థల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ఫోటోగ్రాఫర్‌పై దాడి చేసిన వైసిపి కార్యకర్తలను అరెస్టు చేయాలి

### - ప్రజా రక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీరాములు



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: రాప్తాడు సిద్ధం బహిరంగ సభలో ముఖ్యమంత్రి సమక్షంలోనే విలేకరుపై వైసీపీ కార్యకర్తలు రెచ్చి పోయి దాడులు చేసి, కాళ్లతో తన్న డం తీవ్రంగా గాయపరచడం అమా నుషమని ప్రజా రక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీరాములు పేర్కొన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ రాప్తాడు సిద్ధం సభలో వందలాది పోలీసుల వ్యవస్థ అక్కడే ఉన్న ఫోటోగ్రాఫర్‌పై దాడిని అడ్డుకోలేక పోవడం బాధాకరమన్నారు. ఇలాంటి దాడులు జరగకుండా కాపాడా ల్సిన అవసరం ప్రభుత్వం పైన ఎంతైనా ఉందని, దాడి చేసిన వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలని శ్రీరాములు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ఉమ్మడి జిల్లాల ఇన్చార్జి మధు, వడ్డెర్ల ఐక్యత ఎస్టీ సాధన సమితి కుళ్ళయప్ప ,ఆంధ్రప్రదేశ్ పూసల సంఘం జిల్లా అధ్యక్షులు హనుమంతు, బేడ బుడగ జంగం, పిఆర్ఎస్ జిల్లా మహిళా అధ్యక్షురాలు షరీఫా, సాకే మారుతి పాల్గొన్నారు.

## 22 నుంచి ఎన్నికల ప్రచారానికి కార్యకర్తలు సిద్ధం కండి

### - మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి



పుట్టపర్తి మేజర్ న్యూస్ : ఈనెల 22 నుంచి పుట్టపర్తి నియోజక వర్గం లో ఎన్నికల ప్రచారానికి కార్యకర్తలు సిద్ధం కావాలని మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి సోమవారం పుట్టపర్తి లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయ ఆవరణంలో ఆరు మండలాలకు చెందిన బూత్ కన్వీనర్లు, యూని ట్ ఇన్చార్జిలు, మండల కన్వీనర్ల తో ఆయన మాట్లాడుతూ వచ్చే సార్వత్రిక ఎన్నికలు ఎంతో ప్రతిష్టాత్మకమైనవని, తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందన్నారు. కుటుంబ సభ్యుల కన్నా నియోజకవర్గ ప్రజలే ఎంతో మిన్నగా భావించి కార్యకర్తలకు అండగా ఉంటూ ప్రతినిత్యం వారి కష్టాల్లో నష్టాల్లో పాలుపంచుకుంటూ పార్టీ ప్రతిష్టను కాపాడుకుంటూ వచ్చానని. ఇప్పుడు కొత్తగా కొంతమంది నాకు టికెట్ నాకు టికెట్ అంటూ నియోజకవర్గ ప్రజలను తికమక పెడుతున్నారన్నారు. తెలుగుదేశం పార్టీ ప్రతిష్టకు భంగం పాటించే విధంగా వ్యవహరిస్తున్నారని,ఇది మంచి పద్ధతి కాదు అని, అందరం కలిసికట్టుగా పనిచేసే చంద్రబాబునాయుడు ను ముఖ్య మంత్రి చేయడమే ధ్యేయంగా ముసులుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు,కార్యకర్తలు, మహిళలు,తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## పల్స్ పోలియోపై అవగాహన

అమడగూరు, మేజర్ న్యూస్ : మార్చి 3 నుండి 5వ తేదీ వరకు నిర్వహించే పల్స్ పోలియో కార్య క్రమం పై మండల వైద్యాధికారిని అపర్ణ ఆధ్వర్యంలో సోమ వారం ఆశ, అంగ న్వాడి కార్యకర్తలకు పల్స్ పోలియో పై స్థానిక ఆరోగ్య కేంద్రం లో అవగాహన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా వైద్యాధికారిణి అపర్ణ మాట్లాడుతూ అప్పుడే అప్పుడే పుట్టిన బిడ్డ నుంచి ఐదు సంవ త్సరాల వరకు పోలియో చుక్కలు వేయనున్నట్లు ఆమె తెలిపారు. మండల వ్యాప్తంగా 7654 ఇళ్లకు గాను 2789 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయనున్నట్లు ఆమె తెలిపారు. అలాగే 46 బూతులు ద్వారా 190 మంది సిబ్బందితో ఈ కార్యక్రమం నిర్వహిస్తు న్నామన్నారు. ఇప్పటి నుంచే వైద్య సిబ్బంది, ఆశ వర్కర్లు అంగ న్వాడీ వర్కర్లు పల్స్ పోలియో కార్యక్ర మాన్ని విజయవంతం చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్ర మంలో సిహెచ్ఓ బాబా ఫక్రుద్దీన్, సూపర్వైజర్ జిలాన్ భాష, ఐ సి డి ఎస్ సూపర్వైజర్ గంగాదేవి, వైద్య సిబ్బంది, అంగ న్వాడి,ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఫోటోగ్రాఫర్‌పై దాడిని నిరసిస్తూ ఎస్పీ కార్యాలయం వద్ద ఆందోళన

## - ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో ధర్నా



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : రాప్తాడు లో సిద్ధం సభ ప్రాంగణం వద్ద ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ శ్రీకృష్ణపై విచక్షణారహితంగా దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు పయ్యావుల ప్రవీణ్ డిమాండ్ చేశారు. సోమవారం ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో ఎస్పీ కార్యాలయం వద్ద నిరసన చేపట్టారు. కార్యాలయం ముందు బైఠాయించి నినాదాలు చేశారు. గంటపాటు జరిగిన ఆందోళన ఉద్రిక్తంగా మారింది. అనంతరం జర్నలిస్టు సంఘాల నాయకులు ఎస్పీ అన్బురాజన్ ను కలిసి వినతి పత్రం సమర్పించారు. ఆయన మాట్లాడుతూ సిద్ధం సభకు బందోబస్తుకు వచ్చిన పోలీసులు కనీసం దాడిని అడ్డుకోకపోవడం బాధాకరమైనా విషయం. ప్రజాస్వామ్య వ్యవస్థలో భావ ప్రకటన స్వేచ్ఛ అన్నది ప్రతి వ్యక్తికి భారత రాజ్యాంగం కల్పించిన హక్కు. మీడియా, పాత్రికేయ రంగానిది ప్రజాస్వామ్యంలో కీలకమైన పాత్ర. సభ్య సమాజంలో జరుగుతున్న ఎన్నో అక్రమాలు, అరాచకాలను అరికట్టడానికి పలు సందర్భాలలో ప్రాణాలకు తెగించి విధులు నిర్వహిస్తూ ఉంటారు. ముఖ్యమంత్రి సభ కవరేజ్ కి వెళ్ళిన వారిపై అల్లరి మొక్కలు దాడి చేసి చంపాలి అన్న విధంగా విచక్షణ రహితంగా కొట్టడం దుర్మార్గమైన చర్య. సభ వెలుపల, సభ లోపల జరిగిన గొడవలు, అల్లర్లను ముఖ్యంగా మీడియా వారి విషయంలో దాడులు చేయకుండా అరికట్టాల్సిన పోలీసులు ప్రేక్షక పాత్ర పోషించడం దురదృష్టకరం. గతంలో ఉరవకొండలో ముఖ్యమంత్రి సభ కవరేజీకి వెళ్లిన ఈనాడు ఫోటోగ్రాఫర్ సంపత్, స్థానిక రిపోర్టర్ల పైన దాడికి పాల్పడ్డారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో రాజకీయ పార్టీల అనుయాయులు రిపోర్టర్ల పై చేస్తున్న దాడులను సీరియస్ గా పరిగణించాల్సిన అవసరం ఉంది. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా జరిగిన దాడులను సీరియస్ గా పరిగణించి తక్షణమే నిందితులను అరెస్టు చేయాలని ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ డిమాండ్ చేస్తుంది. జిల్లాలో మరోసారి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. సభ్యులు ప్రభాకర్ నాయుడు, ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర ఉపాధ్యక్షులు రసూల్, ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి డానియల్, పయ్యావుల ప్రవీణ్ ,షేక్ మహమ్మద్, సూర్య లక్ష్మీనారాయణ, రామకృష్ణ, మని శేఖర్, భీమ్ రాజ్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు జగదీష్ , యోగానంద, జాప్ నాయకుడు అనిల్ కుమార్, ఏపీడబ్ల్యూజేఎఫ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు షఫీవుల్ల,రేపటి రామాంజనేయులు, సీనియర్ జర్నలిస్టు తలారి రామాంజనేయులు, ఏపీయూడబ్ల్యూజే యూనియన్ నాయకులు చౌడప్ప, చలపతి, పట్టుపోగల రామాంజనేయులు, వివిధ జర్నలిస్టు సంఘాల నాయకులు జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు

# మార్చి 3వ తేదీ పల్స్ పోలియో కార్యక్రమం



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో సోమవారం పల్స్ పోలియో ఇమ్యునైజేషన్ - ఎన్ఐడి 2024కి సంబంధించి జిల్లా టాస్క్ ఫోర్స్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా మార్చి 3వతేదీ పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహణ పోస్టర్లను నగర పాలక సంస్థ కమిషనర్ మేఘస్వరూప్ విడుదల చేశారు. ఈ సందర్భంగా నగర పాలక సంస్థ కమిషనర్ మాట్లాడుతూ ప్రతిసారి రెండు చుక్కలు పోలియోపై నిరంతరంగా విజయం సాధించేందుకు దోహదపడుతుందన్నారు. ఐదేళ్ల వయస్సు వరకు గల ప్రతి చిన్నారికి ప్రతిసారి పోలియో మోతాదు ఇవ్వాలన్నారు. పిల్లలకు రక్షణ కల్పించడంలో ఎలాంటి తప్పులు చేయరాదని, పోలియోపై విజయం సాధించడంలో దేశానికి తోడ్పడాలన్నారు. ఈ సందర్భంగా (డిఐఓ )జిల్లా ఇమ్మునైజెషన్ అధికారి డా .యుగంధర్ మాట్లాడుతూ మార్చి 3వతేదీనుంచి 5వతేదీ వరకు పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో 0-5 ఏళ్ల లోపు 2,79,980 మంది చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేయడం జరుగుతుందన్నారు. జిల్లాలోని 32 మండలాల పరిధిలో 3.80 లక్షల డోస్ ల పోలియో వ్యాక్సిన్ సరఫరా చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉపయోగించుకుని తల్లిదండ్రులు చిన్నారులకు పోలియో చుక్కలు వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఏపిసి వరప్రసాద్, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, డిసిహెచ్ఎస్ డా.పాల్ రవికుమార్, ప్రోగ్రాం ఆఫీసర్ డా.సుజాత, డిప్యూటీ హెచ్ఈఓ గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరిస్తాం : ఉపాధ్యాయ ఎమ్మెల్సీ

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: ఉపాధ్యాయ శాసనమండలి సభ్యులు ఎంవీ రామచంద్రారెడ్డి సోమవారం శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీ, జేఎన్టీయూ యూనివర్సిటీలను సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆయా యూనివర్సిటీలలో పనిచేస్తున్న నాన్ టీచింగ్ స్టాఫ్ , వివిధ ఉద్యోగులు తమ సమస్యలను ఎమ్మెల్సీ రామచంద్ర రెడ్డి దృష్టికి తీసుకెళ్లి వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన ఆయా యూనివర్సిటీల వైస్ ఛాన్స లర్ లతోనూ, రిజిస్ట్రర్ లతో చర్చించి వారి సమస్యలను త్వరగా పరిష్కరించాలని కోరారు. ఇటీవలే జిల్లా విద్యాశాఖ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన బి వరలక్ష్మి కూడా ఎమ్మెల్సీ రామచంద్ర రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డీఈవో అనంతపురం జిల్లాలో విద్యా వ్యాప్తికి సహకరించాలని ఎమ్మెల్సీ ని కోరగా ఎల్లవేళలా అందుబాటులో ఉండి ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా ఉపాధ్యాయ జేఏసీ నాయకులు అశోక్ కుమార్ రెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి, గోవిందరెడ్డి, రవీంద్రా రెడ్డి, తిమ్మారెడ్డి, జగన్, రవి, కృష్ణా రెడ్డి, నాగేంద్ర గౌడ్, అపుస్మ నాయకులు పుల్లారెడ్డి, సుబ్బారెడ్డి, మధు తదితరులు పాల్గొన్నారు.



# వాలంటీర్ల సేవలు అమోఘం



రొళ్ల, మేజర్ న్యూస్ :ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా వాలంటీర్లు అందించిన సేవలు అమోఘమ ని జడ్పీటీసీ, అనంతరాజు, కుంచిటి వక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ నళిని పేర్కొన్నారు. మండల కేంద్రంలోని లక్ష్మి నరసింహ స్వామి ఆలయం ఆవరణంలో సోమవారం సేవ మిత్ర, సేవ రత్న, సేవ వజ్ర అవార్డుకు ఎంపికైన వాలంటీర్ల కు సన్మాన కార్యక్రమం నిర్వహించారు.వాలంటీర్లకు పూలమాల శాలువా కప్పి సన్మానం తో పాటు బ్యాడ్జ్, మెడల్, సర్టిఫికెట్, నగదు ప్రోత్సహకాం అందించారు. మండలం లో 181 మందికి వజ్ర కింద రూ. 45 వేలుకు ఎవరు ఎంపిక కాలేదు. ఇక సేవ రత్న కింద రూ. 30 వేలు నగదు ఐదుగురికి బీ జీ హళ్లి జయలక్ష్మి, రాయపురం తిప్పేస్వామి, రొళ్ల -2 సురేష్, గుడ్డు గురికి నాగమణి, కాకి చైత్ర ఎంపికయ్యారు. సేవ మిత్ర కింద మిగిలిన 176 మందికి రూ.15 వేలు వంతున అందించారు.కార్యక్రమానికి వక్కలిగా కార్పొరేషన్ డైరెక్టర్ నేత్రావతి ఎంపీడీఓ ప్రసాద్, ఎంపీటీసీ లింగరాజు , వాలంటీర్లు, పాల్గొన్నారు.

# వైసీపీ నాయకుల కోసమే భూ పంపిణీ

**-టిడిపి అధికారంలోకి వచ్చాక సొసైటీ భూముల అక్రమాలపై విచారణ**
**-చిగిచెర్లలో పర్యటించిన పరిటాల శ్రీరామ్**



**ధర్మవరం మేజర్ న్యూస్ :** ధర్మవరం నియోజకవర్గంలో సొసైటీ భూముల విషయంలో జరిగిన అక్రమాలపై తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చాక విచారణ జరుగుతుందని నియోజక వర్గ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ స్పష్టం చేశారు. బాబు సూపర్ సిక్స్ కార్యక్రమంలో భాగంగా ధర్మవరం రూరల్ మండలంలోని చిగిచెర్ల గ్రామంలో ఆయన పర్యటించారు. గ్రామానికి వచ్చిన శ్రీరామ్ కు స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు ఘనస్వాగతం పలికారు. గ్రామంలోని పలు సమస్యలను శ్రీరామ్ దృష్టికి తీసుకువచ్చారు. సాగులో ఉన్నవారికి భూమి ఇవ్వాలన్న నిబంధన ఉన్నప్పటికీ అలాంటిది పక్కనపెట్టి నాయకులకు లబ్ధి చేశారని అన్నారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ సొసైటీ భూముల విషయంపై తనకు ఇప్పటికే ఒక స్పష్టత ఉందని వైసిపి నాయకులు చేసిన అరాచకాల మీద ఖచ్చితంగా విచారణ జరుగుతుందన్నారు. అర్హులైన పేదలకు భూములు పంచుతామని ఇందులో ఎలాంటి అనుమానం లేదన్నారు. అలాగే ఈ భూముల పంపిణీలో అవకతవకలకు పాల్పడిన వారి మీద విచారణ జరుగుతుందని జైలుకు వెళ్లే పరిస్థితి కూడా ఉంటుందని హెచ్చరించారు. మరోవైపు ఎమ్మెల్యే కేతిరెడ్డి ప్రతిరోజు గుడ్ మార్నింగ్ కార్యక్రమం నిర్వహిస్తానని చెబుతూ కనీసం గ్రామాల్లో తాగునీటి సమస్యను పరిష్కరించలేకపోతున్నారన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మొదట గ్రామీణ ప్రాంతాల్లో సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తామని స్పష్టం చేశారు....

**తెలుగుదేశం పార్టీలో చేరిన వాలంటీర్ దంపతులు.**

పరిటాల శ్రీరామ్ గ్రామానికి వచ్చిన సందర్భంగా చిగిచెర్ల గ్రామంలో వాలంటీర్గా పనిచేస్తున్న శిల్ప తన భర్త మూర్తితో కలిసి తెలుగుదేశం పార్టీలో చేరారు. శ్రీరామ్ వారికి కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. వైసిపికి బలం అనుకున్న వాలంటీర్లు కూడా తెలుగుదేశం పార్టీ వైపు చూస్తున్నారంటే ఇక ఆ పార్టీ పతనం ఏ స్థాయిలో ఉంటుందో అర్థం చేసుకోవచ్చని ఈ సందర్భంగా శ్రీరామ్ వ్యాఖ్యానించారు.

ఈ కార్యక్రమంలో జడ్పీ మాజీ చైర్మన్ చిగిచెర్ల ఓబిరెడ్డి, మహేష్ చౌదరి వేణుగోపాల్ రెడ్డి, రాఘవరెడ్డి, మాజీ జెడ్పిటిసి మేకల రామాంజనేయులు, ఉప్పు నేసినపల్లి సర్పంచ్ ముత్యాలప్ప చౌదరి, మండల ప్రధాన కార్యదర్శి భీమినేని విజయ సారథి చౌదరి, భాస్కర చౌదరి, తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల్లో సృజనాత్మకతను వెలికి తీయడమే సైన్స్



**రామగిరి మేజర్ న్యూస్:** అంతర్జాతీయ సైన్స్ దినోత్సవం పురస్కరించుకొని టింబక్టు కలెక్టివ్ , చిగురు ఆధ్వర్యంలో స్థానిక సీవైఆర్సీ ప్రాంగణంలో సోమవారం సైన్స్ ప్రదర్శన నిర్వహించడం జరిగింది . ఈ సందర్భంగా రామగిరి మండలంలోని విద్యార్థులు నమూనాలను ప్రదర్శించడం జరిగింది. 43 నమూనాలు 80 మంది పాల్గొనగా , స్థానిక పాఠశాల పిల్లలైనా 500 మంది విద్యార్థులు వీక్షించడం, తెలుసుకోవడం జరిగింది . ఈ కార్యక్రమంలో చిగురు కోఆర్డినేటర్ రామన్న మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలోని పిల్లలందరికీ సైన్స్ పై అవగాహన పెరిగేలా ఆసక్తి కనపరిచే విధంగా అందరికీ అందుబాటులో ఇలాంటి ప్రదర్శించలు చేయడం వల్ల ఎక్కువ మందికి ఉపయోగ పడుతుంది . శాస్త్రీయంగా పరిశోధనల ద్వారా తెలియజేసే పద్ధతి . ఇలా ప్రయోగాల ద్వారా మూఢ విశ్వాసాలు వదిలి శాస్త్రీయ దృక్పథం పిల్లల్లో అలవర్చడం కోసం ఇలాంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయని ఆర్ట్స్ అండ్ డిజైనింగ్ కోఆర్డినేటర్ అడవి రాముడు తెలియజేశారు. ఇందులో స్థానిక స్కూల్ అయిన కస్తూరిబా స్కూల్ ,మోడల్ స్కూల్ ,జడ్పీహెచ్ఎస్ స్కూల్ పేరూరు. అగ్రికల్చర్ కళాశాల జూనియర్ కళాశాల, శిరిడి సాయి పాఠశాల విద్యార్థులు మరియు పేరు నందు మండల క్యాడర్ కల్పన, ఆనంద్ మరియు వాలంటీర్లు అయిన నితిన్ చందన రాధ పాల్గొన్నారు.

## కరాటేలో మెగా సీఎం కప్పు సాధించిన ధర్మవరం విద్యార్థులు



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** హైదరాబాద్ యూసుఫ్ గూడా కోట్ల విజయభాస్కర్ రెడ్డి ఇండోర్ స్టేడియంలో రుద్రమదేవి సెల్ఫ్ డిఫెన్స్ కరాటే అకాడమీ వారి ఆధ్వర్యంలో మెగా సీఎం కరాటే కప్పును ధర్మవరం కరాటే విద్యార్థులు సాధించడం జరిగిందని మల్టీ స్టార్ బుడోకాన్ కరాటే అకాడమీ కరాటే మాస్టర్ భాష తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గోల్డ్ మెడల్స్ 3 సిల్వర్ మెడల్స్ 5 బ్రాంచ్ మెడల్స్ 6 కలిపి 14 మెడల్స్ ను మెగాకప్పుగా ఆదుకోవడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా కొత్తపేట బాలికల ఉన్నత పాఠశాలలో ఈ విద్యార్థులను అభినందించడం జరిగింది. మొత్తం కరాటే విద్యార్థులు ఏడు మంది పాల్గొనగా ఇర్షాద్ బ్లాక్ బెల్ట్ కటావిభాగంలో సిల్వర్ మెడల్, అలానే కుమిటే విభాగంలో సిల్వర్ మెడల్, అబూబకార్ బ్లాక్ బెల్ట్ కటావిభాగంలో సిల్వర్ మెడల్, కుమతి విభాగంలో బ్రాంచ్ మెడల్, ఎస్ ప్రణవ్ కటా విభాగంలో గోల్డ్ మెడల్ కుమతి విభాగంలో సిల్వర్ మెడల్, సర్విన్ రెడ్డి కటావిభాగంలో గోల్డ్ మెడల్, కుమిత విభాగంలో సిల్వర్ మెడల్, పి అనీఫ్ ఖాతా విభాగంలో సిల్వర్ మెడల్ కుమిటే విభాగంలో బ్రాంచ్ మెడల్, ఏం సాయి ఈశ్వర్ కటాలో బ్రాంచ్ మెడల్, ఎస్ మహమ్మద్ అజాం కటావిభాగంలో సిల్వర్ మెడల్ కుమ్మితే విభాగంలో బ్రాంచ్ మెడల్స్ సాధించడం జరిగిందని తెలిపారు. ఈ విద్యార్థులందరూ కూడా కరాటే డో ఇండియా చైర్మన్ సుమన్ తల్వార్ చేతుల మీదుగా మెడల్స్ ప్రశంసా పత్రాలు అందుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కరాటే విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వాలంటీర్లకు వందనం.. అవార్డులు ప్రదానం

**రొద్దం, మేజర్ న్యూస్ :** పెనుకొండ మార్కెట్ యార్డ్ నందు నియోజకవర్గము 5మండలాలకు సంబంధించి వాలంటీర్లకు వందనం కార్యక్రమములో వాలంటీర్లకు సేవామిత్ర, సేవారత్న, సేవావజ్ర అవార్డులు ప్రదానం చేయడం జరిగింది. సేవామిత్రకు రూ. 15000లు, సేవారత్నకు రూ. 30000లు, సేవా వజ్రకు రూ. 45000లు ప్రసంసాపత్రం, మెడల్ ప్రధానంలో శిశు సంక్షేమ శాఖా మంత్రి పెనుకొండ సమన్వయ కర్త ఉషాశ్రీ చరణ్ అవార్డులు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమములో రొద్దం మండలం వైఎస్ఆర్సిపి నాయకులు యం.పి.పి చంద్రశేఖర్, జడ్.పి.టి.సి పద్మ అక్కులప్ప, కన్వీనర్ బోయ తిమ్మయ్య, పెనుకొండ మార్కెట్ యార్డ్ ఛైర్మెన్ కలిపి శ్రీనివాసులు, యం.పి.డి.ఓ కేశవ రెడ్డి, సర్పంచులు, సోమిరెడ్డి, పరమేశ్వర యం.పి.టి.సి.లు మండల నాయకులు సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.



## పాత్రికేయులపై దాడి చేయడం నీచమైన చర్య

**- ఖండించిన తెదేపా నేత చల్లా శ్రీనివాసులు**



**బత్తలపల్లి,మేజర్ న్యూస్:** విధి నిర్వహణలో ఫోటోలు తీస్తున్న పాత్రికేయుడు శ్రీ కృష్ణపై వైసీపీ గూండాలు దాడి చేయడం నీచమైన చర్యని ధర్మవరం నియోజకవర్గం తెలుగు రైతు అధ్యక్షుడు చల్లా శ్రీనివాసులు ఖండించారు. సోమవారం ఆయన బత్తలపల్లిలోని విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సభలో ఫోటోలు తీస్తుండగా వైకాపాకు చెందిన కొందరు జీర్ణించుకోలేక వివక్షణారహితంగా దాడి చేయడం ఎంతవరకు సబబు అన్నారు. సీఎం జగన్ ఆ పత్రిక ఫోటోగ్రాఫర్ శ్రీకృష్ణకు క్షమాపణలు చెప్పాలన్నారు. ముదిగుబ్బ బాబు రైతు రాష్ట్ర కార్యదర్శి, చల్లా శ్రీనివాసులు రైతు అధ్యక్షుడు, జక్కంపుటి నాగభూషణం, రామాపురం కేశవ, తెలుగు యూత్ మోహన, లక్ష్మీనారాయణ, సంఘాల సూరి,తదితరులు పాల్గొన్నారు.

## పత్రికా విలేకరులపై దాడులు హేయమైన చర్య



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** రాప్తాడు నియోజకవర్గం కేంద్రంలో నిన్నటిదినం జరిగిన సిద్ధం భహిరంగ సభ కవరేజ్ కోసం వెళ్లిన ఆంధ్రజ్యోతి జిల్లా ఫోటోగ్రాఫర్ శ్రీకృష్ణ పై వందలమంది వైసీపీ అల్లరి మూకల దాడిలో తీవ్రంగా గాయపడిన సంఘటన చోటు చేసుకుందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవితమ్మ పేర్కొన్నారు. జరిగిన దాడిని నిరసిస్తూ తెలుగుదేశం పార్టీ, బిజెపి, సిపిఐ, సిపిఎం ప్రింట్ అండ్ ఎలక్ట్రాన్ మీడియా విలేకరుల మరియు వివిధ సంఘాలతో కలిసి నిరసన చేస్తూ పత్రిక విలేకరుల దాడిపై దాడిని తీవ్రంగా ఖండిస్తూ దాడి చేసిన వారిని వెంటనే శిక్షించాలని భవిష్యత్తులో ఇలాంటి పునరావృతం కాకుండా చూడాలని సవితమ్మ పెనుకొండ సబ్ కలెక్టర్ కార్యాలయంలోని డిఏఓకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, బీజేపీ, సీపీఐ, సీపీఎం, ప్రింట్ అండ్ఎలక్ట్రానిక్, వివిధ ప్రజా సంఘాల నేతలు తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీ నాయకుడు మృతి

**-నివాళులర్పించిన వైసిపి నాయకులు**



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండలంలోని కొనతట్టు పల్లి గ్రామానికి చెందిన వైఎస్సార్ సీపీ మైనార్టీ నాయకుడు పీరూ సాబ్ (75) సోమవారం మృతి చెందారు. ఆదివారం అనంతపురంలో జరిగిన సిద్ధం కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. హఠాత్తుగా ఇంట్లో ఆయన మరణించారు. విషయం తెలుసుకున్న వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ నారాయణ రెడ్డి, సచివాలయ కన్వీనర్ సూరి, స్థానిక నాయకులు ప్రతాప్ రెడ్డి, వెంకట రామిరెడ్డి లు ఆయన మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళి అర్పించారు.

## వైకాపా నుండి తెదేపాలోకి చేరిక



**చెన్నేకొత్తపల్లి, మేజర్ న్యూస్ :** మండలంలోని నాగసముద్రం గ్రామానికి చెందిన టప్పాల చంద్ర సోమవారం నాడు అనంతపురం క్యాంప్ కార్యాలయంలో పరిటాల సునీత ఆధ్వర్యంలో వైకాపా నుంచి తెదేపాలోకి చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎల్ నారాయణ చౌదరి , మండల తెదేపా నాయకులు పాల్గొన్నారు.

## వాలంటీర్ల సేవలు మరువలేనివి

**-వాలంటీర్లకు వందనం కార్యక్రమంలో మంత్రి ఉషాశ్రీచరణ్**



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను నేరుగా ప్రజలకు అందించడంలో వాలంటీర్ల పాత్ర కీలకమని, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి. పెనుకొండ నియోజకవర్గ వైఎస్సార్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఉషాశ్రీచరణ్ అన్నారు. సోమవారం పెనుకొండ పట్టణంలోనీ స్థానిక మార్కెట్ యార్డ్లో నిర్వహించిన వాలంటీర్లకు వందనం కార్యక్రమంలో మంత్రి వర్యులు ఉషాశ్రీచరణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మ్యానిఫెస్టోలో ఇచ్చిన అన్ని వాగ్దానాలను మాట తప్పకుండా అమలుచేస్తున్న మనందరి ప్రియతమ నేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. జగనన్న హాయంలో పేదలకు అన్ని రకాల సేవలు వస్తుంటే చంద్రబాబు ఓర్వడం లేదని, అలాంటి వారికి రానున్న ఎన్నికల్లో మళ్లీ తగిన బుద్ది చెప్పాలని కోరారు. కరోనా వారియర్లుగా, ప్రభుత్వ పథకాలకు ప్రజలకు మధ్య వారధిలా ఎంతో గుర్తింపు అందుకున్న వాలంటీర్లకు సన్మానం చేయడం సంతోషంగా ఉందని అంటూ సేవా మిత్ర, సేవా వజ్ర, సేవా రత్న అవార్డులను అందించి ఘనంగా సత్కరించి, మరింత మెరుగ్గా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మంత్రి వర్యుల వెంట స్థానిక నాయకులు, వాలంటీర్లు, అధికారులు పాల్గొన్నారు.

# ఫోటో(గ్రాఫర్ కృష్ణపై దాడికి పాల్పడిన వారిపై చర్యలు చేపట్టాలి



పుట్టపర్తి మేజర్ న్యూస్: ఆదివారం రాప్తాడు సమీపంలో జరిగిన సిద్ధం బహిరంగ సభలో ఫోటో(గ్రాఫర్ కృష్ణ పై దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ అరుణ్ బాబుకు పాత్రికేయులు వినతి పత్రం అందజేశారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో స్పందన గ్రీవెన్స్ కార్యక్రమంలో భాగంగా సత్య సాయి జిల్లా కేంద్రానికి చెందిన పాత్రికేయులు కలెక్టర్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. విధి నిర్వహణలో ఉన్న ఫోటో(గ్రాఫర్ కిష్టా పై అల్లరి మూకలు విచక్షణ రహితంగా దాడులు చేసి గాయపరిచారని , ఈ ఘటనపై పోలీసులు ఇంతవరకు ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం శోచనీయమన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఫోటో(గ్రాఫర్ పై దాడికి పాల్పడ్డ వారిపై కేసులు నమోదు చేసి భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని కోరారు.

# సేవలు గుర్తించి పార్టీ చిహ్నం బహూకరణ



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ అధిష్టానం సూచన మేరకు సోషల్ మీడి యా ద్వారా తెలుగు దేశం పార్టీ సేవలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లినందుకు మండలంలోని కొండక మర్లకు చెందిన ఐటిడి పి నియోజకవర్గ ఉపా ధ్యక్షులు పొగాకు షన్వాజ్ కు కేంద్ర తెలుగు దేశం పార్టీ కార్యాలయం పార్టీ గుర్తు సైకిల్ ను సోమ వారం మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి చేతులమీదుగా పుట్ట పర్తిలో బహుకరిం చారు. సోషల్ మీడి యా ద్వారా తెలుగు దేశం పార్టీ చేస్తున్న సేవలను మరింత వేగవంతం చేయాలని, ఆయన అభినందించారు. ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ నాయకులు, ఆర్ఎంపీ జాకీర్ హుస్సేన్, అమడగూరు మండల కన్వీనర్ గోపాల్ రెడ్డి, మాజీ కోఆప్షన్ సభ్యు లు నిజాం వలి, చవట కృష్ణయ్య, నారపరెడ్డి, గండికోట ఇర్షాద్ , పలువురు న్నారు.

# ఉరివేసుకొని వ్యక్తి ఆత్మహత్య



నల్లమాడ, మేజర్ న్యూస్:మండలంలోని చౌట కుంటపల్లి గ్రామ సమీ పాన మామిడి చెట్టుకు ఓడిసి మండలం కొండ కమర్లకు చెందిన బావ ఫక్రుద్దీన్ (24) ఉరివేసుకొని ఆత్మహ త్య చేసుకున్నాడు. ఆత్మహత్యకు పాల్పడిన విషయాన్ని పోలీసులు కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. ఆత్మహత్యకు గల పోలీసుల దర్యాప్తులో తేలాల్సి ఉంది.

# ఫోటో జర్నలిస్టుపై దాడిని ఖండించిన టీడిపి నాయకులు



నల్లమాడ, మేజర్ న్యూస్ :మండలం నల్లమడలో గల తెలుగుదేశం పార్టీ నాయకులు బుట్టి నాగభూషణ్ నాయుడు నివాసంలో విలేక రుల సమావేశం ఏర్పా టు చేయడం జరిగింది. ఈ సమావేశంలో డాక్టర్ బుట్టి నాగభూషణం నాయుడు, పల్లపు శ్రీరాములు మాట్లాడుతూ విధిని ర్వహణలో భాగంగా ముఖ్యమంత్రి సభలో ఫోటోలు తీస్తున్న ఏబీఎన్ ఫోటో(గ్రాఫర్ శ్రీ కృష్ణ పై దాడిచేయడం అమానుషమన్నారు. ఇది పిరికిపంద చర్య అని, ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నాం మనీ వైసీపీ కార్యక ర్తలు అమానుషంగా దాడిచేయడం పద్ధ తికాదన్నారు. జర్న లిస్టులపై దాడులను ఏమాత్రం ఉపేక్షించ రాదని, దాడులకు పాల్పడ్డిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరా వృతం కాకుండా చూడాల్సిన బాధ్యత పోలీసులపై ఉంద న్నారు. ఈ కార్య క్రమంలో కే.చెన్న కేశవ, ఎన్ దొడ్డప్ప, దుద్దుకుంట శ్రీనివాస్ రెడ్డి ,ఎస్సీ మండల అధ్యక్షులు రవి కుమా ర్ ,పుట్ల రవీంద్ర , ఐటీ డీపీ కే కిరణ్ కుమార్ నాయకులు, కార్యక ర్తలు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్‌పై దాడి అమానుషం

## – డిప్యూటీ తహసిల్దార్‌కు వినపత్రం అందజేసిన విలేకరులు

గార్లదిన్నె మేజర్ న్యూస్ : రాప్తాడులో జరిగిన సిద్ధం సభలో ఆంధ్రజ్యోతి ఫొటో జర్నలిస్ట్ కృష్ణపై జరిగిన దాడి అమానుషమనీ, వెంటనే నిందితులను అరెస్ట్ చేసి శిక్షించాలని గార్లదిన్నె మండలంలోని జర్నలిస్ట్ లు డిమాండ్ చేశారు. దాడికి పాల్పడ్డ వారిపై కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని కోరుతూ గార్లదిన్నె డిప్యూటీ తహసిల్దార్ విజయ్కు కుమార్ కీ వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రజ్యోతి శివ, సూర్య దినపత్రిక కృష్ణయ్య, నేటి వార్త గోవింద్ రెడ్డి, వార్త దినపత్రిక ఓబులేష్, ప్రజాశక్తి ఆది,మనం దినపత్రిక నంద తదితరులు పాల్గొన్నారు.



# ఫోటో విలేఖరి కృష్ణపై దాడి బాధాకరం..

## – సిడబ్ల్యుసి సభ్యులు డాక్టర్ నీలకంఠాపురం రఘువీరా రెడ్డి



మడకశిర మేజర్ న్యూస్ : అధికార పార్టీ నేతృత్వంలో రాప్తాడు వద్ద ఏర్పాటుచేసిన సిద్దం కార్యక్రమంలో సాక్షాత్తు ముఖ్యమంత్రి జగన్ ప్రసంగి స్తున్న బహిరంగ సభకు చేరువలో విధి నిర్వహణలో ఉన్న ఆంధ్రజ్యోతి ఫోటో విలేఖరి శ్రీకృష్ణపై అల్లరి మూకలు ఆదివారం అమానుషంగా దాడి చేయడాన్ని తాను తొలుత తీవ్రంగా ఖండిస్తున్నాని సిడబ్ల్యూసి సభ్యులు డాక్టర్ నీలకంఠాపురం రఘువీరారెడ్డి పేర్కొన్నారు. శ్రీకృష్ణ పై దాడి జరిగిన సమాచారాన్ని తెలుసుకున్న ఆయన సోమవారం పట్టణంలోని శ్రీ నీలకంటేశ్వర శీతల గడ్డంగి ఆవరణంలో విలేకరులసమావేశంఏర్పాటు దాడి సంఘటనను తప్ప పట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఇలాంటి సంఘటన చోటు చేసుకోవడం సరైనదికాదన్నా రు.దురదృష్టకర మైన విషయం ఏమిటంటే వివిధ పత్రికా, ఎలక్ట్రానిక్ మీడియా యాజమాన్యాలు ఆయా పార్టీలకు అనుకూలం గా ఉండొచ్చు కానీ ఆయా యాజమాన్యాల విధివిధానాల ఆదేశంపైనే విలేకరులు పనిచేస్తుంటారని ఆయన తెలిపారు.ఉదాహరణకు సాక్షి పత్రిక జగన్ కు,ఆంధ్రజ్యోతి తెలుగుదేశం పార్టీకి అనుకూలంగా యాజమాన్యాలు సాన్నిహిత్యంగా ఉంటుండడం జగమెరిగిన సత్యం అన్నారు. అంతమాత్రాన అందులోను నెల జీతం కోసం పనిచేసే విలేకరులపై ముఖ్యంగా విలేకరి వృత్తినే జీవనధారంగా చేసుకొని ఆధారపడి బతుకుతున్న వారిపై దాడికి పాల్పడడం దిగజారుడు తనంగా అభివర్ణించారు. ఎవరైతే విలేకరి శ్రీకృష్ణపై దాడులకు పాల్పడ్డారో వారందరిపై ఏ మాత్రం అశ్రద్ధ చూపకుండా వెంటనే పోలీస్ యంత్రాంగం కేసు నమోదు చేసి చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ఈ సంధర్భంగాఆయనడిమాండ్ చేశారు. అదే విధంగా సాక్షాత్తు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి దాడికి గురైన బాధితుడు శ్రీకృష్ణకు వెంటనే క్షమాపణ చెప్పాలని హితవు కోరారు.దీంతోపాటు బాధితుడికి వైద్య సేవల నిమిత్తం వ్యయాన్నంతా జగన్ పార్టీ వైకాపాయే భరించాలని ఆయన సూచించారు.ఈ సమావే శంలో మాజీ ఎమ్మెల్యే సుధాకర్ గ్రామీణ కన్వీనర్ మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.

# సిద్ధం సభలో జర్నలిస్టుపై దాడి దుర్మార్గం

## – తహసిల్దార్ కార్యాలయం ఎదుట జర్నలిస్టుల ధర్నా



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : సమాజంలో నాల్గవ స్తంభంగా ఉన్న మీడి యా వ్యవస్థపై దాడు లు దుర్మార్గమని జర్న లిస్టులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మండ లంలోని పాత్రికేయులు స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి నిరసన తెలిపారు. డిప్యూటీ తాసిల్దార్ జాకీర్, ఎస్సై వంశీ కృష్ణకు వినతి పత్రాలు అందజేశారు. ఈ సం దర్భంగా పలువురు మాట్లాడుతూ ఉమ్మడి అనంతపురం జిల్లాలో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నిర్వహించిన సిద్ధం సభకు విధి నిర్వ హణ లో ఉన్న ఆంధ్రజ్యోతి జిల్లా ఫోటో(గ్రాఫర్ కృష్ణ పై కొందరు వైకాపా నాయకులు తీవ్రంగా దాడి చేయడం హేమ మైన చర్య అని మండి పడ్డారు. పత్రికా స్వేచ్ఛను హరింపజేసే వంటి వారిపై చర్యలు తీసుకోవాలని ఇటువంటి దాడులు పునరావతం కాకుండా చూడాలని ఫోటో(గ్రాఫర్ కృష్ణ పై దాడి చేసిన వారిని పట్టుకొని కఠినంగా శిక్షించాలని వారు. ఈ సందర్భంగా కోరారు జర్నలిస్టులు వినతి పత్రం అంద జేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మన్న (సూర్య), షేక్ షాజహాన్ (ఆంధ్ర జ్యోతి), గోపీనాథ్ రెడ్డి (టీవీ5),రంగారెడ్డి (ఆంధ్రప్రభ ),శ్రీనివాసులు (వార్త ), చంద్రశేఖర్ రెడ్డి (మనం), ఆది మూర్తి ( విశాలాంధ్ర ), మొమీన్.ఫ యాజ్ (ప్రజాశక్తి )రంగప్ప( అనంత భూమి) మౌలా (మహా న్యూస్) మహబూబ్ బాషా (బి ఆర్ కె న్యూస్), భుజంగరావు (సివిఆర్ న్యూస్), చందు (రాజ్ న్యూస్), ఆనంద్ (అనంత జనశక్తి ), అయ్యప్ప (ధర్మపోరు), జయ చంద్ర రాజు (వజ్ర భారతి), నరసింహులు( అక్షర), పచ్చర్ల ఆంజనేయులు నాయుడు (విజయ్ స్వప్నం), లక్ష్మీపతి (అనంత ఫోకస్ ), మీడియా ప్రతినిధులు పలువురు పాల్గొన్నారు.

# మానస ధార సేవా సంస్థ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

**కదిరి, మేజర్ న్యూస్ :** కదిరి రూరల్ పరిధిలోని కుమ్మర వాండ్ల పల్లిలో ఉన్న స్పేస్ జూనియర్ కళాశాలలో సోమవారం మానస ధార సేవా సంస్థ వ్యవ స్థాపకులు, హరీష్ స్కూల్స్ అడ్వైజర్ యం.యస్. ప్రశాంత్ ఆధ్వర్యంలో ఉచిత రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. కదిరి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి బ్లడ్ బ్యాంక్ మెడి కల్ అధికారిని డాక్టర్ శ్రీవాణి, వైద్య సిబ్బంది ఆరోగ్య పరీక్షలు చేసి, ఎటువంటి సమస్యలు లేనివారితో రక్తదానం చేయించారు. ఈ సందర్భంగా యం.య స్. ప్రశాంత్ మాట్లా డుతూ తమ తల్లి పద్మా



శ్రీనివాస్ జయం తి సందర్భంగా ఇండి యన్ రెడ్ క్రాస్, కదిరి వారి సహకారంతో, స్పేస్ పూర్వ విద్యార్థుల సౌజన్యంతో ఈ రక్తదాన శిబిరం ఏర్పాటు చేశామన్నారు. మానస ధార సేవా సంస్థ ద్వారా ఇప్పటికే ఎన్నో సేవా కార్యక్రమాలు చేశామని, భవిష్యత్తులో కూడా మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడ తామని చెప్పారు. ఈ శిబిరంలో దాదాపు వంద మంది రక్తదానం చేశారని, వారందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నామని తెలిపారు. అత్యవసర సమయాల్లో రక్తం దొరక్క ఎంతో మంది రోగులు ప్రాణాలు కోల్పోతు న్నారని, అందువల్ల ప్రతి ఒక్కరూ స్వచ్ఛం దంగా ముందుకొచ్చి రక్తదానం చేయాలని కోరారు. అనంతరం రక్తదానం చేసిన వారికి సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఈ కార్య క్రమంలో కళాశాల అధ్యాపకులు, వైద్య సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎస్ఐగా మక్బుల్ బాష బాధ్యతలు స్వీకరణ



అమడగూరు, మేజర్ న్యూస్ :మండల పోలీస్ స్టేషన్ ఎస్ఐ గా మక్బూల్ బాషా సోమవారం బాధ్యతలు స్వీకరించారు. తొలుత స్టేషన్ సిబ్బంది నూతన ఎస్సైకి పుష్ప గుచ్చాలు అందజేసి స్వాగతం పలికారు. ఈ సంద ర్భంగా ఎస్సై మక్బూల్ బాషా మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతలపై ప్రత్యేక దృష్టిసారించి శాంతి భద్రతలను కాపాడుతానన్నారు. అలాగే కర్ణాటక సరిహద్దు మండలమైన ఆమడ గూరు మండలంలో కర్ణాటక మద్యం, గు ట్కా తదితర వాటిపై ప్రత్యేక నిఘా ఉంచి వాటిని అరికట్టేందుకు కృషి చేస్తానన్నారు. అలాగే ఎన్నికల సంద ర్భంగా ఎవరైనా గ్రామాలలో అల్లర్లకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసు కుంటామన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది ఆదినారాయణ, భా స్కర్, చంద్రహాస్, రత్నాకర్ తదితరులు ఉన్నారు.

# విశ్రాంత కో-ఆపరేటివ్ సబ్ రిజిస్టర్ మృతి

కదిరి, మేజర్ న్యూస్ : కదిరి పట్టణానికి చెంది న విశ్రాంతి కోఆప రేటివ్ సబ్ రిజిస్టర్ బాబా ఫక్రుద్దీన్ సోమ వారం గుండె పాటు గురై మృతి చెందారు. ఐదు రోజుల క్రితం బాబా ఫక్రుద్దీన్ కుమారుడు పారుక్ (టిటు) అకస్మాత్తుగా మృతి చెందారు. అంత లోనే తండ్రి బాబా మృతి చెందడంతో ఆ కుటుంబంలో తీవ్ర విషాదం నింపింది. ఆయన మృతి పై పలువురు నివాళు లర్పించారు.



# రాప్తాడు నుంచి తిరుగు ప్రయాణంలో వినతులు స్వీకరించిన ముఖ్యమంత్రి

- పలువురు బాధితులు తమ సమస్యల పరిష్కారం నిమిత్తం ముఖ్యమంత్రికి వినతి పత్రాలు అందజేత
- సత్వరమే ప్రభుత్వం తరపున సాయం చేయాలని జిల్లా కలెక్టర్‌కు ఆదేశాలు జారీ చేసిన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి
- ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఇద్దరికి ఆర్థిక సహాయం అందించిన జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి.

**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి ఆదివారం అనంతపురం జిల్లాలోని రాప్తాడు పర్యటనలో భాగంగా రాప్తాడు వద్ద ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ లో ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. వివిధ వర్గాల ప్రజల నుండి వినతుల్ని స్వీకరిస్తూ వారు చెప్పే మాటలను శ్రద్ధగా ఆలకించి వారి సమస్యల పరిష్కారంపై తక్షణమే స్పందించారు.వెంటనే ప్రభుత్వం తరపున బాధితులకు సాయం చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమికి ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు సోమవారం అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో ఇద్దరు బాధితులకు చెక్కులను జిల్లా కలెక్టర్ అందజేశారు.అనంతపురం నగరం లోని కమలానగర్ కు చెందిన పర్లపాటి సుజాత మాట్లాడుతూ తన భర్త చనిపోయాడని, తన ఇద్దరు పిల్లలు, తనకు ఆరోగ్య పరిస్థితి బాగాలేదని, ఆర్థిక సహాయం అందించాలని ముఖ్యమంత్రిని అభ్యర్థించింది. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు బాధితురాలు పర్లపాటి సుజాతకు 2 లక్షల రూపాయల చెక్ ను జిల్లా కలెక్టర్ అందజేశారు. అలాగే సుజాతకు ఇంటి పట్టా ఇవ్వాలని, ఆరోగ్యశ్రీ కార్డు అందించాలని, పింఛన్ మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని ఆయా శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అనంతపురం రూరల్ లోని విద్యారణ్య నగర్ కు చెందిన రాచూరి ఝాన్సీ మాట్లాడుతూ



తాను వికలాంగురాలినని, తనకు ఆర్థిక సాయం చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రిని అభ్యర్థించింది. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు బాధితురాలు రాచూరి ఝాన్సీకి 1 లక్ష రూపాయల చెక్కును జిల్లా కలెక్టర్ ఆదేశాలతో డిఆర్ఓ జి.రామకృష్ణారెడ్డి అందజేశారు. బాధితురాలికి ఆరోగ్యశ్రీ కార్డు అందించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు బాధితులకు ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం అందించడం జరిగిందన్నారు. ప్రభుత్వం అందించిన ఆర్థిక సహాయాన్ని ఉపయోగించుకోవాలని బాధితులకు సూచించారు. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ తమ సమస్యను చెప్పుకున్న వెంటనే తమను ఆదుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి నరసింహారెడ్డి, జిల్లా ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ డా.కిరణ్ కుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 6301107116

# గ్రామ, వార్డు వాలంటీర్లకు సేవా పురస్కారాలు

**శింగనమల మేజర్ న్యూస్:** శింగనమల మండలంలోని సలకం చెరువు గ్రామంలో నూతనంగా నిర్మించిన రైతు భరోసా కేంద్రం భవనాల ప్రారంభోత్సవం సోమవారం నిర్వహించారు. ఉమ్మడి అనంతపురము జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ , రాష్ట్ర విద్యా శాఖ సలహాదారులు ఆలూరు సాంబ శివా రెడ్డి శింగనమల నియోజక వర్గ సమన్వయకర్త యం.వీరాంజనేయులు హాజరయ్యారు. అనంతరం శింగనమల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన వాలంటీర్లకు వందనం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ గ్రామ సచివాలయ వ్యవస్థల ద్వారా గ్రామ స్వరాజ్యాన్ని ప్రజలకు అందించి సచివాలయాలకు ప్రజలకు అనుసంధానంగా వాలంటీర్ వ్యవస్థ ఏర్పాటు చేసి ప్రజల వద్దకు సుపరిపాలన అందించిన ఘనత సీఎం వైఎస్ జగన్ కు దక్కుతుంది అన్నారు. రైతన్నలకు విత్తనం నుండి విక్రయం వరకు సేవలను సచివాలయ పరిధిలో రైతు భరోసా కేంద్రాల ద్వారా అందిస్తున్న



ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్ జగన్ మోహన్ రెడ్డి కి దక్కుతుందని కొనియాడారు. తదనంతరం ఉత్తమ సేవ కనపరచిన వాలంటీర్లను శాలువా కప్పి ప్రశంసాపత్ర, మెడల్స్‌తో సత్కరిస్తూ అవార్డు గ్రహీతలకు అభినందనలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో నాటక అకాడమీ చైర్ పర్సన్ ఎ.డి.సి.సి బ్యాంక్ చైర్ పర్సన్ స్థానిక సర్పంచు స్థానిక ప్రజా ప్రతినిధులు వై.యస్.ఆర్.సి.పి సీనియర్ నాయకులు కార్యకర్తలు మండల స్థాయి అధికారులు సచివాలయ సిబ్బంది , వాలంటీర్లు పాల్గొన్నారు.



# ఘనంగా శివలింగ, నవగ్రహాల ప్రతిష్ఠ

శింగనమల మేజర్ న్యూస్ : శింగనమల మండల పరిధిలోని మట్లగొంది రామయ్య తాత దేవాలయంలో శివలింగం, నవగ్రహాల ప్రతిష్ఠ, పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం శింగనమల మండల పరిధిలోని మట్లగోంది గ్రామంలో రామయ్య తాత దేవాలయం నందు సోమవారం శివలింగం ,నవగ్రహాల ప్రతిష్ఠ అంగరంగ వైభవంగా నిర్వహించారు హెూమం ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారిని ప్రతిష్ఠ స్థాపించారు అనంతరం భక్తులకు ప్రజలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు .ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తాదులు పాల్గొన్నారు.

# ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి

లేపాక్షి మేజర్ న్యూస్: మండల కేంద్రంమైన లేపాక్షిలో శివాజీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా లేపాక్షి వీరభద్ర ఆలయం నుండి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు.చత్రపతి శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి బిజెపి జిల్లా అధ్యక్షుడు జిఎం శేఖర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సెంట్రల్ సిల్క్ బోర్డ్ మెంబర్ రమేష్ రెడ్డి, చారుకీర్తి, చలపతి,మహిళా మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు భాగ్యలక్ష్మి, ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చత్రపతి శివాజీ హిందూ రాజ్య నిర్మాణానికి నిరంతర కృషి చేశారన్నారు. హిందూ ధర్మ పరిరక్షణకు తన ప్రాణాన్ని త్యాగం చేసిన మహా ఘనుడని కీర్తించారు. అనంతరం శివాజీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో లేపాక్షి బిజెపి మండల కన్వీనర్ నరసింహమూర్తి, హిందూపురం పార్లమెంట్ విశ్వకర్మ కోఆర్డినేటర్ కే ఎల్ బద్రి,శివాజీ యువజన సంఘం సభ్యులు రాజు, చంద్రశేఖర్, శ్రావణ్ కుమార్, పవన్, నాగభూషణ, చంద్రశేఖర్, అమర్, హిందూపురం బిజెపి అధ్యక్షులు కరణం నగేష్,రూరల్ అధ్యక్షులు చక్రపాణి రెడ్డి, నాయకులు రవి తదితరులు పాల్గొన్నారు.



# ఫోటోగ్రాఫర్‌పై దాడి చేసిన వారి మీద కేసు నమోదు చేశాం

## - జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ శ్రీకృష్ణ పై దాడి చేసిన వారి మీద కేసు నమోదు చేశామని జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ తెలిపారు. దాడి చేసిన వారి పై చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఇందులో పోలీసుల నిర్లక్ష్యం ఉందన్న ఆరోపణల మీద అడిషనల్ ఎస్పీ స్థాయి అధికారులతో ఎంక్వయిరీ చేస్తామని ఆయన తెలిపారు. పోలీస్ సిబ్బంది నిర్లక్ష్యం ఉంటే వారిపై కూడా చర్యలు ఉంటాయి అని అన్నారు. ఉరవకొండలో పత్రికా విలేకరులపై జరిగిన దాడి మీద కూడా వెంటనే చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఆ ఘటనలో 15 మందిని అరెస్టు చేసి.. బైండోవర్ చేశామన్నారు. పత్రికా విలేకరుల రక్షణ మా బాధ్యత...వారు స్వేచ్ఛగా విధులు నిర్వహించుకునేందుకు ఖచ్చితంగా సహకరిస్తాం అని అన్నారు. విలేకర్లపై ఎవరైనా దాడులు చేసే అవకాశమున్నా... బెదిరించినా వెంటనే మాకు సమాచారం చేరవేయండి... ముందస్తు చర్యలు తీసుకుంటాం అని తెలిపారు.



# ప్రమాదకరంగా ఉన్న గదులు కూల్చివేత

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : ముదిగుబ్బ పాత ఊరులోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల గదులు శిథిలావస్థకు చేరి కూలిపోవడానికి సిద్ధంగా ఉండగా, ప్రమాద భరితంగా మారడంతో సోమ వారం స్థానికుల సహ కారంతో జెసిబి తో గదులను కూల్చి వేసి నట్లు ఎంఈఓ ఎంఈఓ రమణప్ప తెలిపారు. సుమారు నాలుగు దశాబ్దాల క్రితం పాత ఊరులోని విద్యార్థుల సౌకర్యార్థం నిర్మించిన పాఠశాల తరగతి గదులు విని యోగించకపోవడంతో శిథిలావస్థకు చేరడం తో వాటిని వినియోగిం చడం లేదని, వాటిలో అపరిశుభ్రత పెరిగి విషపు పురుగులు సంచరించడం, గోడలు కూలడానికి సిద్ధంగా ఉండడంతో పాఠశా లలోని విద్యార్థుల కు ప్రమాదం జరిగే అవ కాశాలు ఉన్నట్లు గుర్తిం చి ముందు జాగ్రత్త చర్యగా స్థానికుల సహకారంతో వాటిని తొలగించి విద్యార్థులు వినియోగించుకునేలా క్రీడామైదానంగా సిద్ధం చేశామని ఆయన తెలిపారు.



# ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని సాలే వీధిలో గల స్వకుల సాలే సమాజము, అంబా భవాని దేవస్థానంలో చత్రపతి శివాజీ మహారాజ్ వారి 397 వ జయంతి వేడుకలను ఘనంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించామని ఆలయ కమిటీ అధ్యక్షులు గంగాధర్, కార్యదర్శి మరాఠా జాదవ్ హరి, గౌరవాధ్యక్షులు సర్వోతే కృష్ణమూర్తి, కే హెచ్. రాజా, కె హెచ్ జగదీష్, సహాయ కార్యదర్శి నాగరాజు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ వేడుకలు స్వ కుల సాలే సమాజం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని, మా ఆహ్వానాన్ని మన్నించి, జయంతి ఉత్సవాలకు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేసిన వారందరికీ కూడా కృతజ్ఞతలు తెలియజేశారు.జ్యోతి ప్రజ్వలను 15వ వార్డు కౌన్సిలర్ కుండా చౌదయ్య, స్వకల సాలె మహిళా సంఘ అధ్యక్షురాలు గాయక్వాడే చంద్రకళ భావించగా, తదుపరి చత్రపతి శివాజీ చిత్రపటం ఆవిష్కరణను మాజీ మున్సిపల్ కోఆప్షన్ నెంబర్ కేహెచ్, ప్రకాష్, అనిల్ కదం, గంగాధర, వెంకటేశులు, కృష్ణమూర్తిలచే వారు నిర్వహించారని తెలిపారు. తదుపరి శివాజీ చిత్రపటంతో గ్రామోత్సవంతో పాటు మండల పరిధిలోని గొట్లురులో ఉన్న విగ్రహానికి క్షీరాభిషేకము, పుష్పాలంకరణ గావించడం జరిగిందన్నారు. అనంతరం అనాధాశ్రమంలోని వృద్ధులకు అన్నదాన కార్యక్రమాన్ని కూడా నిర్వహించినందుకు సంతోషాన్ని వ్యక్తం చేశారు. తదుపరి ఆశ్రమ నిర్వాహకులు ప్రఫుల్ల చంద్ర శివాజీ నిర్వాహకులకు కృతజ్ఞతలను తెలియజేశారు.

## అక్కంపల్లిలో లీగల్ క్యాంప్



**రామగిరి మేజర్ న్యూస్** టింబక్టు కలెక్టివ్ సహకారంతో ప్రతిభా సొసైటీఆధ్వర్యంలో రామగిరి మండలం అక్కంపల్లి గ్రామంలో సోమవారం లీగల్ క్యాంపు నిర్వహించడం జరిగింది. ఈ క్యాంపునకు 60 మంది దాకా వికలాంగులు మహిళలు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా సమాజంలో స్త్రీల యొక్క పాత్ర ,మేనరిక వివాహాల గురించి అవగాహన కలిగించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రతిభా సొసైటీ సీఈవో నరసింహులు ప్రతిభా సొసైటీ డైరెక్టర్ అనిత మరియు టీం సభ్యులు పాల్గొన్నారు.

## పల్స్ పోలియో కార్యక్రమంపై అవగాహన

**- డిప్యూటీ డిఎంఎల్‌హెచ్‌ఓ, మెడికల్ ఆఫీసర్**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని దర్శనమల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా కార్యకర్తలకు ఏ నిమిషములకు ఎంఎల్హెచ్పి లకు ఇతర వ్యాక్సినేటర్లకు పల్స్ పోలియోపై అవగాహన సదస్సులు నిర్వహించినట్లు పిహెచ్సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పుష్పలత, డిప్యూటీ డిఎంహెచ్వో సెల్వియా సల్మాన్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలియో వ్యాక్సిన్ ఎలా వేయాలి వ్యాక్సిన్ ఏ టెంపరేచర్లో పద్ధతి ప్రకారం ఉంచాలి హౌస్ మార్కింగ్ ఎలా వేయాలి తదితర విషయాలను వారు తెలియజేశారు. ఈ పోలియో కార్యక్రమం మార్చి మూడవ తేదీ నుండి ప్రారంభమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ కళావతి, హెల్త్ సూపర్వైజర్లు రాజశేఖర్ రెడ్డి, జై తుంబి పాల్గొన్నారు.

# జాతీయ సమైక్యత శిబిరానికి ఎంపికైన విద్యార్థులు

**- కళాశాల ప్రిన్సిపాల్ డా కె ప్రభాకర్ రెడ్డి**





**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** జాతీయ సమైక్యత శిబిరానికి కే హెచ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే ప్రభాకర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బెలగావిలోని రాణి చెన్నమ్మ యూనివర్సిటీలో ఈ నెల 20 నుంచి 26వ తేదీ వరకు కర్నాటక ప్రభుత్వం యువజన మరియు క్రీడలశాఖ, భారత ప్రభుత్వం ఆధ్వర్యంలో జరిగే జాతీయ సమైఖ్యత శిబిరానికి ధర్మవరం లోని కె.హెచ్.ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థులు చింతా నందిని, సాకే సాయి కుమా కుమార్లు (బి.ఎ. మూడవ సంవత్సరం) ఎంపికయ్యారని తెలిపారు. కళాశాలలో బీ.ఏ తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు ఈ అవకాశం లభించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. జాతీయ సమైఖ్యత శిబిరంలో ఉన్నత లక్ష్యాలను పెంచుకోవడం, ఉన్నత ఆలోచనలను అనుసరించటం, మన రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలను ఇతర రాష్ట్రాల విద్యార్థుల ముందు ప్రదర్శించే అవకాశం, సమాజ సేవ, వసుధైవ కుటుంబకం లో వ్యవహరించాలి తెలుసుకోవడంలో జాతీయ సమైక్యతా శిబిరం ఎంతగానో తోడ్పడుతుందని కొనియాడారు. అనంతరం ఆ విద్యార్థులను ప్రిన్సిపాల్ తో పాటు అధ్యాపక బోధ నేతల బృందం పాఠశాల విద్యార్థిని విద్యార్థులు అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డా. బి. గోపాల్ నాయక్, వైస్-ప్రిన్సిపాల్ డాక్టర్ త్రివేణి, ఎస్. షమీవుల్లా, డా.ఎస్.చిట్టెమ్మ, ఎ. కిరణ్ కుమార్, యం భూవ నేశ్వరి, పుష్పవతి, సౌజన్య, సరస్వతి, స్వామి, మరియు శ్రీమతి. హేమావతి తదితర అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఫోటోగ్రాఫర్‌పై దాడి చేయడం పిరికిపంద చర్య

**- కురుబ కృష్ణమూర్తి**



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** పెనుకొండ నియోజకవర్గంలోని కురుబ కృష్ణమూర్తి తన స్వగ్రామంలో విలేకరులతో మాట్లాడుతూ రాప్తాడు సిద్ధం బహిరంగ సభ అనంతరం ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ కృష్ణ పై కొంతమంది వైసిపి రౌడీ మూకలు కర్రలతో విచ్చలవిడిగా దాడి చేయడం పత్రికను హరించడమే అన్నారు. ప్రజలకు, ప్రభుత్వాలకు వారధిగా పనిచేస్తున్న పత్రిక విలేకరుల పైన దాడి చేయడం పిరికిపంద చర్యని, కత్తి కన్నా కలం విన్న పత్రికా విలేకరులను రాతల పైన ఖండించొచ్చు కానీ విలేఖరి పై దాడి చేయడం దుర్మార్గమన్నారు. విధి నిర్వహణలో ఉన్న ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ కృష్ణ పై సిద్ధం బహిరంగ సభ వద్ద కొంతమందితో వైసిపి రౌడీ మూకల ముక్కుమూడిగా దాడికి పాల్పడడం దారుణమని, ప్రజాస్వామ్యంలో పత్రిక ప్రతినిధులను స్వేచ్ఛగా నిర్భయంగా వార్తలు రాయడానికి వీలు లేకుండా పోయిందన్నారు. ఇంత అన్యాయంగా భౌతిక దాడులు జరుగుతుంటే రాష్ట్రంలో ప్రజాస్వామ్యం అపహాస్యం అవుతుందని పత్రికా సోదరులకు రక్షణ లేదు, ప్రజా ప్రతినిధులకు రక్షణ లేదు ఇక సామాన్య ప్రజల పరిస్థితి ఏంటి అంతేకాకుండా ఈ విషయంపై సమగ్ర విచారణ జరిపి మీడియా ప్రతినిధికి న్యాయం చేయాలని దీని వెనక ఎంతటి వారున్నా వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఒత్తిళ్లకు లొంగకుండా దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని భవిష్యత్తులో ఇటువంటివి పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని అలాగే పత్రికా విలేకరులకు తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని కురుబ కృష్ణమూర్తి అన్నారు.

## ఫోటోగ్రాఫర్‌పై దాడి పట్ల సర్వత్ర నిరసన



**ధర్మవరం మేజర్ న్యూస్** ఆంధ్రజ్యోతి స్టాఫ్ ఫోటోగ్రాఫర్ కృష్ణ పై వైసిపి రౌడీ మూకలు విచక్షణారహితంగా దాడి చేయడా నికి పట్ల సర్వత్ర నిరసనలు మిన్నం టాయి. సోమవారం ధర్మవరంలో పెద్ద ఎత్తున వివిధ రూపాలలో నిరసనలు వ్యక్తం చేశారు. ధర్మవ రం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున నిరసన, ర్యాలీ కార్యక్రమం నిర్వహించి వైసిపి రౌడీ మూకల దుర్నీతిని ఎండగట్టారు. పాత్రికేయులకు మద్దతుగా టిడిపి బిజెపి జనసేన ఎంఆర్పిఎస్ సిపిఐ సిపిఎం బెస్త సంఘం తదితర సంఘాలు తమ సంపూర్ణ మద్దతును తెలిపి వైసిపి రౌడీ మూకల తెలిసి దాడిని నిరసించారు. వైసిపి మూకలు చేసిన దాడి సభ్య సమాజం తలదించుకునేలా చేసిందని వారు దుయ్యబట్టారు. దాడి చేసిన వైసీపీ రౌడీలను తక్షణమే అరెస్టు చేసి అత్యాయత్నం కింద కేసు నమోదు చేయాలని పలువురు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పాత్రికేయులు రాంప్రసాద్, శ్రావణ్, జివి నారాయణ, మురళి గౌడ్, నాగభూషణ, జ్వాలా ప్రసాద్ రెడ్డి, మంజునాథ్, నాయకులు పని కుమార్, భీమనేనిప్రసాద్ నాయుడు, డిష్ రాజు, రాప్తాటి రాయల్, బెస్త శ్రీనివాసులు, బెస్త శివానంద, దొడ్డప్ప, మధు, ఎస్ హెచ్ బాషా, టిడిపి ఎస్సీసెల్ నాయకులు వరదరాజులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యంపై దాడి

**-గోనుగుంట్ల భూషణ్ ఉమ్మడి అనంతపురం జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు**



**తాడిమర్రి మేజర్ న్యూస్:** విధి నిర్వహణ భాగంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నిర్వహించిన సిద్ధం సభలో ఫోటోగ్రాఫర్ కృష్ణ. అనిల్ ఫోటోలు తీస్తుండగా వైసీపీ ముకలు దాడి చేయడం పిరికిపంద చర్యని ఉమ్మడి అనంతపురం జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు గోనుగుంట్ల భూషణ్ ఖండించారు దాడి చేసిన వారిని వెంటనే శిక్షించాలని ఇలాంటి దాడులను చూస్తూ ఊరుకోమని ప్రజలను చైతన్య పరుస్తామని గోనుగుంట్ల భూషణ్ హెచ్చరించారు

## లక్ష పాయింట్లను సాధించిన 'మన టిడిపి యాప్'



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ మన టిడిపి యాప్ ద్వారా తెలుగుదేశం పార్టీ కార్యక్రమాలను సోషల్ మీడియా ద్వారా ప్రజలకు చేరువ చేసి (100000) లక్ష పాయింట్లు సాధించిన సంద ర్భంగా జాతీయ తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి పంపిన బహుమతులను (సైకిల్) పెనుకొండ నియోజకవర్గానికి చెందిన గోరంట్ల మండలం ఆగిశం భరత్, లక్ష్మీపతి, రాఘవేంద్ర, పరిగి మండలం చెందిన జయరాంకు పెనుకొండ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శ్రీ సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బికె. పార్థసారథి అందజేశారు. ఈ కార్యక్రమంలో రవిశంకర్, సిద్ధ లింగప్ప, కేశవయ్య, చిన్న వెంకటరాముడు, బెల్లాలచెరువు చంద్ర, వేణు, జయరాం, లక్ష్మీనారాయణ రెడ్డి, గుట్టూరు నాగరాజు, ఐ టిడిపి నవీన్, సూరి, షబ్బీర్, హనుమంతుపాల్గొన్నారు.

## ఫోటో జర్నలిస్ట్ శ్రీకృష్ణ పై దాడిని ఖండిస్తూ ధర్నా



**రొద్దం, మేజర్ న్యూస్ :** రాప్తాడు సిద్ధం సభలో వీడియో కవరేజ్ చేస్తున్న ఫోటో జర్నలిస్ట్ శ్రీకృష్ణ పై జరిగిన దాడిని ఖండిస్తూ సోమవారం రొద్దం మండల పాత్రికేయులు ప్రధాన రహదారిపై ధర్నా చేపట్టారు. ఈ దాడికి పాల్పడిన వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను కోరారు. ఈ ధర్నా కార్యక్రమానికి స్థానిక టిడిపి, బిజెపి, జనసేన, పార్టీ నాయకులు, కార్యకర్తలు సంఘీభావం తెలిపారు. పాత్రికేయులపై దాడులకు పాల్పడిన వారిని అరెస్టు చేసి శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం తహాశీల్దార్ కార్యాలయానికి వెళ్లి ఎమ్మార్వో లక్ష్మీనారాయణకు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కమిటీల అధ్యక్షుడు ఈ చిన్నప్పయ్య, కన్వీనర్ నరహరి, తెలుగు యువత ఉపాధ్యక్షుడు ఈసీ హరీష్, మాజీ సర్పంచ్ అశ్వర్థ నారాయణ, చంద్రశేఖర్ నాయుడు, ఎస్ అక్బర్, చంద్రశేఖర్, సిద్ధన్న, కిష్టప్ప, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి రవిశంకర్, తిప్పేస్వామి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో రాజారెడ్డి రాజ్యాంగం అమలవుతుంది



**- గుంతకల్లు టీడీపీ శ్రేణులు**

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** ఆదివారం రాప్తాడు సిద్ధం సభలో ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ పై వైసీపీ నాయకులు చేసిన దాడిని ఖండిస్తూ సోమవారం గుంతకల్లు నియోజకవర్గం ఇంచార్జ్, మాజీ శాసనసభ్యులు శ్రీ ఆర్. జితేంద్ర గౌడ్ ఆదేశాలు మేరకు తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి బిఎస్. కృష్ణారెడ్డి, పార్లమెంట్ ఉపాధ్యక్షుడు ఆమ్లెట్ మస్తాన్ యాదవ్, బీసీ సెల్ జిల్లా కార్యదర్శి కేశప్ప, వాల్మీకి సాధికారత కమిటీ జిల్లా కార్యదర్శి తలారిమస్తానప్ప, సప్లయర్ హనుమంతు, ఎస్సీ సెల్ నాయకులు జింకల జగన్నాథ్, ఓ చంద్రన్న, మల్లేష్, పజులు, బొట్టు కులాయప్ప, మాజీ కౌన్సిలర్ లక్ష్మీనారాయణ, ఆటో కాజా, శివన్న, గిడ్డయ్య, పులికొండ, బండి లక్ష్మీదేవి, మాధవి, గుంతకల్లు టీడీపీ శ్రేణులు పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందించడం జరిగింది. రాష్ట్రంలో అంబేద్కర్ రాసిన రాజ్యాంగం అమలు కాలేదని, జగన్ రెడ్డి తాత రాజారెడ్డి రాజ్యాంగంలో అమలవుతుందని పత్రికా విలేకరుల పై దాడి చేసిన ఖండిస్తున్నామని వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తదితర నాయకులు పాల్గొన్నారు.

## పాత్రికేయులకు రక్షణ కరువు

**- పాత్రికేయులు, పార్టీ నాయకుల ఆవేదన**





**అనంతపురం, మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సిద్ధం సభకు రాప్తాడు వచ్చినందుకు వీడియో కవరేజ్ కోసం ఆంధ్రజ్యోతి టీవీ 5 పాత్రికేయులపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దాడులు చేశారని పాత్రికేయులకే రక్షణ కరువైతే ఎలా అని సోమవారం గుంతకల్లు నియోజకవర్గం పామిడి పట్టణంలో ఉన్నటువంటి పాత్రికేయులు తెలుగుదేశం పార్టీ నాయకులు తహశీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దార్ కి వినతి పత్రం సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వచ్చిన తర్వాత పాత్రికేయులపై ఎక్కడో ఒక చోట రోజుకి దాడులు చేస్తున్న ఈ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని నమ్మి ఓట్లు వేసిన ప్రజలకే అన్యాయం చేస్తున్నారని కథనాలు రాస్తున్నందున వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కొంతమంది చిల్లర వెధవలు ఇలా చేయడం చాలా సిగ్గుచేటు అన్నారు. ఇప్పటికైనా వారిని వెంటనే అరెస్టు చేసి పాత్రికేయులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు తెలుగుదేశం పార్టీ నాయకులు రాజేష్ నాయక్, పల్లె శ్రీనివాసులు, పాలెం నారాయణస్వామి, వెంకటేష్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

### ఫోటో జర్నలిస్టుపై దాడిచేసిన వారిని

## అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలి

**-డి.హిరేహాల్ మండల పత్రికా విలేకరుల ఆధ్వర్యంలో ఆందోళన**



**డి హీరేహాల్, మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా రాప్తాడు వద్ద ముఖ్యమంత్రి నిర్వహించిన సిద్ధం సభలో ఫోటో జర్నలిస్టు కృష్ణ పై విచక్షణారహితంగా దాడిచేసి హత్యాయత్నానికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని డి.హిరేహాల్ మండల పత్రికా విలేకరుల ఆధ్వర్యంలో డిమాండ్ చేశారు. కృష్ణపై దాడికి పాల్పడిన వారిని తక్షణమే అరెస్టు చేసి, కఠినంగా శిక్షించాలని కోరారు. సీపీఎం, సీపీఐ, రైతుసంఘం తదితర ప్రజాసంఘాల నాయకులతో కలిసి సోమవారం మండల కేంద్రం నందు నిరసన ర్యాలీ నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయం వద్దకు చేరుకుని ధర్నా నిర్వహించారు. తహసీల్దార్ బాల ఈశ్వర్ రెడ్డి, అనంతరం పోలీసు స్టేషన్ వద్దకు ర్యాలీగా వెళ్లి ఎస్ఐ గురుప్రసాద్ రెడ్డి కి వినతిపత్రం అందజేశారు. జర్నలిస్టులకు రక్షణ కల్పించాలని, మరోసారి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కృష్ణపై జరిగిన పాశవిక దాడిని ఖండించారు. జర్నలిస్టులకు మద్దతు ప్రకటించారు. కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు మల్లయ్య, రామాంజినేయులు, భాస్కర్, మర్రిస్వామి, సిద్దేష్ నాయక్ ప్రకాష్, శివప్రసాద్, బసవరాజు, సీపీఎం నాయకులు మల్లికార్జున, లోకేష్, తదితరులు పాల్గొన్నారు.

### జర్నలిస్టుపై దాడి చేసిన

## వారిని కఠినంగా శిక్షించాలి

**- ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ అధ్యక్షులు శివ**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ఆదివారం రాప్తాడులో ప్రభుత్వం తలపెట్టిన సిద్ధం అనే కార్యక్రమంలో న్యూస్ కవరేజ్ చేసేందుకు వెళ్లిన ఫోటోగ్రాఫర్ కృష్ణ పై దాడి చేసిన వారందరినీ కూడా వెంటనే అరెస్టు చేసి తగిన చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ అధ్యక్షులు శివ తెలిపారు. అనంతరం శివ మాట్లాడుతూ వైసీపీ అల్లరిమూకలు ఏకంగా దాడి చేసి తీవ్రంగా కృష్ణను గాయాల పాలు చేయడం సరైన పద్ధతి కాదని తెలిపారు. వైయస్సార్సీపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి జర్నలిస్టులపై వివిధ రూపాల్లో దాడులు చేస్తున్నారని వారు మండిపడ్డారు. మునుముందు ఇలాంటి ఘటనలు జరగకుండా ప్రభుత్వం గట్టి చర్యలు చేపట్టాలని లేనియెడల జిల్లా వ్యాప్తంగా విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రదీప్, రాజా, అభిరామ్, మహేష్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

**ఎస్ఎఫ్ఐ అండ్ ఏఐఎస్బి ఆధ్వర్యంలో :** ఫోటోగ్రాఫర్ కృష్ణ పై దాడి చేసిన వారందరినీ కూడా చట్టం ప్రకారం కఠినంగా శిక్షించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగార్జున, ఏఐఎస్బి జిల్లా ప్రధాన కార్యదర్శి పోతులయ్య డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం ఇచ్చి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఏఐఎస్బి జిల్లా సహాయ కార్యదర్శి సాయికిరణ్, ఏఐఎస్బి పట్టణ అధ్యక్షులు చిన్న వెంకీ, నాయకులు విజయ్, అరుణ్, నంద,రాజు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వైయస్సార్సీపిని మడతపట్టే సమయం దగ్గర్లో ఉంది

**- కురుబ కృష్ణమూర్తి**



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** పెనుకొండ నియోజకవర్గంలోని సోమవారం కురుబ కృష్ణమూర్తి తన స్వగృహంలో విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా కృష్ణమూర్తి మాట్లాడుతూ వైయస్సార్సీపి పార్టీని మడత పెట్టే రోజు దగ్గర్లోనే ఉందని వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ రెక్కలు విరిచేయడానికి జనం కసితో సిద్ధంగా ఉన్నారన్నారు. ఎవరిది అభివృద్ధి పాలనో ఎవరిది విధ్వంస పాలనో ప్రజలకు తెలుసు ఎవరి పరిపాలన స్వర్ణ యుగము ఎవరి పాలన రాతియుగము ప్రజలకు తెలుసు జగన్ సిద్ధం అని సభలు పెట్టి అశుద్ధం మాటలు చెబుతున్నాడన్నారు. 2019లో ప్రజలు ఇచ్చిన ఒక్క ఛాన్స్ జగన్ కు రాజకీయంగా చివరి చాన్స్ ఓటమి భయంతో బదిలీలు అంటూ 77మంది సిట్టింగ్ ఎమ్మెల్యేలను మడత పెట్టాడు మిగిలిన వాళ్లను 50 రోజుల్లో ఇక జనం మడత పెడతారు రాష్ట్రంలో ఏ మూల చూసినా అభివృద్ధి లేదు ఏ ఊరికి వెళ్ళినా వైసీపీ పాలనలో 5 ఏళ్ల విధ్వంసం కనిపిస్తుంది వందల కోట్ల ఖర్చు చేస్తూ అధికార దుర్వినియోగంతో సిద్ధమని సభలు పెడుతున్నాడు. దేశంలో అత్యంత ధనిక ముఖ్యమంత్రిగా మారిన జగన్ రాయలసీమలోని 52 నియోజకవర్గాల్లో ప్రయాణికులను ఇబ్బంది పెట్టి ఆర్టీసీ స్కూల్ బస్సుల్ని లాక్కొని జనాన్ని బలవంతంగా రాప్తాడు సభకు తరలించారు . టిడిపి చచ్చిన 120 సంక్షేమ పథకాలను జగన్ రెడ్డి రద్దు చేశారు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సబ్ ప్లాన్ నిధులు నిరుద్యోగ భృతి రైతు రుణమాఫీ అన్నదాత సుఖీభవ పసుపు కుంకుమ చంద్రన్న బీమా ఇలా చాలా పథకాలు రద్దు చేశారు ప్రస్తుతం రాష్ట్రంలో వైసీపీ ఎమ్మెల్యేలను మార్చాల్సిన పనిలేదని అవినీతిని ప్రోత్సహిస్తూ దాడులకు పాల్పడుతూ రాష్ట్రంలో అరాచకాలు సృష్టిస్తున్న వైసీపీ అధినేత ముఖ్యమంత్రి జగన్ ను మారిస్తే రాష్ట్రం బాగు పడుతుందని కురుబ కృష్ణమూర్తి పేర్కొన్నారు.

## ఫోటోగ్రాఫర్ పై దాడి చేయడం దుర్మార్గపు చర్య





**-దాడికి పాల్పడిన నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలి**
**-ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో ఆందోళన**

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** వైకాపా సిద్ధం సభ సాక్షిగా ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ శ్రీకృష్ణపై అధికార వైకాపా రౌడీ మూకల దాడి హేయమైన చర్యగా, అధికారాన్ని అడ్డుపెట్టుకొని వైకాపా పాలకులు, నాయకులు హింసాత్మక ధోరణలకు తెగబడటం రోజురోజుకు హెచ్చు మీరుతున్నాయని, ఇలాంటి చర్యలు ప్రజాస్వామ్య విలువలను కాలరాయడమేనని ఏపీయూడబ్ల్యూజే ఉరవకొండ డివిజన్ అధ్యక్షుడు ఆనంద్ రావ్, జిల్లా సహాయ కార్యదర్శి వడ్డే రమేష్ తెలిపారు. ఫోటో జర్నలిస్టుపై వైకాపా కార్యకర్తల దాడిని ఖండిస్తూ ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో సోమవారం ఆందోళన కార్యక్రమాన్ని చేపట్టి తమ నిరసన వ్యక్తం చేశారు. జర్నలిస్టుల నిరసన కార్యక్రమానికి సిపిఎం నాయకులు మధుసూదన్, రంగారెడ్డి, సిపిఐ నాయకులు మల్లికార్జున, తెదేపా మండల కన్వీనర్ విజయభాస్కర్, కార్యదర్శి జంగడి గోవిందు తమ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు నిందితులను తక్షణమే అరెస్టు చేసి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. అధికార వైకాపా ప్రోద్బలంతో పార్టీ రౌడీ మూకలు రెచ్చిపోతున్నారని, ఇటీవలే జర్నలిస్టులపై విచక్షణారహితంగా దాడులకు పాల్పడడమే ఎందుకు నిదర్శనమని జర్నలిస్టులు విమర్శించారు. ప్రజాస్వామ్యానికి మూలస్తంభమైన జర్నలిజంపై దాడి చేయడం అంటే ప్రజాస్వామ్య విలువలను తొక్కి పెట్టడమేనని గుర్తు చేశారు. జర్నలిస్టులు తమ వృత్తిలో భాగంగా విధులు నిర్వహిస్తుంటారని, అలాంటి వారిపై హింసాత్మక, పాశవికంగా భౌతిక దాడులు చేయడం సరియైన విధానం కాదని సూచించారు. ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ప్రశ్నించే హక్కు ప్రతి పౌరునికి ఉందని, అలాంటిది హక్కులను కాల రాయడం వైకాపా నియంతృత్వ పోకడలకు నిదర్శనమని దుయ్యబట్టారు. అధికార వైకాపా ఇప్పటికైనా తమ పద్ధతులు మార్చుకోవాలని, లేదంటే ప్రజా క్షేత్రంలో ప్రభుత్వానికి తిరుగుబాటు తప్పదని నాయకులు హెచ్చరించారు. ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ పై భౌతిక దాడికి పాల్పడిన నిందితులను పోలీసులు వెంటనే తమ అదుపులోకి తీసుకొని, వారిపై కఠినమైన కేసులు నమోదు చేయాలని ఉరవకొండ డివిజన్ ఏపీయూడబ్ల్యూజే డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మీడియా ప్రతినిధులు అబ్దుల్ గఫూర్, అమరేష్, షేక్షావలి, నాగరాజు, రాంబాబు, వెంకటేశులు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షునిగా ఎన్నికైన రాయల్ వెంకటేశంను సన్మానించిన ఉపాధ్యాయ బృందం



**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** ఉద్యోగ ఉపాధ్యాయ సంఘం అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తూ సమస్యల పట్ల స్పందించే విధానం ఆయన కార్యనిర్వాహక దక్షతను గుర్తించి రెండవసారి ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షునిగా రాయల్ వెంకటేష్ ఏకగ్రీవంగా ఎంపిక కావడం ఎంతో అభినందనీయమని గర్వించదగ్గ విషయమని పలువురు ఉపాధ్యాయ బృందం కొనియాడారు. ఎపిటిఎఫ్ జిల్లా అధ్యక్షునిగా రెండవసారి ఏకగ్రీవంగా ఎంపిక కావడం పట్ల సోమవారం కళ్యాణదుర్గం పట్టణంలోని కరణం చెక్కప్ప ఉన్నత పాఠశాల స్కూల్ కాంప్లెక్స్ లో జిల్లా అధ్యక్షుడు రాయల్ వెంకటేష్‌ను దుశాలువాలతో సన్మానించి ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ఏపీటీఎఫ్ జిల్లా గౌరవ సలహాదారు బి వెంకటేశ్వర్లు జిల్లా కార్యదర్శి చెన్నకేశవులు పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయ రంగ పట్ల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి పట్టుదల తో కష్టపడే తత్వం సమస్యల పట్ల స్పందించే విధానం ఉపాధ్యాయులను సమన్వయపరచుకొని సమస్యల పరిష్కార మార్గంలో అన్వేషిస్తూ ముందుకు సాగిపోయే తత్వం రాయల్ వెంకటేష్ కున్న వ్యక్తిత్వ నైజం అని పలువురు పేర్కొన్నారు. ఆయనకున్న కలుపుగోలుతనం అతని యొక్క వినయ విధేయత అతనికి రెండవసారి జిల్లా అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని అదే కృషి పట్టుదలతో రాష్ట్రస్థాయిలో అధికార ఉన్నత పదవులు సాధించి రాష్ట్ర నాయకుడిగా సేవలందించాలని పలువురు ఉపాధ్యాయులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ జిల్లా గౌరవ సలహాదారు బి వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి చెన్నకేశవులు, కరణం చిక్కపతశాల సీనియర్ ఉపాధ్యాయులు త్రివిక్రమరావు, పాఠశాలల స్కూల్ కాంప్లెక్స్ సెక్రెటరీ గోన నారాయణస్వామి, కళ్యాణదుర్గం మండలం ఏపీటీఎఫ్ అధ్యక్షులు రామాంజనేయులు, ప్రధాన కార్యదర్శి రమేష్, జిల్లా ప్రత్యేక ఆహ్వానితుడు హరిహర నాథ్, సీనియర్ నాయకులు నాగభూషణ, శివన్న, మధు తదితరులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎస్టీయూ రాష్ట్ర కార్యదర్శిగా బంటనహల్ నాగరాజు



**గుంతకల్లు రూరల్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు పట్టణానికి సమీపానగల ఆలూరు నియోజకవర్గం చిప్పగిరి మండలం బంటనహళ్ గ్రామానికి చెందిన లింగమ్మ, సంజప్ప కుమారుడైన ఉపాధ్యాయుడు నాగరాజును ఈ నెల 17, 18వ తేదీలలో భీమవరంలో రెండు రోజులు పాటు జరిగిన ఎస్టీయూ రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలలో ఉపాధ్యాయుడు నాగరాజుని రాష్ట్ర ఎస్టీయూ కార్యదర్శిగా ఎన్నుకోవడం జరిగింది. ఉపాధ్యాయుడు నాగరాజు తన చిన్నతనం నుంచి చదువుకు ప్రాధాన్యత ఇస్తూ, డిగ్రీ పూర్తయిన సమయము నుంచి గ్రామంలో చాలా మందికి ప్రత్యేక శ్రద్ధ తీసుకొని విద్యను భోదించాడు. ముఖ్యంగా చెప్పాలంటే మొన్న ఈ మధ్యనే వచ్చిన వెంకటేష్ సినిమాలో ఒక పదం ఉంది, అది ఒక తండ్రి కొడుకు చెప్పిన పదం 'ఆస్తులు మన దగ్గర ఉంటే వేరేవారు దోచుకోవచ్చు లేదా మనమే పాడు చేసుకోవచ్చు కానీ మనం నేర్చుకున్న చదువును ఎవరు దోచుకోలేరు' అన్న పదాన్ని గ్రామంలో దాదాపుగా 25 సంవత్సరాల క్రింద పిల్లలకు చెప్పారు. ఉపాధ్యాయుడు నాగరాజు దగ్గర చదువుకున్న వారు చాలా ఉన్నతంగా ఉన్నారు. అలాంటి ఉపాధ్యాయులకు రాష్ట్ర ఎస్టియు కార్యదర్శిగా ఎన్నుకోవడం చాలా ఆనందనీయమైన విషయమని గ్రామస్తులు తెలియజేస్తున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు నాగరాజు మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యల కోసం నిరంతరం పోరాడుతూనే ఉంటానని, నాకు ఈ బాధ్యతలు అప్పగించిన వారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నానన్నారు.







# లోపాలు సరిచేసుకోవాలి

### డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్ లలో వెంటనే పనులు పూర్తి చేయాలి : జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్:**

సాధారణ ఎన్నికలు -2024 కు సమయం చాలా తక్కువగా ఉందని, ఎన్నికలకు అన్ని విధాలా సన్నద్ధంగా ఉండేందుకోసం లోపాలు సరిచేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి అధికారులను ఆదేశించారు.సోమవారం సాయంత్రం అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో సాధారణ ఎన్నికలు -2024లో భాగంగా ఈఆర్ఓ (ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్లు) మరియు ఏఈఆర్ఓ (అసిస్టెంట్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్లు)లకు శిక్షణా కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ కమిషనర్ మేఘస్వరూప్, డిఆర్ఓ జి.రామకృష్ణారెడ్డి, అడిషినల్ ఎస్పీ విజయ్ భాస్కర్ రెడ్డి, సమగ్ర శిక్ష ఏపిసి వరప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సాధారణ ఎన్నికల నేపథ్యంలో సమయం చాలా ముఖ్యమని, ఇప్పటి నుంచే సన్నద్ధత ఉండాలని, ఎలాంటి లోపాలున్నా వెంటనే సరి చూసుకోవాలన్నారు. ఎన్నికల కమీషన్ నిబంధనలను కఠినంగా అమలు చేయాలన్నారు. ఎన్నికలకు సంబంధించిన రిపోర్టులను పరిశీలన చేసి సకాలంలో పంపించాలన్నారు. ఎన్నికల నిర్వహణ కోసం అధికారులంతా ఒక టీంగా పనిచేయాలన్నారు. నియోజకవర్గాల వారీగా కౌంటింగ్, నామినేషన్స్, సివిజిల్, ఐటీ తదితర అన్ని రకాల టీంలను త్వరగా నియమించాలన్నారు. కొత్తగా వచ్చిన రిటర్నింగ్ అధికారులు పోలింగ్ కేంద్రాలను 100 శాతం తనిఖీ చేయాలని, చాలా పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లు పూర్తి కాలేదని, వెంటనే పూర్తిస్థాయిలో తాగునీరు, లైట్స్, చైర్స్, తదితర అన్ని రకాల సౌకర్యాలను కల్పించాలన్నారు. అసెంబ్లీ నియోజకవర్గాలలో ఏర్పాటు చేసే డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్ లలో వెంటనే సివిల్ పనులను మొదలుపెట్టి చేపట్టాలన్నారు. ఎక్కడా ఎలాంటి పెండింగ్ ఉంచకుండా పనులు పూర్తి చేయాలన్నారు. 1,500 ఓటర్లు దాటిన చోట అదనపు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు అవసరమవుతుందా అనేది గుర్తించాలన్నారు. ఫామ్ 6,8 క్లైయిమ్స్ కు సంబంధించి మంగళవారం సాయంత్రం లోపు మొత్తం ఫిర్యాదులను పరిష్కరించాలన్నారు. గడువు పూర్తయిన ఫామ్ 7 క్లైయిమ్స్ కు సంబంధించి ఈ వారంలోగా విచారణ పూర్తి చేయాలని ఆదేశించారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు ప్రతివారం నిర్వహించాలని, సమావేశంలో వచ్చిన ఫిర్యాదులను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని, రాజకీయ ప్రతినిధులకు పూర్తిస్థాయిలో వివరాలు అందజేయాలన్నారు. హెూమ్ ఓటింగ్ కు సంబంధించి 80 ఏళ్ల పైబడిన సీనియర్ సిటిజన్లు, పిడబ్ల్యుడి ఓటర్లు ఎంతమంది ఉన్నారు అనేది గుర్తించాలని, హెూమ్ ఓటింగ్ పై అవగాహన చేపట్టాలన్నారు. ఇందులో ఎన్నికల కమిషన్ సూచనలు తప్పనిసరిగా ఫాలో కావాలన్నారు. పిడబ్ల్యుడి ఓటర్లకు సంబంధించి మార్కింగ్ ప్రక్రియ పూర్తిస్థాయిలో చేపట్టాలని సూచించారు. ఆర్వోలు హెూం ఓటింగ్, పోస్టల్ బ్యాలెట్, ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల పనితీరుకు సంబంధించి ఎలాంటి నిబంధనలు ఉన్నాయి అనేది పూర్తిస్థాయిలో చదువుకోవాలన్నారు.ఈ శిక్షణా కార్యక్రమంలో ఆర్డీఓ వి.శ్రీనివాసులు రెడ్డి, డీపీఓ ప్రభాకర్ రావు, డిప్యూటీ కలెక్టర్ విశ్వనాథ్, డిఈఓ వరలక్ష్మి, కలెక్టరేట్ కోఆర్డినేషన్ సెక్షన్ సూపరింటెండెంట్ రవీంద్ర, సీనియర్ అసిస్టెంట్ శామ్యూల్, కలెక్టరేట్ సూపరింటెండెంట్ లు, ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలు, తదితరులు పాల్గొన్నారు.

## యేసుక్రీస్తు దయతో పేదలకు దుప్పట్లు పంపిణీ

### ప్రపంచ శాంతి కొరకు ప్రత్యేక ప్రార్థనలు

**గుమ్మగట్ట, మేజర్ న్యూస్ :** మండల పరిధిలో ఎస్ కొత్తపల్లి గ్రామం నందు షాలేము ప్రార్థన మందిరము ద్వారా దేవుని మహా కృపలో సోమవారం కొంత మంది పేదలకు దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది. యేసుక్రీస్తు దేవుడు సమస్త మానవాళికి జీవము ఊపిరిని అనుగ్రహింప జేసి ప్రతి ఒక్కరూ శాంతి సమాధానాలతో సన్మార్గాలతో ఆత్మ సంబంధమైన వరములతో సంతోషముగల మనసుతో ఉల్లాసమైన జీవితములతో జీవించాలని మార్గము సత్యము జీవము యేసే అని ఇబ్బందుల్లో ఉన్న వారిని అవసరత కలిగిన వారికి సహాయం అందించి సహకరించాలని యేసుక్రీస్తు బోధనలు ఈ విధంగా ఉన్నాయని ఆ ప్రకారము దేవుని నామములో దేవుని సహాయంతో ఇలాంటి కార్యక్రమములు చేస్తున్నామని సంఘ నాయకులు పి జాన్ పాల్ తెలియజేశారు. కలుగోడు రంగ చేదు ఎస్ కొత్తపల్లి గ్రామాలలో దేవుని సువార్తను ప్రత్యేక వాహనంతో వెళ్లి దేవుని మాటలు అందించి అనారోగ్యంలో ఉన్న వారిని ఇబ్బందుల్లో ఆ సమాధానములో ఉండే వారిని దర్శించి దేవుని మాటలు చేత వారిని బలపరిచి దేవుడు మంచి మార్గము నూతన సంతోషము



ఇస్తాడని తెలిపారు. మండుటెండలో ప్రభువు కృప చూపి నడిపించినాడని ఎంతోమంది ప్రజలు సంతోషంతో ఉన్నారు. ఇలాంటి కార్యక్రమాలు చేయడం వలన మాకెంతో సంతోషంగా ఉందని పాల్గొన్న వారందరూ పేర్కొన్నారు. తెలంగాణలో చర్చిలపై క్రైస్తవులపై జరుగుచున్న దాడులు లేకుండా దేవుని భయమును ప్రజలకు శాంతిని ఇవ్వాలని మరియు ప్రపంచశాంతి కొరకు ప్రార్థించడమైనది. ఈ కార్యక్రమంలో దైవజనులు పిల్లలపల్లి జైపాల్, ఉరవకొండ పౌలు మరియు డేవిడ్ పాల్ వినయ్, శాలి, మోషే, సంఘ కాపరి పి జాన్సన్, సముయేలు, మనోహర్, సువార్తికులు గోనబావి ఎస్ ప్రసాద్, రాయదుర్గం ఆంజనేయులు, లింగరాజు, మనోహర్, విజయ్, డేవిడ్ రవి, రాజ్, శివమ్మ, మాధురి, దివ్య, రుతమ్మ అనేకులు పాల్గొన్నారు

# జర్నలిస్టుపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

### - కనేకల్ జర్నలిస్టుల సంఘం

### సంఘీభావం తెలిపిన తెదేపా, సిపిఐ, సిపిఎం, జనసేన, బిజెపి

**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కెమెరామెన్ జర్నలిస్టుపై రాప్తాడు సిద్ధం సభలో జరిగిన దాడిని కనేకల్ జర్నలిస్టుల సంఘం తీవ్రంగా ఖండించింది. సోమవారం స్థానిక బస్టాండ్ ఎదురుగా సర్కిల్ నందు జర్నలిస్టుల రాస్తారోకో నిర్వహించారు. జర్నలిస్టులకు మద్దతుగా తెలుగుదేశం పార్టీ, సిపిఐ పార్టీ, సిపిఎం పార్టీ, జనసేన, బిజెపి లు సంఘీభావం తెలిపి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా జర్నలిస్టుల సంఘం మండల అధ్యక్షులు కోరి గోవర్ధన్ మరియు తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వేలూరు మరియప్ప, సిపిఎం, సిపిఐ నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకి అనుసంధానంగా ఉండే జర్నలిస్టులపై కొందరు వికృత మృగాలు సిద్ధం సభలో కృష్ణ అనే ఫోటోగ్రాఫ్ విలేకరిని పై దాడి చేయడం హేమమైన చర్య అన్నారు. ఈ దాడి సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సిద్ధం బహిరంగ సభ లో జరగడం రాష్ట్ర చరిత్రలోనే మొదటిసారి అన్నారు. పత్రికలు ఏవైనా నిజాన్ని నిర్భయంగా రాసే స్వేచ్ఛ హక్కు జర్నలిస్టు ఉందని, వారిపై దాడి చేయడం చట్ట విరుద్ధమన్నారు. ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా



గట్టి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి కులం గారు నువ్వు అసలు రాకపోతే జర్నలిస్టులపై దాడి చేయడం వైసిపి గుండాలకే చెల్లిందన్నారు. సాక్షాత్తు ముఖ్యమంత్రి సభలోనే దాడి జరిగిందంటే మారం లో ఉన్న గ్రామాల్లో ఉన్న ప్రజలు వారి పరిస్థితి ఏమి అర్థం చేసుకోవాలి. దాదాపు గంటసేపు జర్నలిస్టుపై వైసిపి గుండాలు దాడి చేస్తున్న పోలీసుల మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు చూస్తూ ఉండడం పోలీసులు చేస్తున్నారని ప్రశ్నించారు. అనంతరం తహశీల్దార్ ఇంద్ర రాణికి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో వేలూరు మరియప్ప, కన్వీనర్ లాలెప్ప, బసవరాజు, అనంతరాజు, బీటి రమేష్, బిజెపి మల్లయ్య చౌదరి, సిపిఐ గౌస్ పీర్, శర్మాసు, బషీర్, సిపిఎం కోరి నాగరాజు, ప్రకాష్ రాయల్, ఫక్రుద్దీన్, అబ్దుల్ రోఫ్, శ్రీనివాసులు, క్రిష్టప్ప, కుమార్, మధు, తదితరులు పాల్గొన్నారు.

# ఫోటోగ్రాఫర్ కృష్ణపై దాడి.. విలేఖరుల నిరసన

**– సంఘీభావం తెలిపిన తెలుగు తమ్ముళ్ళ, సిపిఐ నాయకురాలు**

**మడకశిర మేజర్ న్యూస్ :** ఉమ్మడి జిల్లా కేంద్రం అనంత సమీపంలోని రాప్తాడు లో ఆదివారం నిర్వహించిన సిద్ధం బహిరంగ సభలో విధుల్లో భాగంగా ఫోటోలు తీయడం కోసం వెళ్ళిన ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ కృష్ణ పై దాడి చేయడాన్ని నిరశిస్తూ సోమవారం మడకశిర లో ప్రింట్ , ఎలక్ట్రానిక్ మీడియా విలేఖరులు నల్ల బ్యాడ్జిలు ధరించి పట్టణంలో రోడ్డెక్కిప్రదర్శచేపట్టారు. విలేఖరులు చేపట్టిన న్యాయపర ప్రదర్శనకు తెలుగు తమ్ముళ్ళు, సిపిఐ తాలుకా ఇంచార్జి పవిత్రలు సంఘీభావం తెలిపారు. తొలుత వైయస్ఆర్ సర్కిల్ నుండి విలేఖరులు చేపట్టిన ప్రదర్శన పట్టణంలోని ప్రధాన రోడ్డు మీదుగా వెళ్ళి తహసిల్దార్ కార్యాలయం కు చేరుకొని బైటాయించి దాడి నిరశిస్తూ దాడికి పాల్పడిన వారు ఎంతటి వారైనా అధికార యంత్రాంగం నిష్పక్షపాతం గా పూర్వపరాలను పరిశీలించి కేసు నమోదు చట్టపరం గా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దాడి జరిగి 24 గంటలు గడిచిన పోలీసులు దాడి చేసిన వారిని గుర్తించి అరెస్ట్ చేయడంలో జాప్యం చేస్తుండం ఎంత వరకు సమంజసం అని ప్రశ్నించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో నాలుగో స్తంబంలా వుంటూ వస్తున్న మీడియా పైనే దాడులు జరుగుతు నిత్యకృత్యంగా మారడం కడు జిగుప్సాకరం అని మండిపడ్డారు. భవిషత్ లో ఇలాంటి జిగుప్సాకర, ఆటవిక చర్యలు, బౌతిక దాడులు పునరావృతం కాకుండా రాజ్యాంగ బద్దంగా విది



నిర్వహణకే అంకితం అవుతున్న మీడియ ను పరిరక్షంచాల్సిన భాధ్యత అటు అధికార యంత్రాంగం ఇటు పోలీస్ శాఖపై వుందని గుర్తు చేసారు. అనంతరం తహసిల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ నేలకోటప్ప,అఫ్రేడ్ సీఐ మనోహర్ కు వినతి పత్రాన్ని అందించారు. నిరశన ప్రదర్శన కార్యక్రమంలో మీడియా సోదరులు శ్రీనివాసులు, నాగరాజు, చంద్రశేఖర్ రెడ్డి,విశ్వనాథ్ రెడ్డి ,వినోద్ కుమార్, రామాంజనేయులు,హరీష్ ఎలక్ట్రాన్ మీడియా లోకేష్, హరీష్, ఇర్ఫాన్ , తదితరులతో పాటు డాక్టర్ సెల్ తాలూకా కన్వీనర్ డాక్టరు కృష్ణ మూర్తి, టిడిపి పట్టణ కన్వీనర్ మనోహర్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ బేగార్లపల్లి రవి, కోట్ల రంగే గౌడ్,మైనార్టీ సెల్ అధ్యక్షుడు భక్తర్, సిపిఐ నాయకురాలు పవిత్ర ,ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం నాయకుడు వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఫోటో విలేఖరిపై దాడికి పాల్పడిన వైసిపి మూకలను అరెస్టు చేయాలి

**– జనసేన జిల్లా అధ్యక్షులు, అనంతపురం అర్బన్ నియోజకవర్గ ఇన్చార్జి టిసి వరుణ్**

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** పాత్రికేయులపై దాడి ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు లాంటిదని జనసేన జిల్లా అధ్యక్షులు, అనంతపురం అర్బన్ నియోజకవర్గం ఇంచార్జ్ టీసి వరుణ్ అన్నారు. సోమవారం స్థానిక సప్తగిరి సర్కిల్ జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వైసిపి విధ్వంస వైఖరికి మైండ్ సెట్ కి రాప్తాడు సిద్ధం సభ ప్రతీకగా నిలిచిందన్నారు. ఏబీఎన్ ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ కృష్ణ పై కావాలని వైసిపి మూకలు మూకుమ్మడిగా దాడి చేశాయన్నారు. పోలీసుల సమక్షంలో పాత్రికేయులపై దాడి జరుగుతున్న బాధ్యులపై చర్యలు తీసుకోకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఫోటోగ్రాఫర్ కృష్ణకు జనసేన పార్టీ అండగా నిలుస్తుందని, దాడికి పాల్పడిన వైసిపి మూకలను తక్షణమే అరెస్టు చేయాలని వరుణ్ డిమాండ్ చేశారు. ఇక సిద్ధం సభ ద్వారా జగన్మోహన్ రెడ్డి ఒరగబెట్టిందేమీ లేదన్నారు. కేవలం జనసేన – టిడిపిలను విమర్శించడానికి మాత్రమే పరిమితమయ్యారన్నారు. రానున్న ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు తుప్పు పట్టిన వైసిపి ఫ్యాన్ కు పవర్ కట్ చేయడం తధ్యమన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలోని 14




నియోజకవర్గాల్లో ఈసారి జనసేన టిడిపి జెండా ఎగరవేస్తామని వరుణ్ పునరుద్ఘాటించారు. కార్యక్రమంలో నగర అధ్యక్షులు పొదిలి బాబురావు, జిల్లా ఉపాధ్యక్షులు జయరాం రెడ్డి, అంకె ఈశ్వరయ్య, జిల్లా ప్రధానకార్యదర్శి పత్తి చంద్రశేఖర్, నగర ఉపాధ్యక్షుడు గ్రంధి దివాకర్, జిల్లా కార్యదర్శులు రాపా ధనంజయ్, ఇండ్ల కిరణ్ కుమార్, అవుకు విజయకుమార్, ముప్పూరి కృష్ణ, నగర ప్రధాన కార్యదర్శిల విజయ రాయల్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఏడు నెలలుగా జీతాలు ఇవ్వకపోతే ఎలా బతకాలి?

**– జిల్లా కలెక్టర్ తో వాపోయిన అంబేద్కర్ గురుకులలలో పనిచేస్తున్న సెక్యూరిటీ గార్డులు**

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** ఏడు నెలలుగా జీతాలు ఇవ్వకపోతే తాము కుటుంబాలను ఎలా పోషించుకోవాలని అంబేద్కర్ గురుకుల పాఠశాలల్లో పనిచేస్తున్న సెక్యూరిటీ గార్డులు సోమవారం జిల్లా కలెక్టరేట్లో జరిగిన స్పందనలో కలెక్టర్ గౌతమిది వద్ద వాపోయారు. ఈ సందర్భంగా మహిళా సెక్యూరిటీ గార్డులు మాట్లాడుతూ తమకు నెలకు సేవ సుప్రీం ఏజెన్సీ నిర్వాహకులు రూ.8000 వేతనం ఇస్తున్నారని, అది కూడా గత ఏడు నెలలుగా ఇవ్వకపోవడంతో కుటుంబాల పోషణ, పిల్లల చదువులు దుబ్బరంగా మారాయనీ అవేదన వ్యక్తం చేశారు. కనీసం విధులకు వెళ్లేందుకు చార్జీలకు డబ్బులు కూడా లేక అప్పులు చేసి వెళ్తున్నామని వాపోయారు. ఏజెన్సీ జిల్లా ప్రతినిధులను అడిగితే వారం రోజుల్లో అన్ని జమవుతాయని చెబుతూ కాలం వెల్లదీస్తున్నారని, కానీ నిలబెడుతున్న వేతనాలు మాత్రం ఇవ్వడం లేదన్నారు. వెంటనే పెండింగ్లో ఉన్న జీతాలు జమ చేసేలా చూడాలని కలెక్టర్ ను కోరారు. ఎమ్మార్పీఎస్ రాయలసీమ జిల్లాల అధికార ప్రతినిధి ఆకులప్ప మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలో 16 గురుకుల పాఠశాలలో ఒక్కొక్క పాఠశాలలో 7 మంది చొప్పున సెక్యూరిటీ కార్డులు పనిచేస్తున్నారని, మొత్తం వంద లాది మంది సెక్యూరిటీ గార్డులు, స్వీపర్లు వేతనాలు అందక పస్తులు ఉండి బతుకుతున్నారని, వెంటనే పెండింగ్లో ఉన్న ఏడు నెలల బకాయిలను సెక్యూరిటీ గార్లకు జమ చేయాలని ఆయన కోరారు. కలెక్టర్ స్పందిస్తూ సంబంధిత అధికారులతో మాట్లాడి వేతనాలు వెంటనే మంజూరుకు చర్యలు తీసుకుంటానని తెలిపారు.



# పత్రికా ఫోటోగ్రాఫర్‌పై దాడి అమానుషం

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : రాప్తాడు మండలంలో ఈ నల 18న వైసీపీ నిర్వహించిన సిద్ధం సభలో ఆంధ్రజ్యోతి పత్రిక ఫోటోగ్రాఫర్ శ్రీకృష్ణపై వైసిపి కార్యకర్తలు విచక్షణారహితంగా దాడి చేయడాన్న తీవ్రంగా ఖండిస్తున్నామని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కమిటీ చైర్మన్ బిసిఆర్ దాస్ తెలిపారు.అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం, రాజ్యాంగం కలిగి ఉన్న నాలుగవ ఎక్జిక్యూటివ్ పవర్స్ ఉన్న స్తంభమే ప్రింట్ మీడియా,ఎలక్ట్రానిక్ మీడియా అని, వాస్తవాలను వెలుగులోకి చేస్తున్న పాత్రికేయునిపై దాడి దారుణమని,రేపటి నుండి జిల్లా కేంద్రం తో పాటు అన్ని మండల కేంద్రాలలో ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలతో కలిసి నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసనలతో పాటు వినతి పత్రాలు అందచేయను నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూరి ,శివయ్య ,రాము ,రామంజీ ,కుమారి ,మలరాయిడు ,శంకర్ ,కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ నిర్మాణానికి టీ.డీ కిట్టు సోదరుడు విరాళం

నల్లమాడ, మేజర్ న్యూస్ : పుట్టపర్తి నియోజక వర్గ వైఎస్ఆర్సిపి యూత్ నాయకులు టీ.డీ కృష్ణ సుమన్ రెడ్డి మండలంలోని ఎద్దుల వారి పల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తు న్న దేవాలయానికి ఆర్థిక సాయం అందించి, నిర్మాణ పనుల వేగం గా నే చేసుకోవాలని సూచించారు. గుడికి అడిగిన వెంటనే ఆర్థిక సంబంధించిన టీడీ కృష్ణ సుమన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియ జేశారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి టీడీ కేశవ రెడ్డి నగదును అందజేశారు.



# ఫోటోగ్రాఫర్ కృష్ణపై భౌతిక దాడి అమానుషం

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: రాప్తాడు లో జరిగిన సిద్ధం బహిరంగ సభను కవర్ చేస్తున్న కృష్ణ పై వైసిపి నాయకులు వైసిపి గూండాలు విచక్షణారహితంగా దాడి చేయడాన్ని జనసేన జిల్లా ఉపాధ్యక్షులు అంకె ఈశ్వరయ్య తీవ్రంగా ఖండించారు. ఫోటోగ్రాఫర్ కృష్ణను ఆయన పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారదులుగా ఉన్న మీడియా ప్రతినిధులపై భౌతిక దాడులకి పాల్పడడం హేయమైన చర్య అన్నారు.

# ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ కృష్ణపై దాడి దుర్మార్గం

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: రాప్తాడు సిద్ధం సభలో ప్రోగ్రాంను కవరేజ్ చేసేందుకు వెళ్లిన ఏబీఎన్ ఫోటోగ్రాఫర్ కృష్ణ పై దాడి దుర్మార్గ మని ఎస్సీ ,ఎస్టీ ప్రజా సమైక్య వ్యవస్థా పక అధ్యక్షులు మద్దెలచెరువు మల్లి పేర్కొన్నారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ వైఎస్ఆ ర్సిపి కార్యకర్తలు రౌడీ మూకలు జర్నలిస్టులను అని చూడకుండా యావత్ ప్రజానికం తలదించుకునే విధంగా ముఖ్యమంత్రి కార్యక్రమం సమక్షంలోనే దాడి చేయడం చాలా బాధాకరమాన్నారు. పోలీస్ యంత్రాంగం దాడి చేసిన వారిని వెంటనే శిక్షించాలని. లేని పక్షాన పోలీస్ యంత్రాంగం పైన , ప్రజలకు నమ్మకం కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ అధ్యక్షుడు చిరంజీవి, కమ్మూరు వెంకటేశు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# ఎస్టీయు రాష్ట్ర కార్యదర్శులుగా జిల్లా వాసుల ఎన్నిక

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : పశ్చిమ గోదావరి జిల్లా భీమవరంలో జరిగిన ఎస్ టి యు రాష్ట్రస్థాయి 77 వ కౌన్సిల్ అనంతపురం జిల్లాకు చెందిన జి సూర్యుడు రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శిగా జి. సూర్యుడు, రాష్ట్ర కార్య దర్శిగా కే చంద్రశేఖర్ ఎన్నికయ్యారని జిల్లా అధ్యక్ష ,కార్య దర్శులు రమణారెడ్డి, రామాంజనేయులు, ఫైనాన్స్ సెక్రటరీ ప్రసాద్ సోమవారం తెలియ జేశారు. రాష్ట్ర కార్యదర్శులుగా ఎన్నికైన ఇరువురికి వారు శుభాకాంక్షలు తెలిపారు.





# వైకాపా ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారు

**– నియోజకవర్గ ఇన్చార్జి గుండుమల తిప్పేస్వామి**

మడకశిర మేజర్ న్యూస్ : త్వరలో జరుగబోవు ఎన్నికల్లో వైకాపాకు బుద్ధి చెప్పడానికి జనం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని నియోజకవర్గ సమన్వ యకర్త గుండు మల తిప్పేస్వామి ఆరోపిం చారు.సోమవారం పార్టీ కార్యాలయంలో విలేఖరులతో మాట్లాడుతూ ఎవరిది అభివృద్ధి పాలనో ఎవరిది విధ్వంస పాలనో ప్రజలకు తెలుసు అన్నారు. బూటకపు ప్రసంగాలు కాదు... దమ్ముంటే వైసీపీ నాయకులు బహిరంగ చర్చకు రావాలి? అని సవాల్ విసిరారు. ఎవరి పాలన రాతి యుగమో తేల్చేద్దాం అంటూ రాష్ట్ర అభివృద్ధిపై చర్చిం చేదుకు వైసీపీ నాయకులకు దమ్ముందా? అని ప్రశ్నిం చారు. 2019లో ప్రజలు ఇచ్చిన ఒక్క చాన్సే జగన్ కు రాజకీయంగా చివరి చాన్స్ అవుతుందని జోష్యం చెప్పారు.



# ఎవరిని ఉద్ధరించడానికి జగన్ రెడ్డి సిద్ధం సభలు

## – జనసేన పార్టీ రాయలసీమ రీజినల్ ఉమెన్ కో-ఆర్డినేటర్ పెండ్యాల శ్రీలత

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :**
రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎవరిని ఉద్ధరించడానికి వైసీపీ సిద్ధం మహాసభలు నిర్వహిస్తున్నారని జనసేన పార్టీ రాయలసీమ రీజినల్ ఉమెన్ కో-ఆర్డినేటర్ పెండ్యాల శ్రీలత ప్రశ్నించారు. సోమవారం ఆమె మహిళలతో మాటామంతి కార్యక్రమంలో భాగంగా 31వ రోజు అనంతపురం అర్బన్ నియోజకవర్గం లోని స్థానిక 10వ డివిజన్ రాజమ్మ కాలనీలో పర్యటించి స్థానిక మహిళలతో మమేకమయ్యి సమస్యలను తెలుసు కొని మాట్లాడారు అనంతపురం అర్బన్ నియోజక వర్గంలో ఎక్కడ చూసినా సమస్యలే ఉన్నాయని జగన్ రెడ్డి సిద్ధం సభలను నిర్వహించడం వల్ల రాష్ట్ర ప్రజానీకానికి ఒరిగింది ఏమి లేదన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాకు సీఎం హోదాలో అనేక సార్లు వచ్చిన జిల్లాకు అనేక హామీలను ఇచ్చి తిరిగి అధికారం ముగుస్తున్న వాటిని ఏ మాత్రం పట్టించుకోకుండా కేవలం అధికార దాహంతో ప్రభుత్వాన్ని అడ్డుపెట్టుకొని ప్రజలను అష్టకష్టాలకు గురిచేస్తూ సిద్ధం సభలు నిర్వహిస్తున్నాడని మరోవైపు చూస్తే రాష్ట్రంలో రైతన్నల ఆత్మహత్యలు పెరిగిపోతున్నాయన్నారు.,పేదరికం వైకాపా కాలంలో ఏటికేడు పెరుగుతుందని మద్యపాన నిషేధ హామీని తుంగలో తొక్కి మహిళల



మంగళ సూత్రాలు జగన్ రెడ్డి తెంచాడని ఇసుక కొరతతో భవన నిర్మాణ కార్మికులు ఉపాధి లేక ఆత్మహత్యలు చేసుకున్నారని వీరంతా జగన్ రెడ్డిని ఓడించడానికి సిద్ధంగా ఉన్నారని. జగన్ రెడ్డికి జైలు జీవితం అనుభవించడానికి సిద్ధంగా ఉండాలన్నారు. కచ్చితంగా రాష్ట్రంలో వచ్చేది జనసేన టీడీపీ ఉమ్మడి ప్రభుత్వమే అని సంక్షేమం అభివృద్ధి సమపాలనలో జరిగి రాష్ట్రం అభివృద్ధి వైపు పయణిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వీర మహిళలు జనసేన నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జనసేన తెదేపా పొత్తుతో వైకాపాలో వణుకు మొదలైంది

- ఏపీలో అధికారంలోకి వచ్చేది జనసేన తెదేపా ప్రభుత్వమే
- సిద్ధం సభలో విలేకరిపై దాడి ప్రజాస్వామ్యం పై దాడి చేయడమే
- జనసేన పార్టీ ఉరవకొండ నియోజకవర్గ ఇన్చార్జ్ గౌతమ్ కుమార్

ఉరవకొండ, మేజర్ న్యూస్ : రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ భయం పట్టుకుందని, తెదేపా జనసేన పొత్తుతో వైసీపీ శ్రేణుల్లో వణుకు మొదలైందని, రాప్తాడు లో జరిగిన సిద్ధం సభ వేదికగా జగన్మోహన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు ఎందుకు నిదర్శనం అని జనసేన పార్టీ ఉరవకొండ నియోజకవర్గం ఇన్చార్జ్, జిల్లా కార్యదర్శి గౌతమ్ కుమార్ తెలిపారు. జిల్లా కార్యదర్శి గౌతమ్ కుమార్ సోమవారం ఉరవకొండ జనసేన పార్టీ కార్యాలయంలో జన సైనికులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిద్ధం సభ వేదికగా ముఖ్యమంత్రి వైయస్ జగన్ చేసిన తీవ్రమైన వ్యాఖ్యలను ఆయన ఖండించారు. టీ గ్లాసు ఎక్కడ ఉంచాలో రాష్ట్ర ప్రజలకు బాగా తెలుసని, తుప్పు పట్టిన ఫ్యాన్ ను ఎక్కడ ఉంచాలో ప్రజలకు ఇంకా బాగా తెలుసని, ఆ విషయాన్ని జగన్ మోహన్ రెడ్డి తెలుసుకోవాలని సూచించారు. నీతి నిజాయితీ కలిగిన జనసేనాని పవన్ కళ్యాణ్ పట్ల తప్పుడు వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. సిద్ధం సభ వేదికగా జగన్మోహన్ రెడ్డి ప్రసంగిస్తున్న సమయంలో వైకాపా రౌడీ మూకలు మూకుమ్మడిగా ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ పై భౌతిక దాడికి తెగబడటం పాశవిక, హేయమైన చర్యగా మండిపడ్డారు. ఇలాంటి చర్యలను పార్టీ తరపున ఖండిస్తున్నట్లు చెప్పారు. ఇటీవలే ఉరవకొండ కేంద్రంగా సామాజిక యాత్ర కార్యక్రమంలో విలేకరి పై దాడి జరిగిన విషయం మరవకముందే రాప్తాడు సిద్ధం సభ సాక్షిగా మీడియాపై మరో దాడికి పాల్పడడం అంటే ప్రజాస్వామ్య విలువలపై వైకాపా ప్రభుత్వం దాడి చేయడమేనని విమర్శించారు. దాడికి ఘటనకు పాల్పడిన వైకాపా రౌడీ మూకలను తక్షణమే అరెస్టు చేసి వారిపై కఠినమైన కేసులు నమోదు చేయాలని గౌతమ్ కుమార్ పోలీసులను డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. ఉరవకొండ, విడపనకల్లు పార్టీ మండల అధ్యక్షులు చంద్రశేఖర్, తలారి గోపాల్ మాట్లాడుతూ 99 శాతం హామీలను అమలు చేశామని బీరాలు పలుకుతున్న ముఖ్యమం త్రి జగన్ అమలు చేసిన హామీలపై శ్వేత పత్రం విడుదల చేసే దమ్ము ధైర్యం ఉందా అని ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లో సిపిఎస్ రద్దు చేస్తామని చెప్పారు ఇప్పటివరకు దాని ఊసే లేదని గుర్తు చేశారు. ప్రతి ఏడాది జనవరి 1న జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తానని హామీ ఇచ్చారని, మరో రెండు నెలల్లో అధికారం ముగుస్తుందని, జాబ్ క్యాలెండర్ మాత్రం ప్రకటించిన పాపాన పోలేదని విమర్శించారు. ధరల స్థిరీకరణ నిధి, ప్రకృతి విపత్తు నిధి కిం ద రూ 7 వేల కోట్లు కేటాయిస్తానని చెప్పిన ముఖ్యమంత్రి బడ్జెట్ లో వాటి ఊసే లేదని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వజ్రక రూర్, కూడేరు మండల పార్టీ అధ్యక్షులు అచ్చనాల కేశవ్, నగేష్, జనసైనికులు దేవేంద్ర, రాజేష్, రమేష్, మణికుమార్, పాల్గొన్నారు.



# ఫోటోగ్రాఫర్‌పై దాడి చేసిన వారిని అరెస్టు చేయాలి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: రాప్తాడు మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించిన వైసిపి సిద్ధం సభలో సాక్షాత్తు ముఖ్యమంత్రి సమక్షంలోనే ఏబీఎన్ ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ కృష్ణ పై దాడి చేసిన వైసీపీ నూకలను వెంటనే అరెస్టు చేయాలని ఆత్మకూరు టిడిపి మండల నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఫోటోగ్రాఫర్ కృష్ణ పై దాడి చేసిన వారిని చట్ట ప్రకారం శిక్షించాలని డిమాండ్ చేశారు. వైసీపీ ప్రభుత్వంలో భావ ప్రకటన స్వేచ్చను వెల్లడించేందుకు లేకుండా పోయిందని చేశారు. దేశ, రాష్ట్ర చరిత్రలో మాసిపోని మరక అని ఇంత దుశ్చర్యకు పాల్పడి 24 గంటలు గడుస్తున్న పోలీసులు ఇంతవరకు ఎటువంటి చర్యలు తీసుకోలేకపోవడం ఏమిటని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో టిడిపి ఆత్మకూరు మండల కన్వీనర్ బోయ శ్రీనివాసులు, రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షుడు వెంకటనారాయణ ,రాష్ట్ర బీసీ సెల్ వడ్డే నాగేంద్ర, రాష్ట్ర టిఎన్ఎస్ఎఫ్ అధికార ప్రతినిధి బండి పరశురాం ,హిందూపూర్ పార్లమెంటు అధికార ప్రతినిధి శశాంక్ చౌదరి, మాజీ కన్వీనర్లు పిల్లల వేణుగోపాల్, కృష్ణమోహన్ చౌదరి ,సూర్యనారాయణ ఆత్మకూరు రైతు సంఘం అధ్యక్షుడు రవీంద్ర రెడ్డి మాజీ ఎంపీటీసీ రంగనాథరెడ్డి ,ఆత్మకూరు మండల సోషల్ మీడియా అధ్యక్షుడు బాలు ఉజ్జినప్ప తలపూరు మాజీ డీలర్ మన్నేరు నారాయణస్వామి, ఆత్మకూరు మండలం బీసీ సెల్ ఉపాధ్యక్షుడు ఈడిగ ఈశ్వరయ్య తలపూరు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.




# టిడిపి నూతన కమిటీల ఏర్పాటు..

మడకశిర మేజర్ న్యూస్ : మడకశిర పట్టణంలోని బాలాజీ నగర్ టిడిపి కార్యాలయంలో సోమవారం నియోజకవర్గ సమన్వయకర్త గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో టిడిపి వివిధ సామాజిక వర్గాలకు చెందిన నూతనంగా మండల కమిటీలను ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగానే బీసీ సెల్ కమిటీ అధ్యక్షుడిగా రామాంజి ,ప్రధాన కార్యదర్శిగా నరసింహమూర్తి, తెలుగు యువత కమిటీ అధ్యక్షుడిగా మారుతీ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా నాగభూషణం, టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడిగా అశోక్, ప్రధాన కార్యదర్శిగా శివకుమార్, టీ ఎన్ టియుసి కమిటీ అధ్యక్షుడిగా నాగేంద్ర, ప్రధాన కార్యదర్శిగా నరసింహమూర్తి, నీ ఎంపిక చేశారు. అదేవిధంగా మండల ఎస్సీ సెల్ కమిటీ అధ్యక్షుడిగా నగేష్, ప్రధాన కార్యదర్శిగా రాయుడు, ఎస్టీ సెల్ అధ్యక్షుడిగా బద్రి ,ప్రధాన కార్యదర్శి లోకేష్ నాయక్ ,తెలుగు మహిళా కమిటీ అధ్యక్షురాలుగా శారదమ్మ, ప్రధాన కార్యదర్శిగా ప్రమీలమ్మ, తెలుగు రైతు కమిటీ అధ్యక్షుడిగా రవీంద్రారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా మంజునాథ్, మైనారిటీ కమిటీ అధ్యక్షుడిగా మహబూబ్ బాషా, ప్రధాన కార్యదర్శిగా షమీర్లను ఎంపిక చేశారు.

# రైలు కిందపడి వ్యక్తి ఆత్మహత్య

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగర శివారులోని హెచ్ ఎల్ సి కెనాల్ సమీపంలో రైలు కిందపడి గుర్తు తెలియని వ్యక్తి సోమవారం ఉదయం ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటుచేసుకుంది. రైల్వే పోలీసులు తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. తెలుపు పూలు గల నల్లటి షర్టు, జీన్స్ ప్యాంట్ ధరించి, ఆకుపచ్చ బట్టబిళ్ళ, నల్ల దారం మెడలో ఉందని వారు తెలియజేశారు. అతని వయస్సు 35 నుంచి 40 సంవత్సరాల లోపు ఉంటుందన్నారు. ఇతను ముస్లిం అయి ఉండొచ్చు అని స్థానికులు తెలిపారు. గుర్తించిన వారు 8500238200, 9908837888 నెంబర్లను సంప్రదించాలన్నారు.



# ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీరు

రొళ్ల, మేజర్, న్యూస్ :గ్రామీణ ప్రాంతంలో ప్రజల భాగస్వామ్యం తో ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగు నీరు అందించడం జల జీవన్ మిషన్ ముఖ్య ఉద్దేశమని ఆర్‌డబ్ల్యూ ఎస్ ఏ ఈ విజయ్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక వెలుగు కార్యాలయంలో జల జీవన్ మిషన్ కార్యక్రమాల అమలుపై గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుధ్య శాఖ ఆధ్వర్యంలో మహిళా సఘాల సభ్యులకు నీటి వినియోగం పై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు.ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు పరచడానికి ప్రతి ఇంటికి తగిన మోతదులో నీటిని సరఫరా చేయడానికి ఈ పథకం ముఖ్య ఉద్దేశమన్నారు.ఈ కార్యక్రమంలో ఏ పీ ఎం నాగరాజు, సీ సీ లు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.



# జగనన్నతోనే రాష్ట్రాభివృద్ధి : మగ్బూల్ అహ్మద్

నల్ల చెరువు, మేజర్ న్యూస్ :రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తోనే రాష్ట్రాభివృద్ధి అని కదిరి వైకాపా ఇంచార్జి మగ్బుల్ అహ్మద్ అన్నారు. సోమవారం మందళం లో పర్యటించారు. కార్యకర్తల నివాసాలకు వెళ్లి అప్యంగా పలకరి స్తూ ముందుకు సాగారు. ముందుగా దేవిరెడ్డి పల్లిలో డైరెక్టర్ అదిమూర్తినాగ భూషణ, యర్రగుంట పల్లిలో మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ నాగ భూషణ, మని, కల్లి పల్లిలో శ్రీనివాసులు, బంద్దార్ల పల్లిలో శ్రీనివా సులు, నల్లచెరువు లో ఎంపీటీసీ సుమియ, డైరెక్టర్ శంకర్, మైనారిటీ నాయకులు సెక్షావలి నివాసంకి వెళ్లి కలిశారు. ఇంటింటా తిరుగుతూ ఫ్యాన్ గుర్తు కు ఓటు వేయా లని అభ్యర్థించారు. ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నిరంతరం పరితపిస్తు న్నారనీ, ప్రజా సంక్షమ మే లక్ష్యంగా పనిచేస్తు న్నారని, రాబోవు ఎన్నికల్లో మరో సారీ జగనన్న కు ఆశీర్వదిం చాలని కోరారు. కన్వీనర్ హైదర్వలి, జట్పిటిసి అనితా విశ్వనాథ్ రెడ్డి, దశరథ నాయుడు, బావాఖాన్, కల్లిపల్లి శ్రీనివాసులు, శ్రీధర్ రెడ్డి, కాశిం, పురుషోత్తం, సమి వుల్లా తదితరులు పాల్గొన్నారు.



# మీడియాపై దాడి హేయమైన చర్య..

తాడిపత్రి మేజర్ న్యూస్ : అనంతపురం రాప్తాడు సిద్ధం సభ కవరేజ్ కోసం వెళ్లిన ఏబీఎన్ జిల్లా ఫోటోగ్రాఫర్ కృష్ణపై రెచ్చిపోయి వైసీపీ అల్లరి మూకలు రెచ్చిపోయి మూకుమ్మడిగా వందలాది మంది చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని, ఇది అత్యంత హేయమైన చర్య అని,ఇంత అమానుషంగా ప్రవర్తించి దాడి చేయడం నీచమైన చర్య అని అనంతపురం జిల్లా ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ నల్లాని రమేష్ నాయుడు సోమవారం అన్నారు. ఈ దాడిలో ఏబీఎన్ జిల్లా ఫోటోగ్రాఫర్ కృష్ణ తీవ్రంగా గాయపడ్డారని, ఆయనకు ఆమ్ ఆద్మీ పార్టీ తరపున మా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి నీతిమాలిన చర్యలు ప్రజాస్వామ్యంకు గొడ్డలి పెట్టు అని ఇటువంటి దాడులను ప్రజాస్వామ్య వాదులు ప్రజాసంఘాలు తీవ్రంగా నిరసించాలని కోరారు.ఇలాంటి చర్యలను బట్టి చూస్తే ఈ రాష్ట్రాన్నే లేకుండా చేయడానికి సిద్ధమైనట్లు అర్థమవుతోంది అని, కాబట్టి ఇలాంటి ప్రభుత్వాలను, పార్టీలను జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు తమ ఓట్లు అనే ఆయుధాలతో అంతమొందించాలని ఆయన పిలుపునిచ్చారు.



## విలేఖరిపై దాడిని ఖండిస్తూ కొవ్వొత్తులతో నిరసన



కొత్తచెరువు మేజర్ న్యూస్ శ్రీ సత్య సాయి జిల్లా కొత్తచెరువు మండల కేంద్రంలో ప్రధాన నెహ్రూ సర్కిల్ నందు నిన్నటి దినమున అనగా అనంతపురం జిల్లా రాప్తాడు నియోజకవర్గం లో సిద్ధం బహిరంగ సభలో ఏబీఎన్ విలేఖరి పై దాడిని ఖండిస్తూ తెలుగుదేశం పార్టీ శ్రేణులు మరియు జనసేన నాయకులు కొవ్వొత్తులతో నిరసన చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి లక్ష్మీనారాయణ, మాజీ ఎంపీపీ శ్రీనివాసులు, టౌన్ కన్వీనర్ వలిపి శ్రీనివాసులు మండల కన్వీనర్ రామకృష్ణ జనసేన పార్టీ కన్వీనర్ పూల శివప్రసాద్ , తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు

## జర్నలిస్టులపై దాడి చేసిన వైసీపీ గుండాలను తక్షణమే అరెస్టు చేయాలి




అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: రాప్తాడు సిద్ధం బహిరంగ సభ కవరేజ్ కోసం వెళ్లిన ఫోటోగ్రాఫర్, కెమెరామెన్ శ్రీకృష్ణ, అనిల్ కుమార్ పైన వైసిపి రౌడీలు, గుండాలు అతి దారుణంగా దాడి చేయడానికి ఖండిస్తూ ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నిరసన టవర్ క్లాక్ వద్ద నిరసన చేపట్టారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయిస్వామి ,ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి పరమేష్ ,టిఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు గుత్తా ధనుంజయ ,రాష్ట్ర నాయకులు లక్ష్మీనరసింహ ,బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ విద్యార్థి సమైక్య రాష్ట్ర కార్యదర్శి సురేష్ యాదవ్, ఏఐఎస్బి జిల్లా ప్రధాన కార్యదర్శి పృథ్వి, ఏఐఎస్ఏ నగర కార్యదర్శి పవన్ మాట్లాడుతూ పత్రికా విలేకరుల పైన దాడి ప్రజాస్వామ్యం పైన దాడి అక్షరం పైన దాడి సమాజం అంధకారానికి నెట్టబడుతుందన్నారు. పత్రికా విలేకరులు, మీడియా మిత్రులు వృత్తి ధర్మంగా కవరేజ్ చేయడానికి వెళ్లిన వారిని ప్రాంగణము నుండి అర కిలోమీటర్ వరకు కొట్టుకుంటూ పిడుగులతో కర్రలతో కాళ్లతో చెప్పులతో రాడ్లతో అతి దారుణంగా దాడి చేసిన వారిని అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు వంశి మంజునాథ్ ,ఉమామహేష్, రారాజు ,విశ్వనాథ్, ప్రసన్న ,పవన్, ఎస్ఎఫ్ఐ నాయకులు సిద్దు, బిమేష్ ,సోము, హరీష్ టిఎన్ఎస్ఎఫ్ నాయకులు నరేష్ కుమార్ ,మనోజ్ కుమార్, శివ ,రవి తదితరులు పాల్గొన్నారు.

## ఆవుల అక్రమ రవాణా దుష్ప్రచారంపై పోలీసుల ఆరా

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : అనంతలో ఆవుల అక్రమ రవాణా అంటూ సోషయల్ మీడియాలో ఇటీవల వస్తోన్న పోస్టింగులపై జిల్లాలో పోలీసుల ఆరా తీశారు. జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ ఆదేశాల మేరకు తక్షణమే స్పందించి చర్యలు తీసుకుంటున్నారు. అనంతపురం శివార్లలో పశువులను ఉంచి ఇక్కడి నుంచీ అక్రమంగా తరలిస్తున్నట్లు ఓ వాట్సాప్ గ్రూపులో పోస్టులు పెట్టారు. దీనిపైన సంబంధిత పోలీసులు ఆరా తీశారు. వివిధ ప్రాంతాలలోని సంతలలో రైతుల నుండీ కొనుగోలు చేసిన ఎద్దులను తరలిస్తున్న వాహనం ట్రబుల్ ఇవ్వడంతో పాములురాయి శివార్లలోని పొలాల్లో వాటిని దింపి మేత పెట్టారు. ఆ పశువులన్నీ కూడా ఎద్దులే. అందునా వయస్సుమీద పడినవేనని తేలింది. వాస్తవాలకు దూరమైన పోస్టులు పెడుతూ ప్రజల్ని అయోమయంలోకి నెడుతున్నారు. మరోవైపు పోలీసులకు సమయం వృథా చేస్తున్నారు. ఈ తరహా పోస్టింగులు పెట్టే వారు ఒకసారి ఆలోచించాలి. వాస్తవమైన సమాచారాన్ని షేర్ చేస్తే తప్పు లేదు. కేవలం సంచలనాల కోసం లేనిపోని తప్పుడు ప్రచారాలు చేయకూడదు అని తెలిపారు. ఒరిస్సా నుండీ బెంగుళూరు, కేరళలకు పశువులను తరలిస్తున్న కంటైనర్ జిల్లాలోని కాశేపల్లి టోల్ గేట్ సమీపంలో బోల్తాపడింది. ఒక చోట నుండీ ఇంకొక చోటకు జిల్లా గుండా అక్రమంగా తరలిస్తున్న ఈ ఘటనను తాడిపత్రి సబ్ డివిజన్ పోలీసులు లోతుగా దర్యాప్తు చేపట్టి నిందితులను పక్కాగా అరెస్టు చేశారు. జిల్లాలో ఎలాంటి అక్రమాలు జరుగుతున్నా పోలీసులు చర్యలు తీసుకుంటున్నారనడానికి కంటైనర్ లారీబోల్తా ఘటనే నిదర్శనం అని తెలిపారు. దయచేసి వాస్తవ విషయాలపై పోస్టులు పెట్టండి. ఫేక్ విషయాలను ప్రచారం చేయొద్దని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

## పల్స్‌పై అవగాహన కార్యక్రమం

నల్లచెరువు, మేజర్ న్యూస్ :మార్చి 3 నుండి 5వ తేది జరగబోయే పల్స్- పోలియోను విజయ వంతం చేయాలని వైద్యాదికారి కల్పనా రెడ్డి అన్నారు. సోమవారం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం యందు ఐసిడిఎస్, ఆశా కార్యకర్తలు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎంపిడిఓ రానిమ్మ, ఎం.ఈ. వో తీరుపాల్ నాయక్ విచ్చేసి వాటి పై అవగాహన కల్పించారు. నియ మాలు పాటిస్తూ కార్యక్రమం విజయ వంతం చేయుటకు సలహాలు సూచనలు అందించారు. సిబ్బంది పాల్గొన్నారు.



## బోధన పద్ధతులపై ఉపాధ్యాయులకు శిక్షణ



**రొళ్ల, మేజర్ న్యూస్ :**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ప్రాథమిక స్థాయి ఉపాధ్యాయులకు స్కూల్ కాంప్లెక్స్ స్థాయిలో రెండు రోజులపాటు శిక్షణ కార్యక్రమం లో భాగంగా మొదటి రోజు శిక్షణలో బోధన పద్ధతుల పైసీ ఆర్పీ లు శిక్షణ ఇచ్చారు. సోమవారం మొదటి రోజు శిక్షణ లో భాగంగా ప్రతి ప్రాథమిక పాఠశాల నుండి 50% ఉపాధ్యాయులు హాజరు కావలసి ఉంది.ఇందులో భాగంగా రొళ్ళ మండల స్థాయిలో ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు బిజీ హళ్లి ఉన్నత పాఠశాలలో శిక్షణకు హాజరయ్యారు ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి మోహన్ గారు మాట్లాడుతూ ఈరోజు స్కూల్ కాంప్లెక్స్ శిక్షణలో రత్నగిరి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత శ్రీ కె హరి ప్రసాద్ స్కూల్ కాంప్లెక్స్ లో పాల్గొన్న ఉపాధ్యాయ ఉపాధ్యాయినులకు ఆనందలహరి బోధన పద్ధతిలో నో కాస్ట్ లో కాస్ట్ బోధనోపకరణాలతో ఆటపాటలతో ప్రత్యక్ష పద్ధతిలో కృత్యాదార పద్ధతిలో శిక్షణ ఇచ్చారు. ఇంకను కథలను బోధించుటలో నాటకీకరణ పద్ధతి అవలంబించి హరిప్రసాద్ గారు ఆసక్తికరంగా ఎలా బోధించవచ్చో ఉపాధ్యాయులకు అవగాహన కల్పించారు ఇటువంటి రిసోర్స్ పర్సన్ లను నేటి తరం ఉపాధ్యాయులు అవగాహన చేసుకోవాలని ఎంఈఓ మోహన్ సార్ గారు పిలుపునిచ్చారు అంతేగాక ఉపాధ్యాయులు నిబద్ధతతో పనిచేయాలని ఎంఈఓ సూచించారు చివరిగా ఎంఈఓ ఎస్ మోహన్ గా సీఆర్పీలు రవి సుజాత రత్నమ్మ ఈ శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు స్థానిక బిజి హల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ యంజూరప్ప గారు తదితరులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత రత్నగిరి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అయినా శ్రీ కె హరిప్రసాద్ ని ప్రత్యేకంగా అభినందించారు.

## ఫోటో జర్నలిస్టుపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

**– రాయదుర్గంలో ఏపియుడబ్ల్యూజె ఆధ్వర్యంలో భారీ నిరసన**

**–జర్నలిస్టులకు రక్షణ కల్పించాలంటూ తహసీల్దార్,సిఐలకు వినతిపత్రాలు**



రాయదుర్గం, మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా రాప్తాడు వద్ద ముఖ్యమంత్రి నిర్వహించిన సిద్ధం సభలో ఫోటో జర్నలిస్టు కృష్ణ పై విచక్షణారహితంగా దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని ఏపియుడబ్ల్యూజె రాయదుర్గం శాఖ అధ్యక్షులు కమలాక్షుడు డిమాండ్ చేశారు. కృష్ణపై దాడికి పాల్పడిన వారిని తక్షణమే అరెస్టు చేసి, కఠినంగా శిక్షించాలని కోరారు. సిపిఐ, సిపిఎం, జనసేన, ఎంఆర్పిఎస్, ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్, ఎస్ఎఫ్ఐ, రైతుసంఘం తదితర ప్రజాసంఘాల నాయకులతో కలిసి సోమవారం రాయదుర్గం పట్టణంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయం వద్దకు చేరుకుని ధర్నా నిర్వహించారు. తహసీల్దార్ చిట్టిబాబుకు, అనంతరం పోలీసు స్టేషన్ వద్దకు ర్యాలీగా వెళ్లి సిఐ శ్రీనివాసులుకు వినతిపత్రం అందజేశారు. జర్నలిస్టులకు రక్షణ కల్పించాలని, మరోసారి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ఏపియుడబ్ల్యూజె రాయదుర్గం శాఖ అధ్యక్షులు కమలాక్షుడు, ప్రధాన కార్యదర్శి గురురాఘవేంద్ర కోరారు. సిపిఐ తాలూకా కార్యదర్శి నాగార్జున, సిపిఎం జిల్లా కమిటి సభ్యులు మల్లికార్జున, జనసేన నియోజకవర్గ ఇంచార్జి మంజునాథ గౌడ్, ఏఐవైఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కొట్రేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు బంగిశివ, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఆంజనేయులు ఎంఆర్పిఎస్ జిల్లా అధ్యక్షులు హరగోపాల్ తదితరులు కృష్ణపై జరిగిన పాశవిక దాడిని ఖండించారు. జర్నలిస్టులకు మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఏపియుడబ్ల్యూజె ఆర్గనైజింగ్ సెక్రటరీ ఖాజాహుసేన్, ఉపాధ్యక్షులు రఘు, ప్రచార కార్యదర్శి ఆవుల మనోహర్, రుద్రముణి, రామాంజనేయులు, బాష, రాము, భక్త, ఎర్రిస్వామి, లోకానాథ్, నాగభూషణ, ఈరన్న, సవారప్ప, ప్రకాష్, విరుపాక్షి, హనుమంతు, తదితరులు పాల్గొన్నారు.

## విలేకరిపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలి





లేపాక్షి మేజర్ న్యూస్:-ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అనంతపురం జిల్లా రాప్తాడు లో నిర్వహించిన సిద్ధం మహాసభలో ఫోటోలు తీస్తున్న ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ కృష్ణ పై వైయస్సార్ గుండాలు దాడి ఖండిస్తూ మండల విలేకరులు, సిపిఐ, సిపిఎం, కాంగ్రెస్ నాయకులు మండల తాసిల్దార్ బాల నర్సింహులకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విధి నిర్వహణలో భాగంగా ముఖ్యమంత్రి సమావేశం ఫోటోలు చిత్రీకరించడానికి ఫోటోగ్రాఫర్ కృష్ణ సన్నద్ధమవుతున్న సమయంలో వైఎస్ఆర్ పార్టీ అల్లరి మూకలు అతనిపై దాడి చేయడం మానవత్వానికి మాయని మచ్చా అన్నారు. ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు మేరకు విలేకరిపై చేసిన దాడి లో పాల్గొన్న అందర్నీ అరెస్టు చేసి జైల్లో పెట్టాలన్నారు.ఇకపై విలేకరులపై దాడి చేసేందుకు కూడా భయపడే విధంగా వారిని శిక్షించాలని కోరారు.అదేవిధంగా ఈ విషయంపై టిడిపి మండల కన్వీనర్ జయప్ప ఆధ్వర్యంలో తెలుగుదేశం నాయకులు కూడా తాసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విలేకరులు పై దాడి చేసిన వారి వెంటనే అరెస్ట్ చేయాలని ఇలాంటి దుర్మార్గపు చర్య మరెప్పుడు ఎవరు చెయ్యాలని ఆలోచన కూడా రాని విధంగా కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వం రాజారెడ్డి రాజ్యాంగం అమల్లో ఉందని రెండు నెలల్లో ప్రజలు ఈ ప్రభుత్వాన్ని రాష్ట్రంలో లేకుండా చేస్తారన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక విలేకరులు గోవర్ధన్ బాబు, సందీప్ కుమార్, నాగేంద్ర, శివకుమార్ , నాగభూషణ, అశోక్, మాజీ ఎంపీపీ ఆనంద్ కుమార్ , సర్పంచ్ సిద్ధార్థ, ఎంపిటిసి గంగాధర్, షేక్షావలి, కోడి పల్లి నాగరాజు, సిపిఐ మండల కార్యదర్శి శివప్ప, సిపిఎం నాయకులు ప్రవీణ్ కుమార్, నరసింహులు, లేపాక్షి టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు సదురుద్దీన్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## గార్లదిన్నెలో శివుడి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం

గార్లదిన్నె మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని శివాలయంలో శివ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించారు. అలాగే సాయంత్రం అంగరంగ వైభవంగా శివుడిని మంగళ వాయిదాలతో గ్రామంలో ఊరేగింపు చేపట్టారు. అలాగే భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## ఫోటో గ్రాఫర్ కృష్ణపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం



రొళ్ళ, మేజర్ న్యూస్ : సిద్ధం సభ లో ఫోటో గ్రాఫర్ క్రిష్ణ పై వైసీపీ నాయకుల దాడిని తీవ్రంగా ఖండి స్తున్నట్లు రాష్ట్ర టీడీపి వక్కలిగా సాధికార సమితి కన్వీనర్ వి ఎమ్ పాండురంగప్ప ఎస్ రవి భూషణ్ పేర్కొన్నారు. సోమవారం విలేకరు ల సమావేశం లో మాట్లాడుతూ రాప్తాడు వద్ద నిర్వహించిన సిద్ధం భహిరంగ సభలో ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ కృష్ణపై వైకాపా మూకలు దాడి చేయడం అత్యంత దుర్మార్గపు చర్య పిరికిపందల చర్య అని రోళ్ల ఎమ్ పాండురంగ అప్ప గారు ఎస్ రవి భూషణ్ గారు లి పేర్కొన్నారు. దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. విది నిర్వహణలో ఉన్న పోటో గ్రాఫర్ పై దాడి చేయడం అత్యంత బాధాకరం అన్నారు.ప్రజాస్వామ్య వాదులు ఇలాంటి వాటిని తీవ్రంగా ఖండించాలి. భవిష్యత్ లో ఇలాంటివి పునరావృతం కాకుండా ప్రభుత్వాలు తక్షణం చర్యలు తీసుకోవాలి. పోలీసులు కేసు నమోదు చేసి నిష్పక్షపాతంగా విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.ఫోటోగ్రాఫర్ పై దాడి చేయడం సమర్థనీయం కాదు, జర్నలిస్టుగా తమ వృత్తి ధర్మంలో భాగంగా రాజకీయ బహిరంగ సభలలో పాల్గొంటుంటారు. జర్నలిజం వారి వృత్తి , దానిని రాజకీయ కోణంలో చూడడం సరికాదు. పని చేసే ఉద్యోగులపై దాడి చేయడం ఏ మాత్రం మంచిది కాదు. భవిష్యత్ లో ఇలాంటి దాడులు జరగకుండా చూడాల్సిన బాధ్యత పోలీసు వ్యవస్థ పై ఉందన్నారు. ఈ దాడి సంఘటనను తెలుగుదేశం పార్టీ తీవ్రంగా ఖండిస్తుందనీ ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో సన్నమరే గౌడ్, రామన్న మురళి శివ  పాల్గొన్నారు.

### ఫోటోగ్రాఫర్‌పై దాడి చేసిన

# వైసిపి అల్లరి మూకలను అరెస్టు చేయాలి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: రాప్తాడు సిద్ధం సభలో ఏబీఎన్ ఫోటోగ్రాఫర్ పై దాడి చేసిన వైసిపి అల్లరి మొక్కలను వెంటనే అరెస్టు చేయాలని సోమవారం నగరంలో నిరసన ర్యాలీ చేపట్టారు. స్థానిక అంబే ద్కర్ విగ్రహం నుండి జిల్లా ఎస్పీ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి ధర్నా నిర్వహించారు. ధర్నాలు సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ప్రశ్నించే , వాస్తవాలను వెలికి తీసి వార్తలు రాయకూడదని సీఎం జగన్మోహన్ రెడ్డి సభలో వ్యాఖ్యలు చేయడంతోనే ఏబీఎన్ ఫోటోగ్రాఫర్ పై వైసిపి మొక్కలు రెచ్చిపోయా యని , విచక్షణ దాడి చేసి చావబాదారని, కాళ్లతో తన్ని కెమెరా, సెల్ ఫోన్ లాక్కొని ధ్వంసం చేశారని మండిపడ్డారు. వెంటనే నిందితులను పట్టుకుని రెస్ట్ చేయాలని నేను పక్షంలో పెద్ద ఎత్తున పోరాడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శులు నారాయణ స్వామి, మల్లికార్జున, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి



జే రాజారెడ్డి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కేశవరెడ్డి, శ్రీరాములు, రామకృష్ణ, వివిధ ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.